ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

★★★★★

మంగళవారము, 29 ఆగస్టు, 2000

వాల్యూం –VI నంబరు –2

శకసంవత్సరము – 1922, భాద్రం – 7

TUESDAY, THE 29th AUGUST, 2000

VOL -VI, NO. -2

7 - BHADRA, 1922 - S.E.

**#**

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ బి. వి. శర్మ<br>శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## ( మూడవ సమావేశము ః పదునాల్గవరోజు )

మంగళవారము, 29 ఆగస్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

2. ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

   హైదరాబాదు నగరంలో ఆగస్టు 28వ తేదీన జరిగిన పోలీసు కాల్పులకు దారితీసిన పరిస్థితుల గురించి.

3. లఘు చర్చ

   హైదరాబాదు నగరంలో ఆగస్టు 28వ తేదీన జరిగిన పోలీసు కాల్పులకు దారితీసిన పరిస్థితుల గురించి

4. ప్రకటన

శ్రీ గుమ్మడి నర్సయ్య అరెస్ట్ మరియు విడుదల గురించి

5. 2000 – 2001 సం. నకు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు )

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

## సభా కార్యక్రమము

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్) :– మేడమ్ స్పీకర్ ....

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట్):– నిన్న హైదరాబాదు నగరంలో ఫైరింగు జరిగి, నలుగురు చనిపోయారు –– దాని మీ చర్చ కానాలని నేను మాపార్టీ త రఫున విజ్ఞప్తి చేస్తున్నాను .. .

(అంతరాయం )

శ్రీ అసదుద్దీన్ ఓవైసి (చార్మినార్):– ఎలౌ డిస్కషన్ మేడమ్ .....

శ్రీ టి . దేవేందర్ గౌడ్ :– మేడమ్ .....

శ్రీ జె.సి . దివాకర్‌రెడ్డి (తాడిపత్రి):– మాకు మైకు ఇవ్వకుండా, వారికి ఇస్తున్నారు మేడమ్ ...

శ్రీ ఎన్. నర్సింహయ్య (నక్రెకల్) :- అన్ని మార్గాలు మూసివేశారు ..... దుర్మార్గమైన కాల్పులు జరిగాయి. జలియన్ వాలా బాగ్‌లో జరిగినట్లు జరిగాయి. ప్రజలు చూస్తున్నారు - ప్రజాస్వామ్యం మీద విశ్వాసం వుంటె దయచేసి మేము ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎలౌ చేయండి మేడమ్ స్పీకర్ .. ...

(అంతరాయం)

MADAM SPEAKER: I) Adjournment Motion given notice of by :

1) Sri Y.S.Rajasekhar Reddy
2) Sri J.C.Diwakar Reddy
3) Dr.M.V.Mysoora Reddy
4) Sri D.Srinivas
5) Dr.P.Shanker Rao
6) Dr.P.Jaganmohan Rao
7) Dr.G.Chinna Reddy
8) Sri K.R.Suresh Reddy
9) Sri N.Raghuveera Reddy
10) Smt.K.Surekha
11) Smt.N.Rajyalakshmi
12) Sri P.Goverdhan Reddy
13) Sri P.Ramachandra Reddy
14) Sri N.Varadarajulu Reddy
15) Sri D.Nagender
16) Sri K.Nagarjuna Reddy
17) Sri T.Jeevan Reddy
18) Sri Anam Ramnarayana Reddy
19) Sri Kanna Laxminarayana
20) Sri K.Surya Pratap Reddy
21) Sri Bomma Venkateshwar
22) Sri Jakkampudi Rammohan Rao
23) Sri S.Vijayarama Raju

regarding indiscriminate and brutal lathi charge and firing on peaceful demonstrators, killing several persons and injuring several prominent leaders including Sri D.Nagender, M.L.A. in the city on 28th August, 2000 while they are seeking roll back on power tariff.

II. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah regarding police firing on peaceful demonstrators gathered for roll back of power tariff on 28th August, 2000 recalling the incident of Jallianwala Bagh massacre.

and

III. Adjournment Motion given notice of by

1) Sri Asaduddin Owaisi
2) Sri Akbaruddin Owaisi
3) Sri Mumtaz Ahmed Khan
and
4) Sri Syed Sajjad

regarding indiscriminate police firing on peaceful agitators at Basheerbagh 'X' Road, lathi charge on innocent women and men resulting in the death of three people and injuring 43 persons.

శ్రీ డి . నాగేందర్ :- నేను కూడా ఒక ప్రివిలెజ్ మోషన్, ఎడ్జరన్‌మెంటు నోటీసు ఇచ్చాను . ......

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి ......

(అంతరాయం )

శ్రీ నోముల న ర్సింహయ్య (తన చొక్కాను విప్పి ) కాల్చేయండి...

మేడమ్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి .. . . ఇన్సిడెంట్ పైన హోం మినిష్టరుగారు స్టేట్‌మెంటు ఇస్తారు – తరువాత డిస్కషన్‌కు ఎలౌ చేస్తాను ..

(ప్రతిపక్ష సభ్యులనుండి ‘‘నో, నో ’’ )

శ్రీ అసదుద్దీన్ ఒవైసి .. ప్లీజ్ గివ్ రూలింగ్ మేడం, ఆర్ యు ఎలౌవింగ్ ఆర్ నాట్?

మేడమ్ స్పీకర్ :- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ .. హోం మినిష్టరుగారిని స్టేటుమెంటు ఇవ్వనీయండి? తరువాత డిస్కషన్ ఎలౌ చేస్తాను .

( పేపర్‌లో వచ్చిన వార్తలను శ్రీ ఎన్ . నర్సింహయ్య లేచి చూపించారు )

(అధికార పక్ష సభ్యులనుంచి అభ్యంతరం)

( ఈ సందర్భంలో డా. డి . శివరాం మరియు కాంగ్రెస్ సభ్యులు తమ స్థానా ల నుంచి ము ం దుకు వచ్చారు.)

ఉ. 8.40

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ......

(కాంగ్రెస్ పార్టీ నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి(బాలకొండ)ః మేడమ్, మేము ఇచ్చిన అడ్జర్న్‌మె ంట్ మోషన్ ఏమయింది?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మీ నిర్ణయానికే వదిలిపెడుతున్నాము. మీరు ఏ విధంగా తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు. వారెన్నయినా మాట్లాడతారు. నిన్నటి వీడియో క్యాసెట్‌తెప్పించి, ఇక్కడ హాలులోనే చూద్దాము. రౌడీయిజం చేయడం మంచిది కాదు. గుర్తు పెట్టుకోమనండి.

( కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యంతరం)

శ్రీ ఎస్. విజయరామరాజు(నాగూరు)ః ఏమిటండీ? ముఖ్యమంత్రిగారు మమ్మల్ని బెదిరిస్తున్నారా?

మేడమ్ స్పీకర్ః హోం మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వనివ్వండి. దాని తరువాత చర్చకు ఎలవ్ చేస్తాను. దయచేసి కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల)ః మేడమ్,

(అధికార పక్షం నుండి అభ్యంతరం)

మేడమ్ స్పీకర్ః ప్రభుత్వం ఆ సబ్జెక్ట్ మీదనే స్టేట్‌మెంట్ ఇస్తానని అంటోంది. తరువాత డిస్కషన్‌ను నేను ఎలవ్ చేస్తాను. ప్లీజ్ కూర్చోండి.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్, చెప్పనివ్వండి. ఒకవైపున మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎలవ్ చెయ్యడం లేదని అంటున్నారు. మరొకవైపున ముఖ్యమంత్రిగారికి క్యాసెట్ చూపడానికయినా అవకాశం ఇస్తున్నారు. క్యాసెట్‌లో ఏముందో చెప్పడానికి వారికి అవకాశం ఇస్తున్నారు. ఒకరికి ఒక న్యాయం, మరొకరికి ఇంకొక న్యాయమా? ఈ రకంగా ఉండరాదు. అందరికీ సమానంగా న్యాయం మీ ద్వారా జరుగుతుందని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఎట్లాగూ మొదలు పెట్టారు. క్యాసెట్‌లో విషయాలు చెప్పడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు కనుక అడ్జర్న్‌మెంట్ మోషన్‌ఎలవ్ చెయ్యండి. మేము మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పమనండి. కానీ దయచేసి నిన్న బయట మా మీద జరిగిన దౌర్జన్యం, ఈ రోజు ఇక్కడ చెయ్యడానికి మీరు ఈ హవుస్‌లో ఉండగా, అవకాశం ఉండకూడదని మనవి చేస్తున్నాను. దయచేసి ఆలోచించండి. ఇది చాలా తప్పు. ఈ సభలో మీరు ఉండగా ఒకరికి ఒక న్యాయం, మరొకరికి మరొక న్యాయం జరగదు అనే నమ్మకంతో, విశ్వాసంతో ఉన్నాము. దయచేసి ఆలోచించండి. మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ సాధారణ ప్రాధాన్యత గల విషయం కానే కాదు. ఇది అతలాకుతలమై, ఉడికిపోతున్న సమస్య. నిన్న'చలో అసెంబ్లీ' కార్యక్రమంలో భాగంగా మొత్తం రాష్ట్రం నుంచి ఉద్యమకారులు సిటీకి వస్తే, వారిని దారుణంగా, అమానుషంగా కాల్చి చంపేసిన సంఘటనలు ఇంతకు ముందు ఎప్పుడయినా ఉన్నాయా?

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ః తరువాత డిస్కషనకు ఎలవ్ చేస్తానని చెప్పాను కదా?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ముఖ్యమంత్రిగారు ఎటూ మొదలు పెట్టారు. మీరు ఎలవ్ చేశారు. క్యాసెట్‌లో విషయాలు కూడా చెప్పడానికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. మాకు అభ్యంతరం లేదు. క్యాసెట్‌లో విషయాలను చెప్పమనండి. కానీ అడ్జర్న్‌మెంట్ మోషన్ మేము ఇచ్చాము కనుక మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి. తరువాత ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమనండి. మాకు అభ్యంతరం లేదు. కానీ మా నోరు నొక్కే ప్రయత్నం చెయ్యకండి.

( అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

ఉ. 8.50

నిన్న కేవలం ఏ కొంచెం కూడా తప్పు చెయ్యకుండా, రోడ్డు మీద భైటాయించిన వారిని, సురవరం ప్రతాపరెడ్డిగారితో సహా, తీసుకుపోయి పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. గుమ్మడి నర్సయ్యగారితో సహా ఒకే పోలీసు స్టేషనులో 20 మందిని ఉంచారు. కనీసం టాయిలెట్ సౌకర్యం కూడా వారికి లేదు. అంత మందిని ఒకే పోలీసు స్టేషనులో అట్లాగే పెట్టారు. ఇది న్యాయమా? ఇది పద్ధతా? ఇది సముచితమా? దయచేసి ఆలోచించండి.

శ్రీ ఎస్. విజయరామరాజుః మేడమ్, మా లీడర్ మైక్ కట్ అయింది. అపోజిషన్ లీడర్ మాట్లాడుతుంటే, మైక్ ఎందుకు ఆపారు?

(ఈ దశలో అధికార పార్టీ సభ్యులు వారి స్థానాల నుండి లేచి, శ్రీ ఎస్. విజయరామరాజును 'కూర్చో' అన్నారు)

శ్రీ ఎస్. విజయరామరాజుః ఏమిటండీ ఇది కూర్చో, కూర్చో అంటూ? ఏం మాట్లాడుతున్నారు? వాటీజ్ దిస్?

SRI KADIAM SRIHARI: It seems his mental condition is upset. Send him to hospital.

శ్రీ ఎస్. విజయరామరాజు ( శ్రీ కడియం శ్రీహరిని ఉద్దేశిస్తూ) నువ్వేం మాట్లాడుతున్నావు? స్టాప్.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'వెల్' లోకి వచ్చారు)

( తెలుగుదేశం పార్టీ సభ్యులు వారి స్థానాల నుండి ముందుకు వచ్చి, మాట్లాడసాగారు.)

(ఇరు పక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నేను తెలుగుదేశం పార్టీ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. ఎవరూ కూడా గొడవ చెయ్యరాదు. మీ స్థానాలు వదిలి రాకండి. దయచేసి కూర్చోండి. నిన్న మాదిరిగానే వాళ్లు ఈ రోజు కూడా ఎంతైనా రెచ్చగొడతారు. బయట రెచ్చగొట్టారు. ఇప్పుడూ అదే చేస్తున్నారు. నేను కూడా కోరుతున్నాను. ఓపిక పట్టాలి. ఈ రోజున రాష్ట్రంలో రాజకీయ హింస జరుగుతోంది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం ఉంది. దీనిపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. మేము సిద్ధంగా ఉన్నాము. చర్చించడమే కాదు. ప్రజలు నిర్ణయించాలి. హింస చేస్తున్నారు. ఎవరు ఏం చేశారో , ఎవరు హింస చేశారో, రాష్ట్రాన్ని తగలబెడుతున్నారో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఆ విషయాలు ప్రజలు చెప్పాలి. చర్చ పెట్టండి మేము కూడా సిద్ధంగా ఉన్నాము. ప్రజలకే వదిలిపెడుతున్నాము. నిన్న ఈ సంఘటనను అవకాశంగా పెట్టుకుని 60 బస్సులను తగలబెట్టారు. పూర్తిగా సర్వనాశనం చేశారు. మళ్లీ ఇక్కడకు వచ్చి మాట్లాడే హక్కు వారికి లేదు.

(అంతరాయం)

నాకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఈ విషయంలో చర్చ జరగాలి. జాతీయస్థాయిలో కూడా చర్చ జరగాలి. రాజకీయ హింసకు పాల్పడేవారిని దేశం మొత్తం ఎండగట్టాలి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, దయచేసి చర్చకు మీరు పర్మిషన్ ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. 60 బస్సులు తగలబడడం అనేది వారికి గొప్పగా కనిపిస్తున్నది. కానీ 6 ప్రాణాల గురించి ఆయన పట్టించుకోవడం లేదు. మాకయితే ఆ ప్రాణాలు, ఎవరివయినా కానీ, సామాన్య కార్యకర్త ప్రాణాలయినా చాలా ముఖ్యమైనవి. ఈ మొత్తం పరిస్థితిని రాజకీయం చేస్తున్నది ఎవరు? ఏ విధంగా జరుగుతోంది అనేది చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అసలు రాజకీయం అంటే ఏమిటి? ఉద్యమాలు అంటే ఏమిటి? ముఖ్యమంత్రి జవాబు అంటే ఏమిటి? స్వాతంత్ర్య సంగ్రామం నుంచి నిరసన వైఖరి, ఉద్యమాలకు జవాబులు తెలుసా? తెలీక మాట్లాడుతున్నామా? దయచేసి దీనిపై ప్రతి ఒక్కరు ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం ఉంది.

( అధికార పక్షం నుండి అంతరాయం)

దయచేసి చర్చకు అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు చాలా ఆవేశంగా ఉన్నారు. మాకు ఆవేశం లేదు. పూర్తిగా ప్రాణాలు ఆఖరి దశలో ఉన్న వారం . ఉద్యమకారులం డస్సిపోయి ఉన్నాము. చాలా రకాలుగా చాలా ఇబ్బందులలో ఉన్నవారం . మాకు దయచేసి అవకాశం ఇవ్వండి. మా గొంతులు వినిపించనివ్వండి. మేము కోరేది మరొకటి కాదు. ఉద్యమం అంటే ఏమిటి? రాజకీయం అంటే ఏమిటి? దయచేసి జవాబు చెప్పవలసిన అవసరం, చర్చించడానికి అవకాశం ఇచ్చే అవసరం ఉంది. సరే. ముఖ్యమంత్రిగారికున్న ఆవేశం మాకు లేదు. మాది చాలా చిన్న ప్రాణం . మా చిన్న ప్రాణానికి కూడా సమానంగా హక్కు ఉంటుంది. ఈ సభలో సమాన హక్కు మాకూ ఉంటుందని నేను భావిస్తున్నాను. ఇది 8 కోట్ల ప్రజలకు సంబంధించిన సమస్య. ప్రజలు చూస్తున్నారు. మాది తప్పయితే, మేము సిగ్గుతో తలదించుకుంటాము. నడిబజారులో ఉరి తియ్యండి. లేదా ప్రభుత్వం తప్పయితే దయచేసి సరిచేసుకోవాలి. అంతకంటే కోరడం లేదు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజాస్వామ్య పద్ధతిలో బాధ్యతను నిర్వహిస్తున్నాము తప్ప మరొకటి కానే కాదు. దయచేసి అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. వారు చాలా ఆవేశంగా సమాధానం చెప్పారు. ఇప్పటికిప్పుడు సభను అడ్జర్న్ చేసి, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలవ్ చేసి, దయచేసి, ఈ విషయంపై చర్చకు అనుమతించాలని కోరుతున్నాను. సవినయంగా చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను. మా మాటలుల ఆలకించండి. మా మొర , మా ఘోష వినిపించనివ్వండి. మరొకటి కాదు. 8 కోట్ల ఆంధ్రుల కోసం అడుగుతున్నాము. వారికి గల ఇబ్బందులను తెలుసుకోవాలని కోరుతున్నాము. మా ఘోష వినండి. ఈ సభ ద్వారా ప్రపంచానికి తెలియనివ్వండి. మరొకటి కానే కాదు. దయచేసి మా మాటలు వినండి.

( అధికార పార్టీ నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను ఆవేదనతో చెబుతున్నాను. నాది ఆవేశం కాదు.

(కాంగ్రెస్ పార్టీ నుండి 'ఓహో')

మేడమ్ స్పీకర్ః ప్లీజ్.

# నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
# (అనుబంధం – 1)

# ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు
## హైదరాబాదు నగరంలో ఆగస్టు 28వ తేదీన జరిగిన పోలీసు కాల్పులకు దారితీసిన పరిస్థితుల గురించి

ఎన్. చంద్రబాబునాయుడుః ఆవేదనతో చెబుతున్నాను. నిన్న కాంగ్రెస్ పార్టీ వారికి చేతులెత్తి, దండం పెట్టి కోరాను. ఈ రాష్ట్రం పూర్తిగా సర్వనాశనం అవుతోంది. వర్షాలు విపరీతంగా పడ్డాయి. ప్రజలు చాలా బాధలు పడుతున్నారు. కనీసం తిండి, నీరు కూడా లేకుండా, కరెంటు లేకుండా, ఎవరు తమ ప్రాణాలను కాపాడుతారు అని చూస్తూ నిరాశ్రయులై, నీటి మధ్యలో ఉన్నారు. 36 గంటలు నరకాన్ని అనుభవించి, ఈ రాష్ట్రంలో ఎవరు కాపాడుతారు మమ్మల్ని అని 24 గంటలూ బాధపడుతున్నారు. నిన్న ట్రెయిన్ యాక్సిడెంట్ కూడా ఒకటయింది. కాలువలు హైవేల మీద పారుతున్నాయి. భద్రాచలంలో వరద నీరు పొంగుతోంది. ప్రభుత్వం ఎన్నో గ్రామాల వారిని ఆదుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ వారు మాత్రం ఎప్పటి విషయమో చెబుతున్నారు. ఒక ఆర్థికపరమైన నిర్ణయం తీసుకుంటే, దాని మీద రాష్ట్రాన్ని రావణాకాష్టంగా చేసి, రాష్ట్రం మొత్తం నాశనం చెయ్యడానికి వారు పోతున్నారంటే ఎంతో బాధ కలుగుతోంది. హ్యుమిలియేషన్ ఫీల్ అవుతున్నాము. అవమానాలు మోసాము. ఎవరి కోసం ఇదంతా? ప్రజలే నిర్ణయిస్తారు. ప్రజలకే వదిలిపెడుతున్నాను. ఎవరు ఏం చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించాలి. అర్థం చేసుకోవాలి. ఇన్ని లక్షల మంది నిరాశ్రయులై, కనీసం పేదలు, ధనికులు అనే తేడా లేకుండా నిరాశ్రయులైనారు. ఆహార పొట్లాలు పంచితే అదే పరమాన్నం అని భావించే పరిస్థితులలో, అది కూడా పెట్టనివ్వని విధంగా చేస్తే బాధ కలుగుతోంది.

( అధికార పార్టీ నుండి 'షేం, షేం ')

రాజశేఖర రెడ్డిగారు చెబుతున్నారు. మాట్లాడలేకపోతున్నామన్నారు. నేను దానిని తప్పు పట్టడం లేదు. నిన్న ఇదే సభలో నేను వారిని అడుక్కున్నాను. వయొలెన్స్ చెయ్యబోతున్నారు. దయచేసి ఆలోచించండి అని వేడుకున్నాను. ఇది వద్దు, రాష్ట్రాన్ని కాపాడుకుందాము, హైదరాబాదు నగరం ఇంక హింసను భరించే స్థితిలో లేదని, నా మాట వినమని, పేదలకు సహాయం అందించాలని పదే పదే చేతులెత్తి, నమస్కారం పెట్టి, కాంగ్రెస్ వారిని అడిగినా కూడా, వారు ఏ మాత్రం చలించలేదు. వారి కరడుకట్టిన మనసులు ఏ మాత్రం చలించలేదు. నేను బాధపడుతున్నాను. వారం రోజులు హైదరాబాదు ప్రక్కనే గల హోం మంత్రిగారి నియోజక వర్గంలో ఫాక్స్ సాగర్‌కు గండి పడితే, మూడు రోజుల పాటు కలెక్టరుగారు రాత్రి పగలూ నిద్రాహారాలు లేకుండా అక్కడే ఉండి, గండి పూడ్పించి, తెల్లారి ఫోన్ చేసి, మాట్లాడ లేకుండా ఉండి, గండి పూడ్చగలిగాము అంటే, మా బాధలు ఇట్లా ఉంటే, కాంగ్రెస్ వారు మాత్రం ఏ కార్య క్రమం జరగడానికి వీలు లేదు, తాము చెప్పిందే జరగాలి అనే విధంగా 'నేను ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టాలి' అని ప్రతిపక్ష నాయకులు కోరితే ఎట్లా? ఏం మాట్లాడాలి? ఎన్ని రోజులు?

(ఇంటరప్షన్స్)

వారు అడగడంలో తప్పు లేదు. నిరసన చెయ్యడంలో తప్పు లేదు. కానీ వారు చెప్పినట్లుగానే ఎక్కడ పెట్టమంటే అక్కడ సంతకం పెడితే, నేను ముఖ్యమంత్రిని ఎందుకు? ప్రజలు ఎందుకు అధికారం ఇచ్చారు? ప్రజలకే వదిలిపెడుతున్నాము. హైదరాబాదులో హింస జరుగుతుందని పత్రికలు చెప్పాయి. ఎలిమెంట్స్ పెట్టుకోండని, హింస జరుగుతుందని, అసెంబ్లీ ముట్టడి జరుగుతుందని అంటే ఏమనుకోవాలి? వారి లెటర్‌లోనే చెప్పారు. జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి అసెంబ్లీకి వస్తామని, అసెంబ్లీని ముట్టడి చేస్తామని స్టేట్‌మెంట్ ఇస్తే, అసెంబ్లీ మీద గౌరవం లేదు, ఎన్నికయిన ప్రభుత్వం మీద గౌరవం లేదు, ముఖ్యమంత్రి మీద గౌరవం

లేదు, ప్రజల మాన ప్రాణాలను కాపాడవలసిన పోలీసు వ్యవస్థ మీద గౌరవం లేదు. వారు కొడితే దెబ్బలు తినాలి, చెప్పింది నోరు మూసుకుని వినాలి, మేము తిరిగి మాట్లాడడానికి స్కోప్ లేదు. అదే ఈ హవుస్‌లో కూడా చేయడం ఇది న్యాయమా?

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

ఈ పరిస్థితి అయితే, రాజకీయ హింస ఈ విధంగా ఉంటే బాధ కలుగుతోంది. రాజకీయ హింసకయినా హద్దు ఉంటుంది. మనం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలలో కంటెస్ట్ చేశాము. ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేకుండా, తీవ్రవాదులు హింసను క్రియేట్ చేస్తున్నారు. దాని వల్ల తీవ్రవాదుల మీద బ్యాన్ పెట్టాము. అటువంటి వారితో కూడా వీరు కలిసి, హింస చేసే పరిస్థితికి వచ్చారంటే ఎంత బాధాకరం? తీవ్రవాదులు ముఖ్యమంత్రిని చంపుతామని అంటున్నారు, మంత్రులను చంపుతామని అంటున్నారు, ఎం .ఎల్.ఎలను చంపుతామని అంటున్నారు. అటువంటి వ్యక్తులతో ప్రతిపక్షం వారు మీటింగ్ పెట్టుకున్నారంటే ఏం చెప్పాలి?

ఉ. 9-00

బాధ కాదా అనిఅడుగుతున్నాను. ఈ రోజు ఎంతో ఆవేదనతో చెబుతున్నాను. బాధతో చెబుతున్నాను. రాష్ట్రంలో అధిక వర్షాలు పడ్డాయి. వాటిని తప్పించుకోలేము కాబట్టి పంతాలు, పట్టింపులకు పోకుండా రాష్ట్రాన్ని కాపాడుకుందాము , ప్రజలను ఆదుకొందాము. దయచేసి ఇప్పటికైనా మారండి, హింసను విడనాడండి. అందులోనూ రాజకీయ హింసను విడనాడాలి. అందరం కలిసి పనిచేద్దాం . ఎవరేమి చేశారనేది ప్రజలే నిర్ణయిస్తారు. ఇది పద్ధతి కాదు. రాజశేఖర్ రెడ్డిగారు ఈ రాష్ట్రాన్ని కాపాడాలని మీకు చేతులెత్తి నమస్కారాలు చేస్తున్నాను. ఈ ఇష్యూ పైన జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. జాతీయ స్థాయిలో చర్చ జరిపి రాజకీయ హింసకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. మీ పార్టీలో ఎవరైనా సరే రాజకీయ హింసకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే, అందరం కలిసి ఫుల్‌స్టాప్ పెడదాము, చర్చిద్దాము. దయతో సహకరించాలని కాంగ్రెసు సభ్యులందరికీ మరొకసారి నమస్కారాలు పెట్టి వేడుకుంటున్నాను. ఆ విధంగా చేయమని మిమ్మల్నందరిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## లఘు చర్చ

## హైదరాబాదు నగరంలో ఆగస్టు 28వ తేదీన జరిగిన పోలీసు కాల్పులకు దారితీసిన పరిస్థితుల గురించి

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి బాధ, ఆవేదన విన్నాము. ఆక్రోశం కాదు, ఆవేదనే, బాధే అని అన్నారు. దయచేసి ఒకటి గమనించాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో తుఫాను వచ్చింది. అది కేవలం ప్రతిపక్ష పార్టీల వల్లే వచ్చింది అని అనుకుందాము.

(అధికార పక్షం నుంచి వ్యంగ్యంగా అనే మాటలు)

మేము వ్యంగ్యంగా మాట్లాడుతున్నామంటున్నారు. దయచేసి కొంచెం ఓపిక పెట్టండి. మా ప్రాణాలు అలిసిపోయి ఉన్నాయి. ఎక్కువగా మాట్లాడటానికి మాకు ఓపిక లేదు. కొంచెంగా మాట్లాడటానికి మాకు అవకాశం ఇస్తే, స్పీకర్ ద్వారా, ఈ హౌస్ ద్వారా మేము కూడా మాట్లాడాలనుకునేది మాట్లాడటానికి ప్రయత్నం చేస్తాము. మాకు అవకాశం ఇవ్వమని కోరుతున్నాము. మాకోసం కాదు, మాహక్కుల కోసం కాదు, తొంబై మంది కాంగ్రెసు పార్టీకి సంబంధించిన శాసన సభ్యులము, మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీకి

సంబంధించిన ఇద్దరు సభ్యులం, ఎనిమిది కోట్ల ప్రజలకు సమస్య మీద పోరాడుతున్నాము. ఆ ఎనిమిది కోట్ల ప్రజలలో నూటికి తొంభై ఏడు, తొంభై ఎనిమిది శాతం మంది ఇప్పుడు పెంచిన కరెంటు చార్జీలు చాల రకాలుగా ఇబ్బందులు కలుగ చేస్తున్నాయని, వారి నడ్డి విరిచి వేస్తున్నాయనే బాధతో ఉన్నారు. Like a proverbial statement it is like a last straw on the camel's back. వాటిని భరించలేని పరిస్థితులలో ఉన్నందున తగ్గించమని ఘోషిస్తూ, మొరపెడుతూ, వారి తరపున గడచిన తొంభై రోజులుగా కాంగ్రెసు పార్టీకాని, మిగిలిన తొమ్మిది వామ పక్షాలు కాని, మజ్లిస్ కాని అందరం కలిసి మాకు తోచిన మేరకు ఉద్యమాలు చేస్తూ వున్నామే తప్ప గడచిన తొంభై రోజులలో ఏ ఒక్క రోజైనా చట్టాన్ని మా చేతులలోకి తీసుకున్న పరిస్థితి వున్నదా దయచేసి ఒక్క క్షణం ఆలోచన చేయమని కోరుతున్నాను. కేవలం పోలీసులచేత ఉద్యమకారులపైన దమనకాండ చేయించారు. ఎక్కడబడితే అక్కడ లాఠీ ఛార్జీ చేయించారు. ఆఖరుకు తెలుగు మహిళా సేన చేత బ్లేడులు పెట్టి కోయించారు. అయినా మేము చట్టాన్ని మా చేతులలోకి తీసుకునే ప్రయత్నం చేయలేదు. మహాత్మాగాంధీగారు చూపించిన మార్గం మేరకు అసెంబ్లీలో మా వాణిని వినిపించడానికి ప్రయత్నం చేశాము.

(అంతరాయం)

అధ్యక్షా, మేము ఐదు రోజులు తీవ్రంగా కష్ట పడ్డాము. విపరీతంగా కష్టపడ్డాము. ఎన్నో రకాలుగా ప్రభుత్వాన్ని ఒప్పించడానికి ప్రయత్నాలు చేయాలో అన్ని రకాలుగా చేశాము. మా ప్రయత్నాలు ఏ కొంచెం కూడ ఫలించకపోతే కాంగ్రెస్ పార్టీ వారసులముగా, మహాత్మాగాంధీతో మేము పోల్చుకోవడం లేదు, మేము చాలా అల్పులము, కాని మహాత్మాగాంధీ చూపించిన పద్ధతులలో ఎంతో కొంత దూరం అయినా పోవడానికి ప్రయత్నం చేశాము. మొట్టమొదటి రోజు అసెంబ్లీలో మేము నిరశన దీక్ష మొదలు పెడితే మమ్ములనుఇక్కడి నుంచి తీసుకుపోయి న్యూ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో పడవేశారు. తరువాత న్యూ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ నుంచి మేము మరల రాత్రి మా అగచాట్ల కొద్ది ఓల్డ్ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్ దగ్గరకు వెళ్లి అక్కడ మా నిరశన దీక్ష మొదలుపెట్టాము. ఇంతకుముందు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వున్నప్పుడు తెలుగుదేశం పార్టీకి సంబంధించినవాళ్లు--నిరసన కూడా కాదు, ధర్నా చేస్తూవుంటేనే --మా మాదిరిగా భోజనం చేయకుండా కాదు--అప్పటి స్పీకర్ అయిన శ్రీపాదరావుగారు వారి యోగ క్షేమాలు చూసుకుంటూ ఆ రోజు రాత్రి అంతా అక్కడే వుండిపోయార ు. కానీ మీకు మాత్రం మా పైన అంత దయ కలుగలేదు. దాని గురించి మాకు ఏమీ బాధ లేదు. మేము ఇన్ని రోజులుగా నిరాహారదీక్షలో వుంటే ఇదే హౌస్‌లో వున్న యనమల రామకృష్ణుడు గారు అన్న మాటలకు కడుపు తరుక్కుపోతున్నది. రెండు, మూడు రోజులుగా రాష్ట్రం వరదలతో బాధపడుతూ వుంటే పాపం సహాయ సహకారాలు అందించడం కోసం రెవిన్యూ మంత్రిగారు గడచిన రెండు రోజులుగా తిరగడం వలన ఆయన ఆరోగ్యం బాగా క్షీణించి పోయి, మాట్లాడలేని పరిస్థితిలో వున్నారని, ఇక్కడ కాంగ్రెసు వాళ్లు మాత్రం పది రోజులుగా నిరాహారదీక్షలో వున్నా ఎవ్వరు కూడా క్షీణించిపోయిన పరిస్థితి కనబడడం లేదని, మా ముఖాలు దేదివ్యమానంగా వెలిగిపోతున్నాయని ఎగతాళి చేశారు. దయచేసి ఎగతాళి చేయవద్దని కోరుతున్నాను. వారి ప్రభుత్వానికి సంబంధించిన వైద్యులే మొదటి రోజు నుంచి పదకొండవ రోజు వరకు మాకు వైద్య పరీక్షలు చేశారు. ఎంత బరువు తగ్గామో, బి.పి. ఎంత వున్నది, బ్లడ్ షుగర్ ఎంత వున్నది, యూరిన్‌లో కిటోన్ బాడీస్ వున్నాయా, లేవా అనే పరీక్షలు చేశారు. ఆ రికార్డులు భద్రంగా వారి దగ్గరే వున్నాయి. చూడవచ్చు. మేము ఒక్కొక్కరము అయిదు కేజీల నుంచి ఏడు కేజీల వరకు బరువు తగ్గాము. మధుమేహ వ్యాధి, బి.పి. వున్నా లెక్క చేయలేదు.

(అధికార పక్షం నుంచి ఎవరి కోసం అనే మాటలు)

ఎవరి కోసం అని అంటున్నారు. మా కోసం కానే కాదు. ఎనిమిది కోట్ల మంది ఆంధ్రులు ఇవాళ పెంచిన విద్యుత్ ఛార్జీలు భరించలేమంటే వారి కోసం గాంధేయవాదంతో మా నిరసన వ్యక్తపరచాలని మేము చేసిన ప్రయత్నమని చాలా బాధాకరమైన హృదయంతో చెబుతున్నాను. అమ్మా పుష్పలీలగారూ, దయచేసి అంతగా తల ఊపవద్దు. మేము ఇంత బాధను వ్యక్తం చేసినా మీ

హృదయాలు కరగటం లేదనేదే మా  బాధ.  దయచేసి ఆలోచించండి.  మా బాధలో కొంచెం పాలు పంచుకొమ్మని మనవిచేస్తున్నాను త ప్ప మరొకటి కాదు.  'చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లే ' వున్నది. ఇన్ని రకాలుగా మా నిరసన వ్యక్తం చేస్తున్నా  ఈ ప్రభుత్వానికి కొంచెం కూడా లక్ష్యం లేకుండా పోయింది.  ఒక ప్రధాన ప్రతిపక్షపార్టీ హౌస్‌లో లేకుండా  ప్రొసీడింగ్స్ నడుపుకోవడం మంచిది కాదని, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని దయచేసి ఏదో ఒక విధంగా బ్రేక్ చేయవలసిన అవసర వున్నదని పాపం  భారతీయ జనతాపార్టీకి సంబంధించిన వ్యక్తులు  మా దగ్గరకు వస్తే  ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వాళ్లం  గనుక వెనక్కు పోయే అవకాశం లేనే లేదని,  అసెంబ్లీలో అయినా సరే, బయట అయినా సరే, మరోచోట అయినా సరే  ప్రభుత్వం  పిలిస్తే ఏ విధమైన చర్చలకైనా సిద్ధమే , వస్తామని అన్నాము.  ప్రభుత్వం నుంచి ఆహ్వానం వస్తే తప్పనిసరిగా ఆహ్వానాన్ని మన్నించి ప్రతిపక్షపార్టీగా మేము వస్తామని వారు చేసిన  ప్రయత్నానికి బదులిస్తే మరల ప్రభుత్వం నుంచి జవాబు లేదు.  సరే ప్రభుత్వానికి మాతో మాట్లాడడానికి ఇష్టం లేదని అనుకున్నాము.  మేము అంతకు ముందు ఇచ్చిన పిలుపు మేరకు 28వ తారీఖున ' చలో అసెంబ్లీ' కార్యక్రమం వచ్చింది.  అంతకు క్రితం నాలుగు రోజుల ముందు రాష్ట్రం తుఫానుకు గురి అయింది.

**ఉ.9.10**

నిజంగానే  ఈ రాష్ట్రంలో  సుమారు 11 జిల్లాలు తుఫానుకు గురి అయ్యాయి.  మాకు కూడ చాల బాధగానే ఉంది.  ఆ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు, ఆ జిల్లాలకు చెందిన శాసనసభ్యుల్ని హుటాహుటిన వెంటనే  వారికి ఇష్టం ఉన్నా, లేకపోయినా, వారి నిరశన దీక్షను విరమింపచేసి, పంపించడం జరిగింది.  కోదాడ శాసనసభ్యులు ఉత్తమకుమార్‌రెడ్డి అయితే దీక్షను కూడ వదలకుండానే తుఫాను బాధితులకు సహాయ చర్యలు అందించడం జరిగింది....

మేడమ్ స్పీకర్: రాజశేఖర్‌రెడ్డిగారూ, హోమ్ మినిస్టర్‌గారి స్టేట్‌మెంట్ తరువాత  మీరు చెప్పవలసిదంతా చర్చలో చెపితే సరిపోతుంది.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి :  అమ్మా, దయచేసి మా గోడు వినండి, మా బాధాతప్త హృదయాలను అర్థం చేసుకోండి .మా బాధను అర్థం చేసుకోండి.  ముఖ్యమంత్రిగారు చెప్పింది విన్నారు, మేము చెప్పేది వినరా?

మేడమ్ స్పీకర్: మీరు చెప్పింది విన్నాను .దయచేసి కూర్చోండి.

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: ఇది అన్యాయం . ఇది తప్పు అధ్యక్షా .మీరు ఎప్పుడైనా మ్యుఖ్యమంత్రికి మీరు సమయం నిర్దేశించారా?  మీరు నిర్దేశించరు కదా, మరి నా మటుకు మాత్రమే ఎందుకు నిర్దేశిస్తున్నారు?  వారికో న్యాయం, మాకో న్యాయమా?  ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి వేర్వేరు విధానాలా?  ప్రతిపక్షానికి న్యాయం జరుగుతుంది అనే నమ్మకంతో, విశ్వాసంతో ఈ హౌజ్‌కు వచ్చాం .  నిజంగా ప్రజాస్వామ్యం ఎలా పనిచేయాలో ఆలోచన చేయండి.  ఈ శాసనసభ ద్వారా ప్రజా వాణిని వినిపించడానికి నిజానికి ప్రతిపక్షానికే ఎక్కువ అవకాశం ఇవ్వాలి.  మీరు స్పీకర్ అయిన తరువాత, ఒక్క రోజు అయిన ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే  ఇక చాలు కూర్చోండి అని చెప్పిన ఘటన ఉందా?  మమ్మల్నే కూర్చోమని చెప్పడం ఎంతవరకు న్యాయం?  దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను .దయచేసి నన్ను పూర్తి చేయనీయండి.

మేడమ్ స్పీకర్: మీకు అవకాశం ఇవ్వడం లేదా?

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: నేను అదే అడుగుతున్నాను. ఈ సభలో మీరు స్పీకర్ అయి 11 నెలలు దాటిపోయింది. ఇప్పటి వరకు మూడు సెషన్స్ అయ్యాయి. ఈ మూడు సెషన్స్‌ల్లో ఎప్పుడైనా ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే వారికి సమయాన్ని నిర్దేశించారా? నిజానికి ప్రతిపక్షానికి ఎక్కువ అవకాశం ఇవ్వాలి...

మేడమ్ స్పీకర్: కూర్చోండి రాజశేఖర్‌రెడ్డిగారు, స్టేట్‌మెంట్ ఇవ్వనీయండి.

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: ప్రభుత్వానికి, వారికి సంబంధించిన సమస్యలు తీర్చుకోవడానికి వారికి చాల ఎవెన్యూస్, చాల వేస్ అండ్ మీన్స్ ఉంటాయి. మాకు ఈ సభ తప్ప మరొక్క అవకాశం లేదు. కేవలం మీ మీద నమ్మకంతో, విశ్వాసంతో బ్రతుకుతున్నాం . మా ప్రాణాలను నిలబెట్టుకుంటున్నాం . దయచేసి మాకు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: స్టేట్‌మెంట్ అయిన తరువాత, మీరు చెప్పవలసిందంతా చెప్పుకోవచ్చు .

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: మాకు సంబంధించిన శాసనసభ్యులు 11 జిల్లాలకు టీమ్స్‌గా వెళ్లారు. శాసనసభ్యులతో పాటు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులు కూడ టీమ్స్ గా వెళ్లి ఎప్పటికప్పుడు వరద నివారణ చర్యలను మాకు చేతనైనంతవరకు చేశాం. ఈ సభకు తలకు, చేతికి కట్టు కట్టుకుని వచ్చిన శాసనసభ్యులు నాగేందర్‌గారిని....

(అంతరాయం)

పోలీసు దెబ్బలు తిన్న శాసనసభ్యులు నాగేందర్‌గారు ...

(అంతరాయం)

దయచేసి మాట్లాడేందుకు మాకు అవకాశం ఇవ్వవలసిందిగా , మా మీద దౌర్జన్యం మానుకోవలసిందిగా కోరుతున్నాను. అధికార పక్ష సభ్యులు దయచేసి మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. అధ్యక్షా, మీరు మమ్మల్ని కాపాడండి. పాపం నాగేందర్‌గారు 35 వేల ఫుడ్ ప్యాకేట్స్‌ను తయారుచేయించి, స్వయంగా పంపిణీ చేశాడు. వీలున్నచోటల్లా పంచడానికి ప్రయత్నం చేశారు. పార్టీ ముందుకు వచ్చింది, మేము 90 మంది శాసనసభ్యులం కనీసం 5 వేల రూ .ల చొప్పున చందాలు మా పార్టీకి ఇచ్చి, మా పార్టీ తరఫున గుడ్డలు, బియ్యం పంపిణీ చేసే ఏర్పాట్లు చేయడం జరిగింది.గ తుఫాను బాధితులను ఆదుకోవడంలో మేము ఏ ఒక్కరికి తక్కువగా లేము....

మేడమ్ స్పీకర్: స్టేట్‌మెంట్ అయిన తరువాత మీరు చెప్పవలసింది చెప్పండి.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: దయచేసి ఆలోచించండి. నేను మళ్లీ మీ దృష్టికి తీసుకునివస్తున్నాను. మీరు ఎప్పుడైనా ఈ సభలో గడిచిన 11 మాసాలుగా ముఖ్యమంత్రిగారికి సమయాన్ని నిర్దేశించారా? ....

(అంతరాయం)

ముఖ్యమంత్రికి ఎంత ఆవేశం వచ్చినా, ఎంత కోపం వచ్చినా, మీరేమో వారిని పూర్తిగా అలౌ చేస్తారా? ఇది చాల తప్పు అధ్యక్షా .

మేడమ్ స్పీకర్: హోమ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇవ్వండి.

డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, మైక్ కట్ చేశారు. ఇది చాల అన్యాయం అధ్యక్షా.

(కాంగ్రెస్‌కు చెందిన గౌరవ సభ్యులు మైక్ ఇవ్వవలసిందిగా కోరారు)

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: మేడమ్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ .

శ్రీ టి.దేవేందర్ గౌడ్: మేడమ్, నిన్న జరిగినటువంటి సంఘటనలకు సంబంధించి....

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం .రూల్ 67 క్రింద ఇచ్చాం . మీరు అలౌ చేశారా, లేదా? మాకు తెలియడం లేదు . There is a confusion in the House. అధ్యక్షా, ఎందుకంటే, ఒకవైపు ముఖ్యమంత్రిగారు మరొక వైపు ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నారు. కాబట్టి మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ అలౌ చేశారా లేదా స్పష్టంగా చెపితే, then it will be clear as to who has to start the discussion. అది లేకుండా, మీరు మట్లాడండి, మీరు మాట్లాడండి చెపితే ఎలా అధ్యక్షా ? Let me know clearly as to whether you have allowed the adjournment motion or not.

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: మీరేమిటమ్మా? కూర్చోండి అని చెప్పడమే మీ పని అనుకొంటున్నారా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చే హక్కు వారికి ఎంత ఉందో, రాష్ట్రంలో జరిగిన సంఘటనలను సభ దృష్టికి , ప్రజల దృష్టికి తీసుకొనిరావడానికి ప్రభుత్వానికి కూడ అంతే హక్కు ఉంది. అంచేత, వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు, మేము స్టేట్‌మెంట్ ఇస్తామని మేము నోటీసు ఇచ్చాం . దానికి మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ అక్కర్లేదు, స్టేట్‌మెంట్ తీసుకొని, డిస్‌కషన్ చేద్దామన్నారు.

ఉ. 9.20

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: ఎవరన్నారు? ఎక్కడన్నారు?

శ్రీ వై.రామకృష్ణుడు: రెండింటి యొక్క సారాంశం ఒకటే. నిన్న హౌజ్‌లో జరిగిన బీభత్సం మీద కూడ చర్చించాలి. ప్రభుత్వం యొక్క నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు చాల క్యాటగారికల్‌గా చెప్పారు , డిస్‌కషన్ చేసుకోవడానికి మాకేమి అభ్యంతరం లేదు . డిస్‌కషన్ కానివ్వండి. అట్లాగే ప్రతిపక్షనాయకులు కూడ డిసకషనే కావాలంటున్నారు. అయితే చర్చ ఆల్‌రెడీ కొంతవరకు జరిగి, రికార్డుల్లోకి వెళ్లిపోయింది . అది అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రిందనా, లేక స్టేట్‌మెంట్ క్రిందనా అని కాకుండా, రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతాను అంటే మాకేమి అభ్యంతరం లేదు, కంటిన్యూ చేయనీయండి, ఆ తరువాత మేము చెప్పే సమాధానం మేము చెపుతాం .

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: అడ్జర్‌మెంట్ మోషన్ అలౌ చేశారా, లేదా స్పష్టంగా చెప్పండి.

మేడమ్ స్పీకర్: మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు . వారు స్టేట్‌మెంట్ ఇస్తామంటున్నారు. ఏదయితే ఏమిటి?

శ్రీ వై.రామకృష్ణుడు: దివాకర్‌రెడ్డిగారు మీకు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎందుకు? రాజశేఖర్‌రెడ్డిగారు ఆల్‌రెడీ చర్చ స్టార్ట్ చేశారు. కంటిన్యూ చేయనీయండి. మాకేమి అభ్యంతరం లేదు . మేము చెప్పవలసింది మేము చెపుతాం .

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి ఇష్టానుసారంగా జరిగే సభ కాదు . కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మనకు ఉన్నాయి. దాని ప్రకారం సభ జరగాలి. You have not given answer to my objection.

మేడమ్ స్పీకర్: చర్చ కొనసాగించాలి. చర్చ జరగాలి. మీరు చర్చిస్తారా?

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: ఎస్ .... చర్చిస్తాం ...

DR.Y.S.RAJASEKHAR REDDY: Thanks a lot for allowing the adjournment motion.

SRI T.DEVENDER GOUD: There is one small clarification. డిస్కషన్ జరిగే ముందు గవర్నమెంట్ యొక్క వర్షన్ ఏమిటి, అసలు ఏమి జరిగింది అనే దాని గురించి సభకు వివరంగా తెలియచేయవలసిన అవకాశం మినిస్టర్‌గా నాకు ఉంది. As a Minister, it is my responsibility to inform the facts to this august House. కాబట్టి ఆ విషయాలు చెప్పిన తరువాత మీరు చర్చను చేపట్టవచ్చు. దానిని బట్టి మేము చేసింది రాంగా, రైటా తెలుస్తుంది. లేదూ, మాకు ప్రభుత్వం యొక్క వర్షన్ వద్దు , మేమే చర్చిస్తాం అనుకుంటే, దాని మీద నిర్ణయం మీకే వదిలిపెడతాం .స్టేట్‌మెంట్ ఇవ్వడం అవసరం లేదు, ఏమి జరిగిందో మాకు అనవసరం, మేము చెప్పిందే వినాలి అనుకుంటే ఈ హౌజే అక్కర్లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,ఈ రోజు ఉదయం నుండి ఇటు ప్రతిపక్షం, బి.జె..పి., అటువైపున ఎం .ఐ..ఎం ., సిపిఎం, తెలుగుదేశం సభ్యులందరూ కూడ నిన్న హైదరాబాద్ సిటీలో జరిగినటువంటి సంఘటనల మీద చర్చించాలనే అభిప్రాయంతోనే ఉన్నారు. అయితే, ప్రభుత్వం ముందు స్టేట్‌మెంట్ ఇస్తామని, లేదు, మేమే ముందు మాట్లాడుతామనే టెక్నికలాటీస్‌ల్లోకి పోకుండా, ఎవరు ముందు, ఎవరు వెనుక అనే దాంట్లోకి పోకుండా, ముందు చర్చను ప్రారంభిద్దాం . చర్చించిన తరువాత ప్రభుత్వం కూడ తన వివరణను ఇచ్చుకుంటుంది . దీనిని సీరియస్‌గా చర్చించాలి.

DR.Y.S.RAJASEKHAR REDDY: Thanks a lot. Let us not go into the technicalities. అధ్యక్షా, మీరు ప్రభుత్వానికి చెందిన లేకపోతే ఈ హౌజ్‌కు సబందించిన మిగిలిన కార్యక్రమాలన్నింటిని పూర్తిగా ప్రక్కనపెట్టి ఈ చర్చను అలౌ చేసినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అధ్యక్షా, దయచేసి గమనించమని కోరుతున్నాను.....

శ్రీ వై.రామకృష్ణుడు: రాజశేఖర్‌రెడ్డిగారు వన్ మినిట్ ...అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు చర్చను కొనసాగిస్తున్నారు. దానికి మాకేమి అభ్యంతరం లేదు . వారు పూర్తి చేసిన తరువాత, మిగతా మెంబర్స్‌తో కూడ మాట్లాడించవచ్చు. అయితే చర్చలోకి వెళ్లే ముందు నిన్న హౌజ్‌లో జరిగిన సంఘటనల గురించి మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను . అదే విధంగా శాసనసభ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఆ తరువాత దాని మీద ఏ విధమైన యాక్షన్ తీసుకోవాలో మీకే వదిలివేస్తున్నాను.

నిన్న దాదాపు 1.25 నిమిషాలకు, ఇంచుమించు మీరు హౌజ్‌ను అడ్జర్న్ చేసే సమయంలో కె. సూర్యప్రతాపరెడ్డిగారు ఈ హౌజ్‌లో సృష్టించిన ఒక బీభత్స కార్యక్రమాన్ని మీ దృష్టికి తీసుకునివస్తున్నాను. శాసనసభ్యులకు మనం ఒక కోడ్ ఆఫ్ కాండక్టు పెట్టుకున్నాం, కొన్ని నార్మ్స్ పెట్టుకున్నాం . రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఈ శాసనసభ ప్రజల యొక్క సమస్యల పట్ల స్పందించవలసిన అవసరం ఉందని చెప్పారు . కాబట్టి ఏదయితే మనకు రైట్స్ ఉన్నాయనుకొంటున్నామో, అదే విధంగా ఈ శాసనసభ ద్వారా ప్రజల యొక్క సమస్యలను, రాష్ట్రం యొక్క సమస్యలను ఇక్కడ చర్చించుకోవడానికి, వీలైనంతవరకు సొల్యూషన్స్

తీసుకొనిరావడానికి ప్రభుత్వానికి కూడ అంతే హక్కు ఉంది. కాబట్టి ఒక పద్దతి ప్రకారం సభ జరగవలసిన అవసరం ఉంది.. దానికి గాను మనకు కొన్ని రూల్స్ ఉన్నాయి, రాజ్యాంగం ఉంది., కోడ్ ఆఫ్ కాండక్టు ఉంది, నార్మ్స్ ఉన్నాయి, ఎథిక్స్ ఉన్నాయి . ఇవన్నీ కూడ ఉన్నాయి. ఈ హౌజ్ 9వ వతేదీ నుండి బిగిన్ అయిన వ్పటి నుండి చూస్తే, సూర్యప్రతాపరెడ్డిగారు ఒకసారి బెంచి ఎక్కి నిలబడ్డారు, ఇంకొకసారి మైక్‌ను పీకేశారు, నిన్న మీ ప్రక్కన ఉండే పూలకుండీలను తీసి విసిరివేస్తే, ఒకటి నా కాలు దగ్గర వరకు వచ్చి పడింది, మరొకటి మీ దగ్గరకు వచ్చి పడింది. అదృష్టవశాత్తు మీరు లోపలికి వెళ్లిపోయారు . ఇంకొక మైక్‌ను తీసుకొని విసిరివేయడంతో అది ఇక్కడకు(శాసనసభ సిబ్బంది కూర్చొనే స్థలాన్ని చూపిస్తూ) వచ్చి పడింది. అది కనుక ఎవరికైనా తగిలి ఉంటే ఎటువంటి ప్రమాదం జరిగి ఉండేదో ఆలోచించండి. బయట వయలెన్స్, లోపల వయలెన్స్ క్రియేట్ చేయాలనే ఆలోచన శాసనసభ్యుడిలో కనిపిస్తున్నది. హౌజ్‌లో కోడ్ ఆఫ్ కాండక్టుకు వ్యతిరేకంగా ప్రవర్తించే శాసనసభ్యుల మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉందని ఈ సభ ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. రూల్ 324 క్రింద ఎవరయితే ఈ హౌజ్‌లో ప్రాపర్టీ డామేజ్ చేశారో, ఆ మేరకు జరిగిన నష్టాన్ని , వాటి కాస్ట్ ఎంత ఉంటుందో, అంత రికవరీ చేయవచ్చునని క్లియర్‌గా చెప్పడం జరిగింది. దానిని మనం ఎథిక్స్ కమిటీ లో ప్రతిపాదించుకున్నాం . కాబట్టి శాసనసభ్యుడుని సస్పెండ్ కూడ చేయవలసిన అవసరం ఉందని ఈ సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను, అదే విధంగా మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను, ఆ పైన మీ ఇష్టం .

శ్రీ డి.నాగేందర్: నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను. రూల్ 148 కింద ఇచ్చాను.

మేడమ్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి ..

శ్రీ డి.నాగేందర్: మీరు మా రెస్క్యూకి రావాలి మేడమ్.

శ్రీ జి.బాబూరావు(చీపురుపల్లి): మేడమ్ మేము కూడ ఇచ్చాం .

శ్రీ డి .నాగేందర్: మేడమ్ నన్ను కాస్ట్ మెన్షన్ చేయనీయండి.

మేడమ్ స్పీకర్: మీరూ ఇచ్చారు, కాగిత వెంకట్రావుగారు, గద్దె బాబురావుగారు కూడ ఇచ్చారు నేను ఎగ్జామిన్ చేస్తాను.

డా.వై. ఎస్.రాజశేఖర్‌రెడ్డి: కాస్ట్ మెన్షన్ చేస్తారట.

మేడమ్ స్పీకర్: ఐ డోంట్ అలౌ ఎనీబడీ.

శ్రీ డి.నాగేందర్: దిస్ ఈజ్ వెరీ అన్‌ఫార్చునేట్ . మీరు మా రెస్క్యూకి రావాలి. నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను .

మేడమ్ స్పీకర్: నేను ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ డి.నాగేందర్: ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు మేమే పోలీసుల్ని ప్రొవోక్ చేశామని . నేను ఎందుకు ప్రివిలేజ్ మోషన్ ఎందుకు ఇచ్చానో చెప్పనీయండి.

( ఈ దశలో డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి, శ్రీ డి. నాగేందర్‌ను కూర్చోమనవలసిందిగా కోరడంతో, వారు తమ స్థానంలో కూర్చోవడం జరిగింది)

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెపుతున్నాను. ఈ సమస్య గురించి మాకు కూడ చెప్పండని తెలుగుదేశం కార్యకర్తలు కూడ అడుగుతున్నారు. ....

ఒక గౌరవ సభ్యుడు : వాస్తవాలు చెప్పండి...

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, వాస్తవాలు చెప్పండని ప్రభుత్వ పక్షం నుండి గౌరవ సభ్యులెవరో కామెంట్ చేయడం వినిపించింది .అధ్యక్షా, నా దృష్టికి వచ్చిన మేరకు నాకు తెలిసిన మేరకు పూర్తి వాస్తవాలనే చెపుతాను . ప్రమాణం చేసి చెపుతున్నాను, ఏ ఒక్క విషయాన్ని కూడ వక్రీకరించి గాని, ఏ ఒక్క విషయాన్ని కూడ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం కాని నేను చేయనని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్ నర్సింహయ్యః అధ్యక్షా, సభ్యులకు ఇచ్చే స్టేట్‌మెంట్స్ ఇంగ్లీషులోనే వుంటున్నాయి, తెలుగు ప్రతులు ఇవ్వడంలేదు.

ఉ. 9.30

ముఖ్యంగా, 4 శవాలు రోడ్డు మీద పడి ఉంటే వచ్చిన సమస్య ఇది. ఆ శవాలు అక్కడకు రావడానికి గల కారణాలు ఏమిటో అన్నది చర్చించుకుంటున్న సమయం ఇది. ఏ రాజకీయమైనా చేయడానికి ప్రభుత్వం ఆరితేరిందేమో గాని, శవరాజకీయాలు చేసే ఉద్దేశం మాత్రం మాకు ఏ కొంచెమూ లేదు. అధ్యక్షా, ఒక్క విషయం, నా ప్రసంగం మొదలెట్టడానికి ముందు కొన్ని విషయాలు క్లారిఫై చేయాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి గారన్నారు, కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెసు పార్టీ తీవ్రవాదులతో కూడా పొత్తు కలుపుతోందని. అధ్యక్షా, తీవ్రవాదుల వ్యవహారాల వల్ల దేశం మొత్తం మీద అన్ని పార్టీల కంటే అతి ఘోరంగా ఇబ్బంది పడ్డ పార్టీ కాంగ్రెసు పార్టీయే అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. కేవలం తీవ్రవాదం వల్లనే ఈవేళ మా పార్టీ ఇందిరాగాంధీ గారిని పోగొట్టుకున్నది. మా పార్టీ రాజీవ్ గాంధీ గారిని పోగొట్టుకున్నది. అంతకు ముందు స్వాతంత్ర్యం వచ్చాక మహాత్మాగాంధీగారిని పోగొట్టుకున్నది. అధ్యక్షా, మాకు తెలుసు. తీవ్రవాదం ప్రజాస్వామ్య యుగంలో పనికిరాని సిద్ధాంతం . అధ్యక్షా, మాకు తెలుసు, తీవ్రవాదం సభ్య సమాజంలో, నాగరిక సమాజంలో పనికిరాదు, ఇప్పటికైనా తీవ్రవాదులు వారి మనస్సులు మార్చుకుని, పంథా మార్చుకుని, నాగరిక సమాజంలోకి వస్తే తప్ప వారికి వేరే సొల్యూషన్సు ఉండవు. తీవ్రవాద సిద్ధాంతంగా తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం వస్తుందనుకుంటే అది పూర్తిగా పొరబాటని, సంపూర్ణంగా విశ్వసిస్తున్నాము. సంపూర్ణంగా నమ్ముతున్నాం . మహాత్మాగాంధీ గారిని ఆనాడు గాడ్సే కాల్చి చంపినప్పటి నుంచీ ఈ రోజు వరకూ కూడా మా సిద్ధాంతాలలో ఏ విధమైన తేడాలూ లేవు. ఈవేళ మాతో ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీ , సిపిఐ లు ఈ ఉద్యమంలో కలసిమెలసి పనిచేస్తున్నాయి. ఈ ఉద్యమం కేవలం ప్రజలకోసమే . ప్రజా ఉద్యమమే తప్ప రాజకీయ లబ్ధిని గురించి ఆలోచించడం లేదు. మరో 6 నెలలకో, 3 నెలలకో, సంవత్సరానికో ఎన్నికలు రావడం లేదు. మేము ఏ విధంగానూ రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్షంగా ఈ రాష్ట్ర ప్రజలు మాకు ఇచ్చిన తీర్పు ననుసరించి మేము చేయవలసిన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తున్నాము తప్ప, మాకు మరో ఆలోచన లేదని మొట్టమొదటగా సవినయంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మేము ఈ రోజు కలసి పని

చేస్తున్నప్పటికీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, మార్క్సిస్టు పార్టీలు మీకు పోయిన సంవత్సరం వరకూ మిత్ర పక్షాలే. ఈవేళ ఉన్న ప్రభుత్వానికి సంవత్సరం క్రితం వరకూ మిత్రపక్షాలే. ఈవేళేమో వారితో మేము కలసి పని చేస్తూవుంటే, మేము తీవ్రవాదులతో కలసి పని చేస్తున్నామన్నారు. తీవ్రవాదులంటే మీ ఉద్దేశం సిపిఐ, సిపీఎం యేనా? లేక వారితోబాటు మరొక 7 వామ పక్షాలు లేక పీపుల్సు వార్ గ్రూపు పార్టీలా? దయచేసి క్లారిఫై చేయాలని కోరుతున్నాను. మాకైతే తీవ్రవాద సంస్థలతో ఏ విధమైన పొత్తూ లేదని నిర్వివాదంగా ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. ఎన్నడూ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, మేము ఒకప్పుడు సిపిఐ, సిపిఎం లతో అలయెన్సు కలిగి ఉన్న మాట వాస్తవమే. ఇందులో డిస్‌ప్యూట్ లేదు. ఇప్పుడు నేను చెప్పింది, ఈ రోజు చూస్తే, సిపిఐఎం, జనశక్తి, న్యూ డెమోక్రసీ, లిబరేషన్ యూనిటీ, యూనిటీ ఇనీషియేటివ్ -- ఈ గ్రూపులన్నీ పెట్టుకుని ఇది చేస్తున్నారు. 9 గ్రూప్సు పెట్టుకుని చేస్తున్నారు. బయట చూస్తే, దళం అండర్‌గ్రౌండ్‌లో ఆపరేట్ చేస్తున్నారు. అన్నిటికంటే, ముఖ్యంగా రాజశేఖరరెడ్డి గారు స్పష్టంగా చెప్పారు, తీవ్రవాదుల వల్ల చాలా నష్టపోయామన్నారు, వాస్తవమే. మరి నష్టపోతే, నిన్న, మూడు రోజుల క్రితం గద్దర్ మీ డయాస్‌లో పాటలు పాడటం, అన్నీ చేయడం చూస్తే , మరి, తీవ్రవాద సంస్థలతో, పీపుల్సువార్ గ్రూపుతో వారికి సంబంధాలున్నాయా లేవా? చాలా స్పష్టంగా ఉన్నాయి, ఎందుకు మీరు వారిని ఎలవ్ చేయాలి? మొదటి నుంచి వారితో కలిసి పని చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. మీకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే, ఒక్కసారి క్యాసెట్ చూడండి. చూసి, ఈ హౌసులో చర్చించండి. అప్పుడు ఒప్పుకుంటాను. ప్రజాస్వామ్యంలో నమ్మకం ఉంటే హౌసు మొత్తం జాయింటుగా క్యాసెట్‌ను చూసి, మళ్లీ చర్చించుదాం .

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పిన తర్వాత మళ్లీ క్లారిఫై చేస్తున్నాను. ఈ హౌసులో కూడా గౌరవ సభ్యులు సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీకి చెందిన గుమ్మడి నర్సయ్య గారున్నారు. డెమోక్రసీ మీద విశ్వాసం అంటే, ఎన్నికలలో పోటీ చేసి, ఈ సభలోకి వచ్చారా లేక డెమోక్రసీ అంటే విశ్వాసం లేకుండానే ఎన్నికలలో నిలబడ్డారా? నాకు క్లారిఫికేషను ఇవ్వాలి. మళ్లీ మనవి చేస్తున్నాను. అధ్యక్షా, వారికి నిజంగా డెమోక్రసీ మీద నమ్మకం లేదని అనుకుంటే, ఈ సభలో మెజారిటీ పక్షం అనుకుంటే, మరి వారి సభ్యత్వాన్ని ఎందుకు రద్దు చేయలేదని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, నేను ఒకటి అడుగుతున్నాను. న్యూ డెమోక్రసీ అని అంటున్నారు, వారే దళం పెట్టుకుని అండర్ గ్రౌండులో పని చేస్తూ బయట ఎన్నికలలో కంటెస్టు చేశారా లేదా? నిన్న వాళ్లు వచ్చిన మాట వాస్తవమా కాదా? క్యాసెట్ చూడండి. అదే మాదిరిగా, మీ మీటింగ్సుకు గద్దర్ వచ్చి పాటలు పాడలేదా? ఎక్కడ పీపుల్సు వార్ సమావేశం జరిగినా ఆయన అక్కడ మొదట పాటలు పాడి, ప్రకటనలు చేస్తాడు. అటువంటి వ్యక్తి మీ మీటింగ్సులో పాటలు పాడితే, మరి ఆయనకు తీవ్రవాదులతో సంబంధం ఉందా లేదా? ఉంటే, వారికి పీపుల్సు వార్‌తో సంబంధం ఉంది కనక మీకూ సంబంధం ఉందని ప్రజలు అనుకుంటారా లేదా? క్లారిఫికేషను ఇవ్వాలి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మేమయితే ఏ ఒక్కరినీ దీనికి రమ్మని ఇన్‌వైట్ చేయలేదు. ఒక్కటి మాత్రం గుర్తుంచుకోవాలి. గద్దర్ గురించి ముఖ్యమంత్రి గారు మాట్లాడేరు.
ఉ.9 .40

పోలీసు కాల్పులు జరిగి గద్దర్ గారికి బుల్లెట్ ఇంజూరీ అయితే, ఆయన హాస్పిటల్లో ఉన్నపుడు దివంగత మంత్రి మాధవరెడ్డి గారు రాష్ట్ర క్యాబినెట్‌లో బాధ్యత కల హోంశాఖ మంత్రిగా ఆయనను పరామర్శించిన విషయం అవాస్తవమా ? ఆరోజు వారు చేసింది సందర్భోచితం . అంతకంటే ముందు రామారావుగారు నక్సలైట్లు దేశభక్తులు అంటే అది సందర్భోచితం . ఈరోజు గద్దర్‌గారు మా టెంట్ దగ్గరకు వచ్చి మా టెంట్ ప్రక్కనే వున్న కమ్యూనిస్ట్ వారి టెంట్ దగ్గర నాలుగు విప్లవగీతాలు పాడితే

మేము విప్లవ కమ్యూనిస్టులలో షరీక్ అయ్యాము . కలిసిపోతున్నాము అంటున్నారు . ఈరోజు కూడా చెబుతున్నాను . ఈ ప్రభుత్వం విప్లవ కమ్యూనిస్టుల పైన చూపిస్తున్న పంథా కొంత మార్చుకోవలసిన అవసరం ఉంది . దాని గురించి మరొకసారి మాట్లాడుదాము గానీ, నక్సలిజం గురించి మాట్లాడవలసిన అవసరం వస్తే, ఈ ప్రభుత్వం నక్సలిజంను కేవలం శాంతిభద్రతల సమస్యగానే చూస్తున్నది .మేము ఈ సమస్యను శాంతిభద్రతలతో సహా సాంఘిక సమస్యగా చూస్తున్నాము . సాంఘిక అసమానతలు తొలగినప్పుడు తెలంగాణాకు సంబంధించిన వెనుకబాటు తనం పూర్తిగా తొలగిపోయినప్పుడు నక్సలిజం తొలగిపోతుంది ఈరోజు నకలైట్లుగా వున్నవారు జనజీవనస్రవంతిలో కలవడానికి మంచి అవకాశం వస్తుందనే విశ్వాసం ఉన్నవాళ్లం . దాని గురించి మళ్లీ మాట్లాడుదాము . దానిగురించి ప్రత్యేకంగా ఈ హౌస్‌చర్చించితే మరీ మంచిది .

ఛైర్మన్ : రాజశేఖర రెడ్డిగారూ, ముఖ్యమంత్రిగారు ఏదో చెబుతారు, దయచేసి కూర్చోండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : రాజశేఖర రెడ్డిగారు కన్‌ఫర్మ్ చేశారు . తీవ్రవాదులుగా ఉన్నవారిది లా అండ్ ఆర్డర్ సమస్య కాదు , మొత్తం అంతా వారి ఫిలాసఫీని ఒప్పుకున్నామన్నారు కలిసి పనిచేయడానికి సిద్ధపడుతున్నాము అని చెప్పారు . ఇప్పుడు చెప్పిన మాధవరెడ్డిగారు మానవతాదృక్పథంతో,హోం మంత్రిగా పరామర్శించారు అని వారే చెప్పారు . తీవ్రవాద సమస్యపైన స్పదించుతూ, ఈ సమస్యను చర్చించాలనుకొంటున్నాము, వారి సిద్ధాంతాలతో ఏకీభవించే విధంగా రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతున్నారు చాలా సంతోషం .

డా . వై. ఎస్ . రాజశేఖర రెడ్డి : మేము మాట్లాడని విషయాలు మాట్లాడినట్లుగా చిత్రీకరించడానికి సభను జయప్రదంగా వాడుకోవడంలో ముఖ్యమంత్రిగారు ఆరితేరారు , సిద్ధహస్తులు.. మాకేమీ ఇ బ్బంది లేదుగానీ, మేము ఏదయితే మాట్లాడామో అది రికార్డులలో ఉంది మేము ఏదయితే మాట్లాడామో అదే మాట్లాడాము . అంతకంటే ఎక్కువ మాట్లాడలేదు, తక్కువ మాట్లాడలేదు . మేము ఇది మాట్లాడాము అని ముఖ్యమంత్రిగారు అన్నంతమాత్రాన అది మాట్లాడినట్లు కాదని సవినయంగా మనవిచేస్తూ, రాజకీయలబ్ధి కోసం ఆరోజుకు, ఈరోజుకు ఏ ఒక్క రోజు సిద్ధాంతపరంగా కాంగ్రె స్ రాజీ పడే పార్టీ కాదని మరొకసారి నిర్ద్వందంగా రాష్ట్ర ప్రజలకు మనవిచేస్తున్నాను . గద్దర్‌గారు అసెంబ్లీకి వచ్చినపుడు అది మీకు సంబంధం ఉన్న విషయం అయినా దానిని గురించి సభలో మాట్లాడితే రాజకీయం చేశామనిఅన్నారు .

అధ్యక్షా, విద్యుత్ ఉద్యమం ప్రారంభమై ఇప్పటిక 90 రోజులయింది ఒక విషయం మటుకు ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంలో అధికారంలో వున్న ప్రతిపార్టీ ఆలోచన చేయాల్సిన అవసరం ఎంత యినా వుందని సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రజలకు సంబంధించిన ఇబ్బంది ఉందంటే, దానిని కేవలం ప్రతిపక్షపార్టీలు వారి రాజకీయ లబ్ధికోసం ఆ ఇబ్బంది గురించి హైలైట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయా లేకపోతే నిజంగా ఇది ప్రజలకు సంబంధించిన ఇబ్బంది అవునా కాదా అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ప్రజాస్వామ్యంలో ప్రతి ప్రభుత్వానికి ఉందనే విషయాన్ని ఒక్క క్షణం గుర్తు చేస్తున్నాను . 90 రోజులుగా ఈ ఉద్యమం సాగుతోంది ఇది ఏవిధంగా ప్రారంభం అయింది అనేది దయచేసి ఆలోచించండి గడిచిన 5 సంవత్సరాలలో, మొన్నటి ఎన్నికలు కాకుండా, అంతకుముందు ఎన్నికలలో, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొన్న పెంచిన ఎలక్ట్రిసిటీ చార్జీల పెంపుదల 4వ సారి . ఇంతకుముందు మూడుసార్లు ఎలక్ట్రిసిటీ చార్జీలు పెంచినా, రకరకాలయిన వాగ్దానభంగాలు చేసినా, రెండు రూపాయలకు కి లో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధం, రైతులకు సబ్సిడీ రేట్లపై కరంటు ఇస్తామని చెప్పిన విషయం, ఆడపిల్లలు పుడితే రు 5 వేలు ఇస్తామన్న విషయం గానీ చాలా విషయాలలో చాలా రకాలుగా వాగ్దానభంగం చేసినా, మనది కర్మ సిద్ధాంతం నమ్ముకొన్న సమాజం . నూటికి 90 శాతం మంది ప్రజలు, ప్రభుత్వం ఏదయినా చార్జీలు గానీ , శిస్తులు, పన్నులు పెంచితే మన ఖర్మ, భరించవలసినదే అని రెండుపూటలా పప్పన్నం తినేవాళ్లు ఒక్కపూటే తిని, లేకపోతే రెండుపూటలా పచ్చడి మెతుకులతో గడిపే అలవాటు ఉన్న సమాజం మనది ఇటువంటి పరిస్థితిలో, మొన్న పెంచి న కరంటు చార్జీల పెంపుదల మటుకు

ఇంతకుముందు చెప్పినట్లు -- proverbial last straw on the camel's back-- ఒంటె వెన్నుపైన ఎంత బరువు వేసినా బాగా మోస్తుంది అనే పేరుంది అటువంటి ఒంటె కూడా ఎప్పుడో ఒకసారి దాని వెన్ను విరగక తప్పదు , అంతకుముందు వేసిన బరువుపైన మరికొంత బరువు వేస్తే వెన్ను విరగక తప్పదు .

మొన్న పెంచిన కరంటు చార్జీలు ఒకేసారి, డొమెస్టిక్ కన్‌జ్యూమర్స్ పైన, రైతుల పైన 60 శాతం నుండి దాదాపు 120 శాతం వరకు పెంచబడిన కరంటు చార్జీలు సామాన్య మానవుని నడ్డి పూర్తిగా విరగగొట్టాయి . కాబట్టి ప్రభుత్వం దయచేసి ఈ విషయం పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది . ఇది మాకుసంబంధం లేదు కేవలం ప్రభుత్వం ఎప్పుడో ప్రపంచబ్యాంకుకు ఇచ్చిన ఎగ్రిమెంటు మేరకు తప్పనిసరిగా పెంచవలసి వస్తుంది, లేకపోతే ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధం లేదు పూర్తిగా మాకున్న అధికారం ధారాదత్తం చేశాము, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ వారి ఇష్టం వచ్చినట్లు పెంచుతారు . . .

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ) : అధ్యక్షా, కరంటు ఇష్యూ క్లోజయింది . మరల దానిని రీ ఓపెన్ చేస్తున్నారా ?

డా . వై. ఎస్. రాజశేఖర రెడ్డి : ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారికిటీకి సంబంధించిన ఏ విషయమైనా , ఈ రాష్ట్రప్రభుత్వానికి ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ అథారిటీ మీద ఏ విధమైన కంట్రోల్ లేదు, వారి ఇష్టం వచ్చినట్లు పెంచినా రాష్ట్రప్రజలు భరించవలసినదే అంటే అది అన్యాయం . మేము ఈ రాష్ట్రప్రభుత్వానికి అధికారం ఇచ్చింది సక్రమంగా పరిపాలన చేయమని అని ప్రజలు అంటున్నారు . ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ అథారిటీకి సంబంధించిన బిల్లులో నూటికి నూరు పాళ్లు ప్రభుత్వం ఇంటర్ ఫియర్ కావడానికి అవకాశం ఉంది .. మీకున్న ఎక్స్‌ట్రార్డినరీ పవర్ వాడండి .
ఉ.9.50

ఎట్టి పరిస్థితులలోనూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తీసివేయండి, ఇది భరించలేని పరిస్థితి, మీరు ఎఫిషియన్సీని పెంచితే –– మీరు లంచగొండి తనం వల్లనో లేక మరొక విషయం వల్లనో మాకు తెలియదు కాని, కొన్ని వందల కోట్ల రూపాయల మేరకు ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్స్‌కు అన్యాయంగా ఇస్తున్నారు, అది ఆపివేస్తే, రాష్ట్ర ప్రజల మీద భారం పడదు అని చెప్పాము. రాష్ట్రానికి సంబంధించిన రు.350.00 కోట్లు అన్యాయంగా పబ్లిసిటీ మీద వేస్ట్ చేస్తున్నారు, దానివల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు, కావాలంటే ఆ డబ్బును ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇచ్చి మామీద వున్న బరువు తీసివేయండని రాష్ట్ర ప్రజలు అడుగుతున్నారు, పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోండని సవినయంగా చాలాసార్లు ధర్నాలు చేసాము, రిలే నిరాహార దీక్షలు చేసాము, రాస్తారోకోలు చేసాము. ఎన్ని రకాలుగా మా వాణిని వినిపించాలో, వినిపించడానికి మా శాయ శక్తులా ప్రయత్నం చేసాము.

కాని నేను అడుగుతున్నాను. స్వతంత్ర భారత చరిత్రలో గడచిన 90 రోజులుగా ఇటువంటి ఉద్యమం మొత్తం భారత దేశంలో ఏ ఒక్క చోటైనా జరిగిందా? సెంటిమెంటల్ ఇష్యూపైన జరిగింది కాని, ఒక్క ఎకనామిక్ ఇష్యూ పైన ఇన్ని రోజులుగా ఉద్యమాలు జరిగిన ఘటనలు మీ దృష్టికి వచ్చాయేమో ఆలోచించమని సవినయంగా కోరుతున్నాను. ఇది ఏదో మా అంతట మేము మా రాజకీయ లబ్ది కోసం చేసి వుంటే, ఒక వారం రోజులో, రెండు వారాలో చేసి వుండే వారమేమో కాని ఇన్ని రోజులుగా మేము చేసే వీలు, అదీ కావాలని చేసే వీలు లేదు. సి.పి.ఐ. (ఎం) చాలా చోట్ల శాంపిల్ సర్వేలు నిర్వహించారు. వారు నిర్వహించిన ప్రతి సర్వేలోనూ కూడా 97 శాతం, 98 శాతం మంది పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించవలసిన అవసరం ఎంతైనా వుందని చెబితే, ఇది ప్రజాభిప్రాయం కాదా అని అడుగుతున్నాను.

ముఖ్యమంత్రిగారూ, వారు చేసిన సర్వేల మీద మీకు నమ్మకం లేకపోతే మీ ఇష్టం వచ్చిన విధంగా శాంపిల్ సర్వేలు నిర్వహించండి. రిఫరెండమ్ ద్వారా పీపుల్స్ ఒపీనియన్ మొత్తం రాష్ట్రమంతటా తీసుకోడానికి ఇబ్బంది వుంటే, కనీసం, మీకు ఇష్టం వచ్చిన విధంగా రాష్ట్రానికి సంబంధించిన అన్ని పోలీసు స్టేషన్లలో నిర్ధారించిన ఒక రోజున ఒక బ్యాలట్ బాక్స్ పెట్టి, వారికి ఇష్టం వచ్చిన వారందరూ ఆ బ్యాలెట్ బాక్స్‌లో ఓట్లు వేయండి, దానికి అయ్యే బ్యాలట్ పేపర్ ఖర్చంతా కూడా కాంగ్రెస్ పార్టీ పెట్టుకుంటుందని అన్నా కూడా మీరు ప్రజాభిప్రాయం తీసుకోడానికి సిద్ధపడలేదు. ఆ విధంగా, ప్రజాభిప్రాయం ఏ విధంగా అయినా వుండనీ, మేము 5 సంవత్సరాల కోసం అధికారంలోకి వచ్చాము, మా ఇష్టం వచ్చిన విధంగా వ్యవహరిస్తాము, ప్రతిపక్షాల నోర్లు నొక్కడానికి మేము వున్నామనే పద్ధతిలో మాట్లాడుతుంటే, ఇది న్యాయం కాదు, ప్రజల యొక్క మాటను, వాణిని వినవలసిన అవసరం ప్రభుత్వానికి చాలా వుందని ఎన్నోసార్లు, ఎన్నో విధాలుగా చెప్పినా కూడా వారు వినలేదు.

ఈ నెల 9వ తారీఖున అసెంబ్లీ మొదలైతే మేము అసెంబ్లీలో కూడా మా వాణిని, ప్రజల వాణిని వినిపించడానికి మా శాయశక్తులా ప్రయత్నం చేసాం. 2 రోజులు, 3 రోజులు, 4 రోజులు, 5 రోజులు – ఎన్నో రకాలుగా ప్రయత్నం చేసినా ప్రభుత్వం తన మొండి వైఖరి మార్చుకోలేదు. ఇంతకు ముందు ఎన్ని చిన్న రకాలైన సమస్యలు వచ్చినా, ఆల్‌మట్టి లాంటి పెద్ద సమస్య కూడా కాదు, అడవిలో దొరికే వెదురు బొంగులు ఏ విధమైన పద్ధతిలో ఫ్యాక్టరీలకు ఇవ్వాలి అనే విషయాలను చర్చించడానికి ప్రతిపక్ష పార్టీలను పిలిచి ఏ విధంగా చేద్దామని అడిగే, ప్రజాస్వామ్యమంటే నమ్మకం వున్న ముఖ్యమంత్రికి, వన్ వే ట్రాఫిక్‌ను ఏ విధంగా పెట్టాలి, ఎలా పోవాలి, ఎలా రావాలి అని ప్రతిపక్ష పార్టీలందరినీ పిలిచి చర్చించే ప్రభుత్వానికి దీనిని మటుకు చర్చించాలనే ఉద్దేశ్యం లేనే లేకుండా పోయింది. మా వాణిని, ప్రజల వాణిని వినిపించుకోదలచుకోలేదు.

అందుకే, మేము ప్రత్యేకంగా ఎన్ని రకాల శారీరక ఇబ్బందులు మాకు వచ్చినా -- మా శాసన సభ్యులలో కనీసం మూడవ భాగం మధుమేహ వ్యాధితోనో, లేకపోతే హైపర్ టెన్షన్ లాంటి వ్యాధులతోనో వున్నా, కొంతమంది ఈ మధ్య కాలంలోనే గుండె ఆపరేషన్లు చేయించుకుని, ఆరోగ్య పరిస్థితులు బాగా ఇబ్బందికరంగా వున్నా, వీలైనంతవరకు ఆరోగ్య పరిస్థితులు పర్మిట్ చేసినంత వరకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరమూ గాంధేయ వాదంలో నిరసన తెలియజేసైనా ఈ ప్రభుత్వానికి కళ్లు తెరిపించే ప్రయత్నం చేద్దామని చేసాం. మమ్మల్ని మేము కష్టపెట్టుకుని, నష్టపెట్టుకుని, మా ఆరోగ్యాలు పాడు అయినా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల వాణిని వినిపించడానికి ప్రయత్నం చేసాం. మేము గాంధేయ వాదంలో ముందుకు పోయే ప్రయత్నం చేసామంటే, మహాత్మా గాంధీగారితో మమ్మల్ని పోల్చుకోవడానికి కాదు. జాతిపిత మహాత్మా గాంధీ గారు చూపించిన మార్గంలో పోవడానికి కొంతైనా ప్రయత్నం చేద్దామనే ఉద్దేశ్యంతో చేసాము.

మహాత్మా గాంధీగారు తమ రాజకీయ జీవితంలో 20, 30 సార్లు ఈ విధమైన నిరాహార దీక్షలు చేసారు. ఆయన చేసిన ఉద్దేశ్యం--ఎప్పుడైనా, ఏదైనా సమస్యను ప్రభుత్వానికి వినిపించవలసిన అవసరం వుంటే, ప్రభుత్వంతో మాట్లాడితే, ప్రభుత్వం వినకపోతే వినిపించడానికి చేసేవారు. పరాయి ప్రభుత్వం అది, బ్రిటిష్ ప్రభుత్వమది. అటువంటి ప్రభుత్వానికి వినిపించడానికి చేసిన ప్రయత్నాలలో ఆయన చాలాసార్లు సఫలీకృతం అయ్యారు. ఆ విధమైన ఆలోచనతో మేము ముందుకు పోతే, గాంధేయ వాదంతో ముందుకు పోతే, గాంధీ చూపించిన మార్గంలో ముందుకు పోతే, మేము నిరసన దీక్ష సాగిస్తూ వుంటే, -- ఒక్కసారి ఆలోచించండి, స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడైనా ఒక ప్రతిపక్ష పార్టీకి చెందిన మొత్తం శాసన సభ్యులు ఈ విధంగా నిరసన దీక్ష, నిరవధిక నిరాహార దీక్ష సాగించిన పరిస్థితి ఏ ఒక్క రోజైనా వుందా అని అడుగుతున్నాను. లేదు.

మేము అసెంబ్లీలోనే నిరసన దీక్ష సాగించాలని అనుకున్నాము. లేదు, అసెంబ్లీలో సాగించడానికి వీలు లేదు అన్నారు. మీరు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు ప్రజల చేత ఎన్నిక కాబడ్డారు, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన శాసన సభ్యులు ప్రజల చేత ఎన్నిక కాబడలేదని అనుకున్నారేమో, మమ్మల్ని అసెంబ్లీ కారిడార్స్ నుంచి బలవంతంగా రాత్రిపూట, న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ వరకు ఈడ్చి పారేసారు. న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో ఒక ప్రక్క కరెంటు లేదు, మరో ప్రక్క వర్షం వస్తోంది. మా అంతట మేముగా, మాకు పోవడానికి సరియైన ట్రాన్స్‌పోర్ట్ వున్నా లేకపోయినా, మేము అగచాట్లు పడి, ఓల్డ్ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌కు వెళ్లి ..............

శ్రీ వై. రామకృష్ణుడు : గౌరవ సభ్యులను ఎవరినీ కూడా ఇక్కడ నుంచి ఈడ్చలేదు. వారిని రిక్వస్ట్ చేసారు. స్పీకర్‌గారి ఆర్డర్స్ వున్నాయి. ఇక్కడ నుంచి న్యూ ఎం.ఎల్.ఏ.క్వార్టర్స్‌కు తీసుకువెళ్లడం సాంప్రదాయం . ఇంతకు ముందు కూడా అటువంటి సందర్భాలు అనేకం వున్నాయి. న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్, వారు నివసించే ప్రదేశం కాబట్టి అక్కడకు తీసుకువెళ్లడం జరిగింది. అంతే తప్ప వీరిని ఇక్కడ నుంచి ఈడ్చుకు వెళ్లలేదు. వారిని గౌరవప్రదంగానే అక్కడకు తీసుకు వెళ్లడం జరిగింది.

ఉ. **10.00**

**శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :-** అధ్యక్షా, మమ్మల్ని ఈడ్చుకి వెళ్లారో, రామకృష్ణుడు గారు మోసుకు వెళ్లారో వీడియో క్యాసెట్స్ చూడండి తెలుస్తుంది.

శ్రీ వై. రామకృష్ణుడు :- బహుశా, నిరసన ముందైతే నేను మోసుకువెళ్లలేకపోయే వాడిని, కానీ, ఇప్పుడైతే మోసుకు వెళ్లగలను.

**డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :-** థ్యాంక్స్ ఎ లాట్ మంత్రిగారు. నిన్న మీరు సభలో మాట్లాడుతూ మేము చాలా బ్రయిట్‌గా ఉన్నామనీ, ఏమాత్రం బరువు తగ్గలేదని అన్నారు. ఈ రోజు మా బరువులు తగ్గాయని సభాముఖంగా ఒప్పుకొన్నారు. దీనికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- నేను చెప్పింది వక్రీకరించి చెప్పడం మంచిది కాదు. నిన్న రాజశేఖరరెడ్డి గారు ఈ సభలో లేరు. ఆయన గురించి నేను మాట్లాడలేదు. ఎవరైతే సభలోకి వచ్చారో, వారి పర్సనాలిటీలను, ముఖాలను చూసిన తరువాత, మాకు అనుమానము వచ్చి చెప్పామే తప్ప నిజమని చెప్పలేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):- అధ్యక్షా, నిన్న సభకి వచ్చిన కాంగ్రెస్ సభ్యులు 4 రోజుల నిరాహార దీక్ష చేసిన వారు. వీరు ఆరోగ్య కారాణాల వల్ల నిరాహార దీక్షని విరమించుకొన్నారు. ఎవరైతే 11 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారో వారు రాలేదని తెలియజేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- నిన్న వచ్చిన వారి గురించి నేను చెప్పాను. రాజశేఖరరెడ్డి గారి గురించి శ్రీ దివాకరరెడ్డి గారు మాట్లాడుతూ, హి ఈజ్ లైకిలీ టు బి సీరియస్ అన్నారు. హి ఈజ్ లైకిలీ టు బి సీరియస్ అని ఒకసారి, కోమాలోకి వెళారని మరోసారి చెప్పారు. రాజయ్య గారు కోమాలో ఉన్నారన్నటువంటివి మాట్లాడితే, జరగనటువంటి విషయాలు జరిగినట్లు చెపుతుంటే, బయట ఉన్న వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే, ఇది సందర్భం కాదన్న రియాక్షన్‌లో చెప్పడం జరిగింది. నిజానిజాలు అందరికీ తెలుసు. ఏమి జరిగిందో, ఏమి చేశారో వారికీ తెలుసు. అవన్నీ నేను చెప్పదలచుకోలేదు. ప్రజలకు, పత్రికల వారికి కూడా అన్ని తెలుసు.

**డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :-  అధ్యక్షా,** మంత్రి గారు చెప్పినందుకు చెప్పాల్సి వస్తున్నది. నిన్న సభలో మా సభ్యులు శ్రీ రాజయ్య గారి గురించి మాట్లాడడం జరిగింది. అక్కడ ఉన్న డాక్టర్లు రాజయ్య గారు కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని అయినా ఆయన నిరాహారదీక్షని కొనసాగించడం జరుగుతుందని చెప్పారు. ఆయన నిరహార దీక్షని ఉపసంహరించుకోకపోయినట్లయితే ఇబ్బందులేర్పడతాయని నర్శింహాయ్య గారు నాతో చెపితే మేము ఆలోచన చేసి ఆయనని నిరాహార దీక్ష ఉపసంహరించుకోమని బలవంతము చేయగా ఆయన ఉపసంహరించుకొన్నారు. ఆ విషయం ఈ హౌజ్‌లో చెప్పడం జరిగిందే తప్ప మరొకటి కాదు.ఇక ఈ విషయాన్ని ఇక్కడితో వదిలేద్దాం.

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు :- ఆయన హౌజ్‌ని మిస్‌లీడ్ చేయడం మంచిది కాదు.

**డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :-  అధ్యక్షా,** రాజయ్య గారి బాడీలో కీటోన్స్ డేంజర్ లెవల్‌కి వచ్చాయి. బి.పి. బాగా తగ్గింది. బ్లడ్ షుగర్ తగ్గింది. బ్లెడ్ షుగర్ లెవల్ 53 కి వచ్చింది. బి.పి. 90-55 కి వచ్చింది. బరువు 8 కేజీలు తగ్గారు. ఎప్పుడైనా కోమా లోకి వెళ్లే పరిస్థితి ఉందని గ్రహించి ఆయనను ఒప్పించి నేను ఆసుపత్రికి పంపించామనే విషయాన్ని ఇక్కడ చెప్పడం జరిగింది. ఇప్పటికైనా మంత్రి గారు మేము చేసిన నిరాహారదీక్ష **' డ్రామా కాదు , నిజమే '** అని ఒప్పుకొన్నందుకు ప్రత్యేకముగా మంత్రి గార్కి నమస్కారాలు తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ఎక్కువగా మాట్లాడి నేను చెప్పింది ఇంకో విధంగా వక్రీకరించుతున్నారు. వారి నిరసన దీక్షల గురించి ఏమీ కామెంట్ చేయలేదు. వారి పార్టీ సభ్యులు ఏవైతే చెప్పారో అవే చెప్పడం జరిగింది. జె.సి. దివాకరరెడ్డి గారు రికార్డ్సులోకి వెళ్లారు. రాజయ్య గారు కోమాలోకి వెళ్లారని ఇక్కడ చెప్పారు. మేము వెరిఫై చేసుకోవాలన్న ఉద్ధేశ్యముతో వెంటనే స్పందించి హెల్త్ మినిస్టర్ గార్ని వెరిఫై చేయమని చెప్పాము. రెండు నిమిషాలలోనే వెరిఫై చేసి వచ్చి, ఆయనను ఆసుపత్రిలో అడ్మిట్ చేసినట్లు చెప్పారు. కోమాలోకి ఆయన వెళ్ల లేదని ఈ హౌజ్‌లో నేనే చెప్పడం జరిగింది. ఈ హౌజ్‌ని తప్పుద్రోవ పట్టించడం , ఆందోళన కారులను ప్రొవోక్ చేసే విధంగా బయట రాజయ్య గారు చనిపోయారని పుకార్లు పుట్టించడం, ఇక్కడకి వచ్చి, రాజయ్య గారు కోమాలోకి వెళ్లారని చెప్పడం, ఇవన్నీ యదార్ధం కావని చెపుతున్నాను. రాజశేఖరరెడ్డి గారు కోమాలోకి వెళ్లారని జె.సి.దివాకరరెడ్డి గారు సృష్టించారు. ఈ విధంగా సృష్టించడం వల్ల, ప్రొవోక్ చేయడం వల్ల, కమోషన్ క్రియేట్ చేసి వాయిలెన్స్‌కి పాల్పడిన పరిస్థితిని ఖండించాల్సి ఉంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఈ అంశాన్ని మళ్లీ డైల్యూట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అన్ని విషయాలు, డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులు ఈ ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. దయచేసి గమనించండి. మా ఆరోగ్య పరిస్థితి ఏమిటి ? మా ప్రాణాలు ఎంత డస్సీ ఉన్నాయో గమనించాలని కోరుతున్నాను. అసలు ఉద్యమాలంటే ఏమిటి ? వాటిని చేయాల్సిన అవసరం ఏమిటన్న ఒక అవగాహన ప్రభుత్వ పక్షానికి తక్కువగా ఉందనే బాదాతప్త హృదయంతో చెపుతున్నాను. కారణమేమంటే, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకపూర్వం నేను, గౌ. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాంగ్రేస్ పార్టీలో ఉన్నాము. మేము అప్పుడు రాయలసీమకి సంబంధించిన చిన్న చిన్న మంత్రులం. మా ప్రాంతానికి సంబంధించిన శ్రీశైలం రైట్ బ్రాంచ్ కాలువ కావాలనో, లేకపోతే ఇతరత్రా ప్రాజక్టుల సాధనకు క్యాబినెట్‌లొ ఉన్న మేము ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, మా ప్రాంత సమస్యల విషయమై అడిగేవారము. దాని గురించి ప్రత్యేకముగా మీటింగ్స్ పెట్టించడం, రాయలసీమ వెనుకబడిన తనాన్ని రూపుమాపడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వంతో చెప్పేప్పుడు మాతోబాటు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

కూడా తప్పకుండా వచ్చేవారు. ఆ మేరకు అంజయ్య గారు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు, మేము చేసిన ప్రయత్నాల వల్ల, శ్రీశైలం రైట్ బ్రాంచీ కాలువకి, సెంట్రల్ వాటర్ కమీషన్ ద్వారా కొంత నీటిని కేటాయించడం జరిగింది. 1983వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేము చేస్తున్న మా ప్రయత్నాలను ఇంకా ఉధృతం చేశాము. మా ప్రాంతం యొక్క వెనుకబడినతనాన్ని రూపుమాపాలంటే , తప్పనిసరిగా, అవసరమైన మేరకు ప్రతిపక్ష పార్టీలో ఉండి ఉద్యమాలు చేసి ముందుకు వెళ్లాము. అప్పుడు ఆ ప్రాంతానికి సంబంధించిన 16మంది శాసనసభ్యులము 14 రోజులు నిరవధిక నిరాహారదీక్ష చేసి అసెంబ్లీ సమావేశాలు పూర్తైనా ఇంత వరకు న్యాయం జరుగలేదని మా నిరశన వ్యక్తం చేయగా, స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు మా నిరసనకు స్పందించి మీటింగ్స్ పెట్టడం జరిగింది. ఆయా అంశాలపై స్పందించడం జరిగింది. తెలుగుగంగ ప్రాజక్టుని రూపొందించడం జరిగింది. దానికి కావాల్సిన డబ్బుని కేటాయించడం జరిగింది. ఆ రోజు మేము ఉద్యమాల ద్వారా ప్రభుత్వాన్ని ఒప్పించి మేము ప్రాజక్టులను సాధించుకొన్నామని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ప్రతిపక్షం అంటే ప్రజలయొక్క కోర్కెల పట్ల, ఆలోచనల పట్ల, స్పందించాల్సిన అవసరం ఉంది.

ఉ.10.10

1989 సంవత్సరంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఏ ప్రాజెక్టులు, ఏ మేరకు ముందుకు పోతున్నాయో చూడాలి. కేవలం రాయలసీమకు సంబంధించిన ప్రాజెక్టులు కాకపోయినా, 1983 నుంచి 1989 వరకు చంద్రబాబునాయుడు , ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ సభలో లేకపోయినా, 1989 నుంచి 1994 వరకు ప్రతిపక్షంలో ఒక ప్రధాన సభ్యుడుగా వుంటూ, ఇటువంటి ప్రాజెక్టులను, ఇంకా ముందుకు తీసుకు పోవలసిన విధంగా ఆలోచన ఎప్పుడైనా చేశారా? ప్రాజెక్టుల కోసం ఉద్యమం చేశారా? ఎటువంటి ఉద్యమాలూ చేయలేదు. ప్రతిపక్షంలో వున్న వారు తప్పనిసరిగా, రాష్ట్ర ప్రభుత్వానికి వాచ్ డాగ్‌లా పని చేయాలి. ఏ కార్యక్రమాలలో అయినా ప్రభుత్వం తక్కువ చేసినట్లయితే, అది చేయవలసిన విధంగా చేయకపోతే, అవసరమైన మేరకు ముల్లుగర్రతో పొడిచి , ప్రభుత్వంతో పని చేయించవలసిన బాధ్యత ప్రతిపక్షాల వారిది. ఆ విధంగా వారు ప్రతిపక్షంలో 1989 నుంచి 1994 వరకూ వున్నప్పుడు , వారు గానీ, వారి పార్టీ సభ్యులు గానీ ఉద్యమాలు ఎప్పుడూ చేయించలేదు. సమస్యలు వచ్చినప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా కార్యక్రమాలు చేసినప్పుడు, ప్రభుత్వం సంయమనం పాటించాల్సివుంది. ఆనాడు శివారెడ్డి అనే శాసనసభ్యుడు చంపబడితే, ఆయన శవాన్ని రామారావు గారు, గవర్నరు గారి ఇంటికి తీసుకు వెళ్లడం జరిగింది. ఆనాడు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వుంది. అలా ఆనాడు రామారావుగారు ఆ శవాన్ని తీసుకుని గవర్నరు గారింటికి వెడితే కూడా, ఆ ప్రభుత్వం మిన్నకుంది. చూస్తూ ఊరుకున్నది. వారి మీద కాల్పులు జరపలేదు, వారి మీద లాఠీ చార్జ్ వంటివి చేయలేదు. వారి మీద బాష్ప వాయువు ప్రయోగించలేదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం మీద పూర్తిగా నమ్మకం, విశ్వాసం వున్న పార్టీ కాబట్టి. ఒక ప్రతిపక్ష నాయకుడిగా

(Interruptions)

I am not yielding. I am not yielding. స్పీకరుగారూ, వారిని రూల్ కోట్ చేసి చెప్పమనండి.

SRI K. VIDYADHAR RAO :- Mr. Chairman, Sir, I want to set the records straight. గౌరవ సభ్యులు చెప్పినట్లు శివారెడ్డిగారి శవాన్ని ఎన్.టి.రామారావు గారు, గవర్నరు గారింటికి తీసుకు వెడితే ప్రభుత్వం పట్టించుకోలేదు, చూస్తూ

ఊరుకుంది , ఎలవ్ చేసింది అంటున్నారు. ఇదే హౌస్‌లో ఆయన తనకు రక్షణ కల్పించమనీ, సెక్యూరిటీ ఇవ్వమనీ అడిగితే, హోం మినిష్టరు గారు కనీసం పట్టించుకోలేదు. అలాంటి వీరు ఈనాడు దానిని గురించి మాట్లాడటం దురదృష్టకరం .

శ్రీ జె.సి.దివాకర రెడ్డిః– వారు గతంలో జరిగిన విషయాలను వక్రీకరిస్తున్నారు. ఆనాడు శివారెడ్డిగారు శాసనసభలో తనకు అడిషనల్ ఫోర్స్ కావాలని అడిగిన మాట వాస్తవం . ప్రభుత్వం వారికి అడిషనల్ సెక్యూరిటీని యిస్తూ, ఆర్డర్స్ వేసిన తరువాతనే, ఆయన తనకు వున్న సెక్యూరిటీని కూడా తీసుకుని పోకపోవడం వల్ల ఆ సంఘటన జరిగింది. వారు మరణించడం ఆ విధంగా జరిగింది తప్ప, ఆనాడు ప్రభుత్వం – వారికి సెక్యూరిటీని ప్రొవైడ్ చేయకపోవడం వల్ల జరగలేదు. వారన్న ఈ మాటలు కరెక్టుకాదు.

శ్రీ కె. విద్యాధర రావుః– దివాకర రెడ్డిగారూ, శివారెడ్డి చంపబడ్డ రోజున విజయ భాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారు. ఆనాడు 12 గంటలకు నేను ముఖ్యమంత్రి గారి ఛాంబర్‌లోనే వున్నాను. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు నాకు అపాయింట్‌మెంట్ యిచ్చారు. అందువల్ల నేను అక్కడ వుండటం జరిగింది. ముఖ్యమంత్రి గారు స్వయంగా నాతో శివారెడ్డిగారిది హత్య అని చెప్పడం జరిగింది. వీళ్లు..........

Dr. Y.S. RAJASHEKHAR REDDY: This is not the way. విద్యాధర రావు గారికి గుండెపోటు కూడా వుంది. విద్యాధర రావుగారూ, దేవుడి దయవల్ల మనం ఇద్దరం కూడా సమాన వయస్కులమో లేక ఒక సంవత్సరం అటూ, ఇటూగానో వున్న వాళ్లం, ఆయన పెద్దట, సరే. దేముడి దయవల్ల నాకు షుగర్, బి.పి వంటివి లేవు. అందువల్ల నేను ఎంతో కొంత నిలబడుతున్నాను. I thank God for this. అధ్యక్షా, ఉద్యమ స్ఫూర్తిని గురించి నేను చెప్పాను. ఎప్పుడయినా సరే , ప్రతిపక్షాలవారు, ఆ రోజు వున్న పరిస్థితులను బట్టి, విషయాన్ని ప్రపంచము మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి కన్వెన్షనల్‌గా గానీ, నాన్ కన్వెన్షనల్‌గా గానీ పోయినా, దానిని గురించి ప్రభుత్వం కొంచెం ఆలోచన చేయాలి. ఆ ఓపిక ప్రభుత్వానికి వుండాలి. అందుకోసం ఉదాహరణగా ఈ విషయాన్ని నేను సభ దృష్టికి తేవడం జరిగింది. ఆవిధంగా ప్రతిపక్ష పార్టీలు చేయవలసిన కార్యక్రమాన్ని మేము ఈవేళ చేయడం జరిగింది. ఆ విధంగా ప్రయత్నం చేశాము. ప్రజల నుంచి మాకు వచ్చిన తీరును, ప్రపంచ దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు న్యాయం చేయాలనే మేము ఈ కార్యక్రమం చేశాము. నిరవధికంగా నిరాహారదీక్ష చేశాము. ముందుగానే మేము 28 వ తారీఖు కార్యక్రమం గూర్చి పిలుపు యిచ్చాము. కాంగ్రెసు పార్టీతో సహా మిగిలిన వామ పక్షాలన్నీ కూడా దయచేసి ఇది గమనించాలి. 4, 5 రోజుల క్రితం రాష్ట్రంలో తుఫాను వచ్చింది. తుఫాను రాకముందే అంటే 10 రోజుల ముందుగానే మేము ' ఛలో అసెంబ్లీకి ' పిలుపు యివ్వడం జరిగింది. ఇప్పుడు వచ్చిన పరిస్థితికి ప్రతిపక్ష పార్టీగా, ప్రజలకు సంబంధించిన సమస్యలను మేము గమనించక పోతే , ప్రతిపక్షాలుగా వుండి, మా బాధ్యతను సక్రమంగా నిర్వర్తించకపోవడం అవుతుందని తెలిసి, ఆ రోజు తుఫాను గూర్చి మేము, మా శాసన సభ్యులమంతా మాట్లాడుకున్నాము. విషయాలను గూర్చి తీవ్రంగా చర్చించుకుంటూనే వున్నాము. 2, 3 గంటల పాటు మార్క్సిస్టు పార్టీ వారితో కూడా మేము చర్చించాము. అందువల్ల , రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు విఘాతం కలిగించే విధంగా , మేము తీసుకున్న చర్యలు వుండేట్లయితే, దానిని కొనసాగించకూడదని, ఒక తీర్మానానికి వచ్చాము. 11 జిల్లాలలో వరదలు వచ్చాయి. ఆయా ప్రాంతాలకు చెందిన శాసన సభ్యులు ఈ వరద వచ్చిన ప్రాంతాలను చూడాలని, దీక్ష విరమించాలని, ప్రభుత్వం చేసే సహాయ కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా వుండాలని , ప్రభుత్వ అధికారులు ఎక్కడయినా తప్పులు చేస్తే, దానిని చూపించే పరిస్థితులలో మేము వుండాలన్న ఆలోచనతో , 11 మంది శాసన సభ్యులమూ, కాంగ్రెసు పార్టీకి చెందిన మిగిలిన సభ్యులము టీములుగా అయ్యాము.

ఉ.10.20

కాంగ్రేస్ పార్టీ శాసన సభ్యుల పక్షాన మనిషికి 5 వేల రూపాయలు చొప్పున బట్టలు, భోజనం, బియ్యం కొనుక్కోవడానికి ఇచ్చాము. మా తరుపున మేము సహాయ కార్యక్రమాలను నిర్వర్తించాము. హైదాబాదు ప్రాంతానికి చెందిన గౌరవ శాసన సభ్యులు నాగేందర్ 35 వేల అన్నం పొట్లాలను 3 రోజులు పంచే కార్యక్రమాన్ని చేశారు. అదే విధంగా వరద దెబ్బతిన్న జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులచేత దీక్ష విరమింపచేసి ఈ కార్యక్రమాలు చేయండి అని కోరాము. దీక్షలో ఉండి జనంలో తిరగడానికి లేకపోతే పనులు చేయడానికి ఓపిక ఉండదు కాబట్టి ప్రజలకు వచ్చిన ఇబ్బంది బట్టి ,ప్రజాహిత కార్యక్రమాలలో, తుఫాను బాదితులను ఆదుకొని ముందుకు పోవాలని 11 మంది శాసన సభ్యుల చేత దీక్ష విరమింప ేసి పంపించాము. ఉత్తమకుమార్‌రెడ్డి అంతకు ముందు మిల్టరీలో కెప్టెన్‌గా పనిచేసిన వారు కాబట్టి దీక్షలో ఉండి రెండు రోజులు రిలీఫ్ కార్యక్రమాలలో పాల్గొని నేను మళ్లీ దీక్షలో పాల్గొంటాను అన్నా అని అన్నారు. దీక్షలో ఉండి కూడా ఏ విధంగా సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారని నేను ఆశ్చర్యపడ్డాను. అంతకుముందు మిల్టరీలో కెప్టెన్‌గా పనిచేశారు , తనకు ఉన్న ట్రైనింగ్ ప్రత్యేకం కాబట్టి 8,9 రోజులు దీక్షలో ఉన్నా తన దేహదారుడ్యం ఇంకా కొంచెము ఎలొచేసే పరిస్థితిలో ఉందని నమ్మాము. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఏ కొంచెము అయినా మా దీక్ష విఘాతం కల్గచేస్తుందా అనే విషయాన్ని ఒకటికి 10 సార్లు ఆలోచించాము. మా దీక్షవల్ల ఏవిధమైన విఘాతం కలుగలేదు. ప్రభుత్వం నిజంగా చేయవలసిన కార్యక్రమాలు చేయలేకపోయింది కాని మా దీక్ష వల్ల ప్రభుత్వానికి ఏవిధమైన ఇబ్బంది లేకుండా ప్రభుత్వానికి సహకరించాము. హైదాబాదు లాంటి నగరంలో ముందు వార్నింగ్ ఇవ్వలేకపోవడంవల్ల ఎన్నో వేలమంది ప్రజలు ఎన్నోరకాలుగా ఇబ్బందులు పడ్డారు, పదుల సంఖ్యలో నిరాశ్రులయ్యారు, వందల సంఖ్యలో ప్రాణాలు పోయినా దాని గురించి మేము రాజకీయం చేయదల్చుకోలేదని ఒక మాట అన్నాము. ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమాన్ని సక్రమంగా చేయలేక పోయిందిని మాకు చేతనైన సహాయం చేశాము. ప్రభుత్వ అధికారులు చేయనిచోట వాళ్ల చేత చేయించే ప్రయత్నం చేశాము. ఆ విధంగా ముందుకు పోయి కార్య క్రమాలను చేశాము. ఈ లోపల 28 తారీఖు వచ్చింది. కాంగ్రేస్ పార్టీ, వామపక్షాలు కలసి 28వ తారీఖున చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించదలిస్తే దానిని ఏ విధంగా నీరు కార్చారో ఒక్క క్షణం ఆలోచన చేయమని కోరుతున్నాను. తుఫానులు, వరదలు వస్తే ప్రభుత్వ పక్షానికి సంబంధించిన కొంతమంది చాలా సంతోష పడ్డారు. వరదలకు, తుఫానులకు సంబంధి ంచిన న్యూస్ వార్తా పత్రికల్లో ఇంకా ఎక్కువ వస్తాయని ఇంకాకొంత మంది సంతోషించారు. నేను దానిని గురించి లెక్కచేయడం లేదు. రాజకీయం చేయాలని విపరీతంగా చేశారు, మేము దానికి కూడా బాధపడడం లేదు. మేము అయితే విద్యుక్త ధర్మాన్ని నిర్వహించే ప్రయత్నం చేశాము తప్ప మరొకటి కాదు. మేము 28 తారీఖు చలో అసెంబ్లీ కార్యక్రమంలో జగజీవన్‌రామ్ స్ట్యాట్యూ వద్ద సభ నిర్వహించుకోవాలి పర్మిషన్ ఇవ్వండి అని కోరాము. మేము కోరిన చోట ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్యూషన్సు ఉన్నాయని, చాలా రకాలైన ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని సిటీ పోలీస్ కమీషనర్‌గారు ఉత్తరం వ్రాశారు. గడచిన 2,3 సంవత్సరాలలో 4,5 సార్లు అదే చోట పర్మిషన్ ఇవ్వగాలేనిదే ఇప్పుడు కొత్తగా విద్యా సంస్థలు వచ్చాయా? ఇంతకుముందు లేని ట్రాఫిక్ ఇబ్బందులు ఇప్పుడు వచ్చాయా? అని నేను అడుగుతున్నాను. 27వ తారీఖు మధ్యాహ్నం మా పార్టీ అధ్యక్షులు సత్యనారాయణరావుగారిని మాట్లాడాలి రమ్మనమని హోం మంత్రిగారు కబురు పెట్టారు. మాపార్టీ తరపున రోశయ్యగారు, జె.సి .దివాకరరెడ్డిగారు, వారితోబాటు కమ్యునిష్టు పార్టీ పక్షాన సుధాకరరెడ్డి, రాఘవులు గారు వెళితే నిజామ్ కాలేజిలో పర్మిషన్ ఇస్తాము సభ అక్కడ పెట్టుకోండని హోం మంత్రిగారు చెప్పారు . లేదండి ఇంతకు ముందు సభ అక్కడే పెట్టుకొన్నాము, మేము మళ్లీ అక్కడే పెట్టుకొంటాము అని నిర్ద్వంద్వంగా చెప్పాము. మీరు ఆలోచన చేసుకోండని హోం మంత్రిగా అంటే మేము ఆలోచన చేసుకొంటామని చెప్పి ఇళ్లకు రాకముందే మాపార్టీకి, కమ్యునిష్టు పార్టీకి సంబంధించిన కార్యకర్తలను శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు, అదిలాబాద్ నుంచి అనంతపురం వరకు రైల్వే స్టేషన్లలోను ప్రతి చోట అరెస్టు చేశారు. మాకు టికెట్సు ఉన్నాయి, ఏమిటి అన్యాయం అంటే, లేదు అరెస్టు చేస్తున్నామని అన్నారు. బూరుగుపూడి మహిళా శాసన సభ్యురాలు, కాంగ్రేస్ మహిళా కార్యకర్తలు టికెట్స్ కొనుక్కొని రాజమండ్రిలో రైలు ఎక్కుతుంటే కాంగ్రేస్ కార్యకర్తలను రైలు ఎక్కకుండా ఆపడం జరిగింది. మిగిలిన మహిళా కార్యకర్తలను వదలి కేవలం తను మాత్రమే రావటానికి మనస్కరించన మహిళా శాసనసభ్యురాలు కూడా వారి కోరికపై అక్కడే నిలిచిపోవటం జరిగింది. టికెట్స్ కొనుక్కుని రైలు ఎక్కుతున్న కాంగ్రేస్ కార్యకర్తలను ప్రభుత్వ అధికారులు ఆపటం న్యాయమా, ధర్మమా?

ఆ మహిళా కార్యకర్తలు గోరంట్ల బుచ్చయ్యచౌదరిగారిని అడిగితే, నేను పోతాను మీరు పోలీసు వారు తేల్చుకోండి అని అన్నారట. ఆయన ప్రభుత్వ పార్టీకి సంబంధించిన శాసన సభ్యుడని , ఏరకమైన ఇబ్బంది వచ్చినా అందరి కంటే ముందే లేచి ప్రభుత్వ ం తరుపున మాట్లాడేవాడు కాబట్టి ఆయన ఏమైన సహాయం చేయగల్గుతాడని అడిగితే నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. మహిళలు రాస్తా రోకో, రైల్ రోకో చేశారు. ఆ విధంగా ప్రతిచోట ఎక్కడపడితే అక్కడ కార్యకర్తలను రావద్దని ఆపివేశారు. కార్యకర్తలను పూర్తి గా ఆపివేసిన తరువాత రాత్రి 7,8 గంటలప్పుడు మంత్రిగారు మీరు అడిగినచోట ఇస్తామని చెప్పారు. బస్సులను, లారీలను ఆపివేశారు . ఎందుకు ఆపుతున్నారని మేము అడిగితే నాకు తెలియదే ఏదైనా సైక్లోన్ రిలీఫ్‌కు సంబంధించిన బియ్యమో,బేడలు, గుడ్డలు తీసుకుపోవడానికి బలవంతంగా తీసుకొంటాము కాని మిగిలినటువంటివి తీసుకోలేదని అన్నారు. పోలీసులు దౌర్జ న్యంగా లారీలు, బస్సుల దగ్గర సి బుక్‌లు తీసుకొన్నారు. కాంగ్రేస్ పార్టీకి, కమ్యునిష్టు పార్టీకి సంబంధించిన వాటికి పోతే మీ సంగతి చూస్తామని బెదిరించారు, అదిరించారు, ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టి న తరువాత మీకు అవకాశం ఇచ్చామని చెప్పారు. వీలైనంత వరకు మాపార్టీకి సంబంధించి న వాళ్లు నేరుగా జగజీవన్‌రామ్ స్టాట్యూ దగ్గరకు వెళ్లారు. వామపక్షాలకు సంబంధించినా వాళ్లు నేరుగా ఇందిరాపార్కు దగ్గరకు వచ్చారు.
ఉ.10.30

అధ్యక్షా, ఒక విషయం దయచేసి గమనించాలని కోరుతున్నాను. మేము గడచిన 90 రోజులుగా చేస్తున్న ఉద్యమంలో ముఖ్యమైన ఘట్టంగా ఈ ''ఛలో అసెంబ్లీ'' పిలుపు ఇవ్వటం జరిగింది. గడచిన మూడు నెలలుగా మా బాధాతప్త హృదయాన్ని, మా కం ఠ ఘోషను, మా కడుపులో మంటను ఈ ప్రభుత్వానికి వినిపించాలని చేసిన ప్రయత్నం ఇది. పురుగులు లేక సూక్ష్మక్రిములు నోటిలోకివెళ్లి అవి చనిపోతాయని భావించి మూతికి కూడా గుడ్డకట్టుకుని జైన మతస్థులు ఊరేగింపుగా నడచివెళతారు. ఇది రెలిజియస్ కాన్‌గ్రిగేషన్ వంటిదికాని లేక జైన మతస్థులకు సంబంధించిన ప్రొసెషన్ వంటిదికాని కానేకాదు. ఉద్యమకారుల కడుపులో బాధ ఉంది. ఆ బాధను ఎక్స్‌ప్రెస్ చేయటానికి, తమ బాధను ప్రభుత్వం ముందు మొరపెట్టుకోవటానికి కేవలం కొన్ని వేలమంది మాత్రమే వచ్చారు. అన్నిచోట్ల ప్రభుత్వం అష్టదిగ్బంధనం చేసింది. అర్ధరాత్రి 12 గంటల తరువాత ప్రభుత్వం మమ్మల్ని అలవౌచేసింది కాబట్టి అప్పటికప్పుడు వీలైనంతమంది ఉద్యమకారులు వచ్చారు. ఆవిధంగా వచ్చిన ఉద్యమకారులకు ఎటువంటి సత్కారం ప్రభుత్వం చేసిందో ఒక్క క్షణం ఆలోచించండి. అమానుషంగా, అతి దారుణంగా చేశారు. వచ్చినవారెవరికైనా వయసు మరీ తక్కువగా ఉండి, ప్రభుత్వం ఎలవౌచేసిన చోట కాకుండా ఇంకొంత ముందుకువచ్చి, అసెంబ్లీ వద్దకువచ్చి తమ గోడును స్పీకర్‌గారికి విన్పించుకుందామని ఆశించి బారికేడ్స్ దాటాలని ప్రయత్నంచేస్తే ఏవిధంగా ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు, పోలీసులు స్పందించారో ఒక్కసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఉద్యమకారులవద్ద తుపాకులు లేవు, లాఠీలు లేవు, రాళ్లు లేవు. ఎటువంటి ఆయుధాలు లేకుండా, పూర్తిగా నిరాయుధులుగా, కనీసం చీపురుపుల్లగాని లేక పూచికపుల్లగాని లేకుండా ఆ ఉద్యమకారులు వచ్చారు. 18, 20 సంవత్సరాల వయస్సుగల అమ్మాయిలు, మహిళలందరూ ఒకవేళ మగవారు వెళ్లలేకపోతే తాము బారికేడ్స్ దాటుకుని వెళితే, ఈ రాష్ట్ర స్పీకర్ కూడా మహిళ కాబట్టి మహిళా గోడు వింటుందని, తమ బాధ వింటుందని ముళ్లకంచెను సైతం తొక్కుకుంటూ వెళ్లారు. మొదటి బ్యారికేడ్, రెండవ బ్యారికేడ్, మూడవ బ్యారికేడ్, నాల్గవ బ్యారికేడ్‌లు ఉన్నాయి. మొదటి బ్యారికేడ్‌ను దాటి ముందుకురావటానికి ప్రయత్నం చేస్తే , అది తప్పయితే ప్రభుత్వం ఏమిచేయాలి? లాఠీఛార్జీ చేయవచ్చు. లాఠీఛార్జీ విఫలమైతే భాష్పవాయువును వదలవచ్చు . అది కూడా విఫలమైతే రబ్బర్ బుల్లెట్స్, అప్పటికీ వినకపోతే బుల్లెట్స్‌ద్వారా ఎదుర్కోవచ్చు. కాని జరిగింది ఏమిటో ఒక్క క్షణం ఆలోచన చేయమని కోరుతున్నాను.

మొన్నీమధ్యన 10 రోజుల క్రితం వార్తాపత్రికల్లో చదివాను. అమెరికాలో బిల్‌క్లింటన్ స్వయంగా పాల్గొన్న ఒక మీటింగ్‌లో ప్రజలు నిరసన తెలియచేస్తూ మీదకు రావటానికి ప్రయత్నంచేస్తే వారిపైన రబ్బర్ బుల్లెట్స్ ప్రయోగించారు. ప్రతి విషయంలో అమెరికా నా మార్గదర్శకం, ప్రపంచబ్యాంక్ నా గురువని చెప్పుకునే ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో కనీసం అమెరికానైనా

ఎందుకు మార్గదర్శకంగా తీసుకోలేదని అడుగుతున్నాను. ఆవిధంగా చేయలేదు. అధ్యక్షా, దయచేసి ఆలోచించండి. తేజ టి.వి. ఛానల్‌ద్వారా రాష్ట్ర ప్రజలందరూ పూర్తిగా చూశారు. పాపం అమాయకులైన ఆడపిల్లలు ఏవిధంగా బాధపడ్డారో చూశారు. అక్కడ ఉన్న ముళ్లకంచెను త్రొక్కి కొంచెం ముందుకువెళ్లటానికి ప్రయత్నంచేస్తే ఏవిధమైన వార్నింగ్‌లేకుండానే నేరుగా తుపాకులు గురిపెట్టి గుండెలపైన కాల్చారు. ఇంకా కొన్ని జరిగాయి, టి.వి.లో చూపించారు. ఓవర్ బ్రిడ్జిపై ఉద్యమకారులు ఉంటే క్రిందినుండి వారిని కాల్చారు. ఇదెక్కడి న్యాయం? ఇంతకంటే పాశవికత ఏమైనా ఉందా? దయచేసి గమనించండి.

( అధికారపక్ష సభ్యులనుండి అంతరాయం )

అధ్యక్షా, ఈ విచ్చలవిడి చర్యవల్ల 60, 70 మందికి తుపాకీగుళ్లు తగిలాయి, అయిదుగురు చనిపోయారు. సత్యనారాయణమూర్తి, కమ్యూనిస్ట్ (ఎం.ఎల్.) న్యూ డెమొక్రటిక్, ఖమ్మం; విష్ణువర్ధనరెడ్డి, సి.ఐ.టి.యు.సి., ఖమ్మం; వి. బాలస్వామి, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త, హైదరాబాదు; రాములు, నాచారంకు సంబంధించిన కమ్యూనిస్ట్ కార్యకర్త, మరొక అయిదవ వ్యక్తి కూడా చనిపోయారు. అధ్యక్షా, అయిదుగురు చనిపోయారంటే ఎంత దయనీయ పరిస్థితి నెల కొని ఉందో ఒక్కసారి ఆలోచించండి. ఉద్యమకారులు పోలీసులవద్ద రైఫిల్ తీసుకుని కాల్చివేశారు, అందువల్ల పోలీసులు కూడా చనిపోయారని పోలీస్ కమిషనర్ సుకుమార చెప్పారు. పోలీసులకు ఎక్కడైనా తుపాకీ దెబ్బలు తగిలి ఉంటే అవి క్రాస్ ఫైరింగ్‌లోనే తగిలాయి. ఏ ఉద్యమకారుడూ పోలీసువద్ద తుపాకీ లాక్కోలేదు. అక్కడ జరిగింది ఉన్నది ఉన్నట్లుగా క్లియర్‌గా కనపడింది. శాసనసభ్యులనికూడా లేకుండా ప్రవర్తించారు. నాగేందర్‌ను గుర్తుపట్టని పోలీసు అధికారులు ఈ ప్రాంతంలో ఎవరూ లేరని నాకు పూర్తిగా తెలుసు. నేను స్వయంగా తేజ టి.వి.లో చూశాను. ఎవరో ఇద్దరు, ముగ్గురు కార్యకర్తలు ముందుకుపోవటానికి ప్రయత్నంచేస్తుంటే వారిపైన పోలీసులు లాఠీఛార్జీ చేస్తుంటే నివారించటానికి ముందుకువెళ్లటం తప్ప నాగేందర్ చేసిన తప్పు మరొకటి లేనే లేదు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్వయంగా అక్కడ ఉన్నారు. నాగేందర్ తలకాయ పగలకొట్టడం, చెయ్యి విరగ్గొట్టడం జరిగింది. అంతకుముందు ఏవిధమైన కారణం లేకుండా సి.పి.ఐ. సెక్రటరి సుధాకరరెడ్డిగారిని, సి.పి.యం.కు చెందిన రాఘవులుగారిని అరెస్ట్ చేశారు. వారు చేసిన తప్పు రోడ్డుమీద బైఠాయించటం. అరెస్ట్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఇంతవరకు వారిని వదిలిపెట్టలేదు. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయంగా గుర్తింపుపొందిన రాజకీయపార్టీ. ఆ పార్టీకి సంబంధించిన రాష్ట్ర కార్యదర్శిని, ఈ రాష్ట్రానికి సంబంధించిన నంబర్ వన్ పర్సనాలిటీని మరియు 25 మందిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఇంతవరకు వదిలిపెట్టలేదు. అక్కడ కనీసం మనిషి కూడా అడుగుపెట్టటానికి అవకాశంలేని ఒక చిన్న బాత్‌రూం మాత్రమే ఉంది. ఆ బాత్‌రూమే వాడుకోమని, వారి అగచాట్లు వారిని పడమని అన్నారు. కనీసం వారు భోజనం కూడా చేయలేదు. సి.పి.ఐ. (ఎం.ఎల్.)కు చెందిన గుమ్మడి నరసయ్య మన తోటి శాసనసభ్యుడు. ఆ సభ్యుని కూడా తీసుకెళ్లారు. ఇది న్యాయమా? ఇది ధర్మమా? దయచేసి ఆలోచించండి.

ఉ.10.40

ఇంకా అక్కడ కూర్చున్న కొంతమందిని కొట్టారు, సి.పి.ఐ(ఎం) పార్టీకి చెందిన రాష్ట్ర నెంబర్ వన్ పర్సనాలిటీ రాఘవులు గారిని దారుణంగా కొట్టారు, ఆయన చేతిని విరగ్గొట్టారు. సి.పి.ఐ .జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ గారిని కూడా కొట్టడం జరిగింది. ఇదంతా ఒక ఎత్తైతే, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజాస్వామ్యమంటే కొంచెం కూడా విశ్వాసం, నమ్మకం లేదు, మేమంతా నిరశన దీక్షలు చేస్తుంటే దాన్ని అర్థం చేసుకునే శక్తి ప్రభుత్వానికి లేదు. అన్ని వామపక్ష పార్టీలు, మాపార్టీ పెద్దలు, మా పార్టీ అధ్యక్షులు సత్యనారాయణగారితో సహా మావద్దకు వచ్చి, మనం చేస్తున్న ప్రజా ఉద్యమాలను అర్థం చేసుకునే శక్తి, ఆలోచన విధానం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు, ఉద్యమాన్ని ఇంకా అసెంబ్లీలో, బయట కొనసాగించాలి, ఎన్ని రకాలుగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకవెళ్లాలో అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్లాలి, తప్పనిసరిగా రాష్ట్ర ప్రజల ఇబ్బందులను పట్టించుకోవలసిన అవసరం మనకు వుంది, మీరు ఆరోగ్యం పోగొట్టుకోవడానికి వీలులేదు, అవకాశం లేదు, మీరు ఈ నిరవధిక నిరాహార దీక్షను విరమించండని గట్టిగా

చెబితే, వారి ఆలోచన విధానం ప్రకారం, మిగిలిన పార్టీలు చేసిన ఆలోచన ప్రకారం, కాంగ్రెస్ మరియు కమ్యూనిస్ట్ పార్టీలు చేసిన ఆలోచన మేరకు మేము దీక్షను విరమింపజేసుకున్నాం.

అధ్యక్షా, ఎం .ఎల్.ఎ . క్వార్టర్స్ మామూలుగా అయితే చాలా సేఫ్ ప్లేస్. ఆ ప్రాంతానికి సంబంధించిన పూర్తి ఆధిపత్యం నాకు తెలిసినంతవరకు స్పీకర్‌గారికి వుంది. ఆ ప్రాంతంలో పోలీసులు ఎంటర్ కావాలన్నా, స్పీకర్‌గారి పర్మిషన్ లేనిదే ఎంటర్ కావడానికి వీలు లేదు. మేము దీక్షను విరమించిన తర్వాత ఒక ఫోన్ కాల్ చేసుకోవలసిన అవసరం వస్తే ఓల్డ్ ఎం .ఎల్ .ఎ . క్వార్టర్స్(దీక్ష చేపట్టిన ప్రాంతం)లో పైన వున్న రూమ్ నెం .502 కు వెళితే, ఆమధ్యలో పోలీసువాళ్లు వచ్చి క్వార్టర్స్ మీద పడ్డారు. ఎంత భయంకరమైన, దారుణ సంఘటన అంటే , అక్కడ వున్న వాళ్లను ఇష్టం వచ్చినట్లు పోలీసులు బాదడం జరిగింది. అక్కడే నిరాహార దీక్షను విరమించిన సి.పి.ఐ(ఎం) పార్టీ నాయకులు రాఘవులుగారు, ఆయనతోబాటు ఓంకార్ గారు కూడా అక్కడే వున్నారు. పాపం ఆయన వయస్సు 80 సంవత్సరాలుంటుంది, ఈ హౌస్‌లో అయిదారు సార్లు సభ్యులుగా వున్నారు, ఎన్ని రకాలైన ఇబ్బందులున్నా, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తి , తన సిద్ధాంతాల పట్ల నమ్మకం వున్న అటువంటి వ్యక్తిని, అంతేగాకుండా రాఘవులు గారిని, మరి కొంత కొంతమందిని తీవ్రంగా, అతి దారుణంగా పోలీసులు కొట్టడం జరిగింది. వాళ్లు చేసింది కేవలం ఎం .ఎల్.ఎ .క్వార్టర్స్‌లో నిరశన దీక్ష చేస్తుండటం . అది తప్పు వారు చేసిందేమిటి? ఆవిధంగా చేయడం తప్పా? మేమున్న టెంట్‌పై భాష్ప వాయువు ఉపయోగించడానికి మేము చేసిన తప్పు ఏమిటి? నిరశన దీక్ష చేస్తూ, టెంట్‌లో కనిపించడం తప్పా? ఎందుకు ఆవిధంగా చేశారంటే, దానికి జవాబు లేదు.

ఎం ఎల్ .ఎ. క్వార్టర్స్‌లో భాష్ప వాయువును ఉపయోగించి తీవ్రంగా కొ ట్టడమే గాకుండా, అక్కడ వున్న కార్ల అద్దాలను పగులగొట్టారు. పాపం, ఆ కార్లు ఏమి చేశాయి? తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల కార్ల అద్దాలు కూడా పగిలిపోయాయి, ఆవిషయం ఇక్కడ చెబితే సిగ్గు పోతుందని వారు చెప్పడం లేదు. అక్కడ పోలీసుల స్వైర విహారం జరిగింది. అపుడు దీనిపై నేను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ – దొర గారికి ఫోన్ చేయాలని ప్రయత్నిస్తే, ఆయన ఒక పది, పదిహేను నిమిషాల తర్వాత నాకు లైన్‌లో దొరికారు . ఏమిటి ఈ అన్యాయం అని అడిగాను. ఉదయం మీరు చేసిన దారుణ మారణ కాండకు కంగ్రాచ్యులేషన్స్ అని నేను ఎగతాళిగానే చెప్పాను. డి.జి.పి .గారూ, మీరు ప్రొద్దున దారుణ మారణకాండ జరిపినా, ప్రభుత్వానికి, మీకు ఇంకా రక్త దాహం తీరినట్లు లేదు, మళ్లీ ఎం .ఎల్.ఎ .క్వార్టర్స్ మీద పడ్డారు, ఇక్కడికి రావడానికి మీకెవరు అధికారం ఇచ్చారు? నాకు తెలిసినంతవరకు ఎం .ఎల్.ఎ .క్వార్టర్స్‌లోకి రావడానికి స్పీకర్‌గారి పర్మిషన్ కావాలి, స్పీకర్‌గారి పర్మిషన్ లేనిదే ఇక్కడికి రావడానికి వీలు లేదు, దయచేసి గమనించండి, వెంటనే చర్యలు తీసుకోండి, ఎం .ఎల్.ఎ .లపై , మాజీ శాసనసభ్యులపై పడుతున్నారు, విపరీతంగా కొడుతున్నారు, అడ్డగోలుగా కొడుతున్నారని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, మీరు ఒకసారి గమనించాలి, పోలీసు వాళ్ల దగ్గర మామూలు కర్ర లాఠీలు లేవు, బ్యాటన్స్ వున్నాయి, ఆ బ్యాటన్స్‌లో పూర్తిగా ఒక స్టీల్ రాడ్ వుంటుంది, వాటితో కొడితే తలలు పగిలి పోతాయి, వాటితో కొడితే తల పగలదనే సమస్యే లేదు. ఇంత భయంకరమైన సంఘటన స్వతంత్ర భారత చరిత్రలోనే జరుగలేదు. ఇంతకుముందు బ్రిటిష్ వాళ్లు కూడా ఇంత దారుణంగా చేయలేదు . ఒక బ్రిటిష్ అధికారి జలియన్ వాలాబాగ్ లాంటి పరిస్థితిని సృష్టించారేమో గాని, ప్రభుత్వ అధినేత ఉన్న చోట, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వం ఉందని చెప్పుకునే చోట, ప్రభుత్వమున్న కేంద్ర ప్రాంతంలో , హైదరాబాదు నడివీధిన, హైదరాబాదు నడిబొడ్డున, ఇంత దారుణ మారణ కాండ జరిగినందుకు ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. This is the black day in the history of Andhra Pradesh. This is the black day in the history of India. ఎంత దారుణ మారణ కాండ జరిగిందో దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. ఇటువంటి పాశవికతను దయచేసి గుర్తించి, ఖండించాలని సభ్య సమాజాన్ని కోరుతున్నాను. మేము ఏమి చేయగలుగుతాం? కేవలం ప్రతిపక్ష పార్టీ వాళ్లం, అధికారమంతా మీ చేతుల్లో వుంది, అధికారం వుందని విశృంఖలతతో స్వైర విహారం చేస్తున్నారు, మీ ఇష్టం వచ్చినట్లు అధికారాన్ని వాడుకుంటున్నారు

. గడిచిన 90 రోజుల్లో, మా ఉద్యమ చరిత్రలో, మేము, కమ్యూనిస్ట్ పార్టీ వాళ్లు, మజ్లిస్ పార్టీ వాళ్లు కలిసి చేసిన ఈ ఉద్యమంలో ఏ ఒక్క రోజైనా చట్టాన్ని మా చేతుల్లోకి తీసుకున్నామా? అని అడుగుతున్నాను. ఇది ప్రజా ఉద్యమం, ఇది ప్రజల కోసం చేసే ఉద్యమం అని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఎన్ని రకాలైన ఇబ్బందులు వచ్చినా ప్రజల కోసమే ఈ ఉద్యమాన్ని చేస్తున్నాం, ప్రజలు చేస్తున్న ఉద్యమం ఇది, ప్రజల కోసమే జరుగుతున్న ఉద్యమం ఇది. ఎనిమిది కోట్ల ఆంధ్రులు గమనిస్తున్నారు. మేము మళ్లీమళ్లీ చెబుతున్నాం, గట్టిగా అడుగుతున్నాం, ఇప్పటికైనా పెంచిన విద్యుత్ ఛార్జీలను సస్పెండ్ చేయండి . నేచురల్ కెలామిటి నాలుగు రోజుల క్రితం వచ్చింది, ఈ ఫ్లడ్స్ విషయంలోగాని, అటు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరే విషయంలో గాని, మేము ఎప్పుడూ ప్రజల పక్షానే వుంటాం .

( INTERRUPTIONS )

SRI ASADUDDIN OWAISI: Natural calamity is also to a considerable extent , the Government made.

DR.Y.S.RAJASEKHAR REDDY: Speaker Sir, What Sri Asaduddin Owaisi has stated is correct. The natural calamity is also man made.

ఉ.10.50

వరద ఏమో నాచురల్ కెలామిటి, అయితే పెంచిన టారిఫ్ ఏమో మాన్ మేడ్ కెలామిటీ. అసదుద్దీన్ ఒవైసీ గారు చెప్పినట్లు కెలామిటీ వల్ల నష్టం 30 శాతం అయితే 70 శాతం ప్రభుత్వానికి సబందించినది. పెద్దలు అలనాటి రామారావుగారు, ఈ పార్టీకి సబంధించిన చంద్రబాబు నాయకత్వంలో పోరాడుతున్న వారికి విభేధించినప్పుడు, వారితో ఆశ్రయం కల్పించిన వైశ్రాయ్ అనే హోటల్ ఆక్రమించి ఉంటే, ఆ ఆక్రమణను తొలగించకుండా, పేదవాళ్లు కాని, చిన్న వాళ్లు కాని చేసిన ఆక్రమణ వల్ల జరిగిందని అంటున్నారు. అది కూడా మాన్ మేడ్ కెలామిటీ. ఇదైతే పెంచిన ధరలకు సంబంధించిన కెలామిటీ. ఇది పూర్తిగా నూటికి నూరు పాళ్లు మాన్ మేడ్ కెలామిటి. అయితే అసదుద్దీన్ ఒవైసీ చెప్పినట్లు, మొన్న హైదరాబాద్‌కు వచ్చింది మాత్రం 30శాతం నాచురల్ కెలామిటి అయితే 70 శాతం మాన్ మేడ్ కెలామిటి.

ఇటువంటి ఇబ్బంది ఎవరిద్వారా జరిగిందనేది తరువాత ఆలోచిద్దాము. వచ్చిన ఇబ్బందుల గురించి వెంటనే ప్రతిస్పందించే పద్ధతి మర్యాద మా కాంగ్రెస్ పార్టీకి ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

ఇన్ని రకాల ఇబ్బందులు వచ్చిన తరువాత జరిగిన పరిస్థితులు మనం మాట్లాడుకుంటున్నాము. దానికి బాధ్యులెవరో తెలియచేయవలసిన అవసరం ఉంది. అకౌంటబుల్ చేయవలసిన అవసరం ఉంది. ఎవరు బాధ్యులో తేల్చాలంటే మామూలు పద్ధతిలో కాదు. జ్యుడిషియల్ ఎంక్వైరీ బై ఎ సిటింగ్ హైకోర్ట్ జడ్జ్ చేత చేయించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అధ్యక్షా, దాని కంటే ముందు చిన్న విషయం . మన గౌరవ శాసన సభ్యుడు గుమ్మడి నర్సయ్యగారి పైన, సుధాకర్ రెడ్డిగారి పైన 307క్రింద కేసులు బుక్ చేశారట. వారు చేసిన పాపమల్లా వారు రోడ్డు మీద కూర్చోవటమే. వారు రో డ్డు మీద కూర్చుంటే 307 అటెంప్ట్ టు మర్డర్ బుక్ చేశారు. మర్డర్ కేసు బుక్ చేయగలిగితే హోమ్ మంత్రిగారి పైన, ముఖ్యమంత్రి గారి పైన చేయాలి. కాని పాపం , గుమ్మడి నర్సయ్యగారి పైన, సుధాకర్ రెడ్డి గారి పైన బుక్ చేయడం అనేది దారుణమని అడుగుతున్నాను. దీని పైన ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. మా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డిగారి కంటిలో కి బుల్లెట్ పోయింది. ఒక ప్లాస్టిక్ బుల్లెట్ పోవటం వల్ల కంటి చూపు వస్తుందో లేదో నాకుతెలియదు . ఇన్ని రకాల దారుణాలకు కారణమైన వారిపై కేసులు బుక్ చేయాలి. రోడ్డు మీద కూర్చున్న నర్సయ్య గారి పైన, సుధాకర్ రెడ్డిగారిపైన 307, 302 కేసులు బుక్ చేస్తున్న పరిస్థితి. ఇంత దారుణమై న పరిస్థితి మరొక రాష్ట్ర ప్రభుత్వంలో ఎక్కడా జరగదని పూర్తిగా నమ్ముతున్నాను. దీని పైన అకౌంటబిలిటీ కావాలని కోరుతున్నాను. ఎవరు తప్పులు చేశారనేది తేల్చవలసిన అవసరం ఉంది. ఆ తేల్చే కార్యక్రమం మామూలుగా జరుగదు. జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయండి. ఒక సిటింగ్ హైకోర్టు జడ్జి చేతనే చేయించాలి. మా కళ్ల నీళ్లు తుడిచే విధంగా, రిటైర్ అయిన వాళ్లనో, మీ ఆస్థాన విధ్వాంసులనో, మీ మాటకు తలొగ్గే వాళ్లనో వేసి, నీరు కార్చే పద్ధతి చేయవద్దు. బై ఎ సిటింగ్ హైకోర్టు జడ్జిని మాత్రమే వేయాలి. ఎవరెవరు చనిపోయారో, వారికి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ తరపున ఉడుతాభక్తిగా లక్షరూపాయలు నిన్ననే ప్రకటించడం జరిగింది. అదే విధంగా ఇస్తున్నాము. అదే విధంగా ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి చనిపోయిన ప్రతి ఒక్కరికి కనీసం ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నాను. వందలాది మంది ఇంజ్యూర్డ్ అయి ఆసుపత్రులలో ఉన్నారు. వారిని చూసే దిక్కు లేదు. వారికి కనీసం రు.10వేలు కాని రు.20వేలు కాని అవసరాన్ని బట్టి ఇవ్వాలని కోరుతున్నాను. దీనికంతటికీ కారణమైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఆలోచన చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్‌ను కాపాడవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానిది అవునా, కాదా? ఈవెన్ అనాగరిక ప్రాంతాలలోకూడా, అడవులలో, ఆ ప్రాంతానికి సంబందించిన ప్రజలను కాపాడే కనీస బాధ్యత ఆ అనాగరిక సమాజంలో ఉన్న కోయ దొరలకు, కొండ దొరలకు ఉంది. వారు ప్రజలను కాపాడుతారు. ఆ కార్యక్రమం చేయడంలో పూర్తిగా ఘోరంగా విఫలం అయింది. అమాయకులను బలిగొన్నారు. మేము స్పీకర్‌తో మాట్లాడటానికి ఒక అవకాశం ఇవ్వాలని అడిగారు. అందులో ఒక కార్యకర్త ప్రకాశం పంతులుగారిని మార్గదర్శకంగా తీసుకొని, అతను రొమ్ము చూపించి నన్ను కాల్చండి అన్నాడు. అలనాడు ప్రకాశం పంతులుగారే, తన రొమ్ము చూపిస్తే బ్రిటిష్‌వాళ్లే కాల్చలేదు కదా అని ఆ అమాయక యువకుడు అలా అన్నాడు. అతనికి ఇరవై సంవత్సరాల వయస్సు కూడా ఉండదు. అతను చాలా పొరపాటు పడ్డాడు. మన పోలీసులు కదా, అని పొరపాటున రొమ్ము చూపిస్తే, ఆ రొమ్ముకు తుపాకి గురిపెట్టి కాల్చితే, గుండెలో నుండి రక్తం వచ్చి చనిపోయి, ముళ్లకంచె మీద పడి పోయాడు ఇది ఖూనీ కాదా? ఇది మర్డర్ కాదా?మర్డర్ ఆఫ్ థర్డ్ డిగ్రీ కాదా? దయచేసి అటువంటి పరిస్థితి రానివ్వకండి. ఇంతటి మహీయం జరిగిన తరువాత, ఇంతటి మారణకాండ జరిగిన తరువాత, ఇన్ని ప్రాణాలు బలిగొన్న తరువాత కూడా మీ రక్త దాహం తీరలేదా? వందలమంది ఆసుపత్రుల పాలయ్యారు. ఐదుమంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా మీరు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించండి. ఈ కోరిక మా తరపున కోరడం లేదు. ఎనిమిది కోట్ల రాష్ట్ర ప్రజల తరపున కోరుతున్నాము. వారందరూ చూస్తున్నారు. మీ మనస్సు మార్చుకోండి. మరల మరల అడుగుతున్నాము. ఇంత జరిగిన తరువాత రోల్‌బ్యాక్ చేస్తే ఆ ఘనత పూర్తిగా మీరే తీసుకోండి. మా ఉద్యమాల వల్ల, ఐదుమంది అమాయకుల ప్రాణాలు పోవటం వల్ల, వందల మంది ఆసుపత్రుల పాలౌడం వల్ల రోల్ బ్యాక్ జరిగిందనో మాట్లాడం . ఈ విధంగా చెబుతాము. పేపర్‌లో స్టేట్‌మెంట్ ఇస్తాము. అసెంబ్లీలో చెబుతాము. ఆ ఘనకీర్తి మీకు వచ్చేట్టుగా చేస్తాము. ప్రజల తరపున, ప్రజల కోసమై ఎన్నుకోబడిన ప్రభుత్వం అని మీరే చెప్పుకుంటారు. ఆ కార్యక్రమాన్ని పూర్తిగా చేయమని సవినయంగా మనవి చేస్తూ,, చేతులెత్తి రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు ఒక వైపు సంతోషంగా ఉంది. మరొక వైపు బాధగా ఉంది. పదిరోజులు కాంగ్రెసు వారు , కమ్యూనిస్టు వారు నిరశన దీక్ష చేస్తూ, అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా ఇక్కడ మాట్లాడుకోవడం అనీజీగా ఉండేది. అనేక రోజుల నుంచి సభ సక్రమంగా జరగాలని అభిప్రాయం ఉండేది.

ఉ. 11.00.

ఈరోజు నిరాహారదీక్షను విరమించి, అసెంబ్లీకి వచ్చి, చర్చించుకోవడానికి అవకాశం కల్పించినందుకు నాకు నిజంగా సంతోషం గా వుంది . ఇంకోవైపు, నిన్న జరిగిన ఇన్‌సిడెంట్సు, హైదరాబాదు నగరంలో జరిగిన లాఠీఛార్జి, భాష్పవాయువు, ఫైరింగు, ఫైరింగులో చనిపోవడం తో ఇది ఎంతో బాధాకరంగా వుందిని మనవి చేస్తున్నాను . ఉధ్యమాలు చేస్తున్నాము మనము . ఒఇంతకు ముందు ఈ అసెంబ్లిలో, బయట కూడా చెప్పడం జరిగింది . కొంతమంది అన్‌సోషల్ ఎలిమెంట్సు ఉధ్యమంలోకి వస్తున్నారు – దానివల్ల ప్రాబ్లమ్స్ అరైజ్ అవుతాయని , అన్‌సోషల్ ఎలిమెంట్సు రాకుండా చూడాలని – వారు రావడం వల్ల ఉధ్యమం యొక్క ఉద్దేశ్యాలు నీరు కారిపోతాయని, ప్రక్కదారి పడతాయని ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది . అన్‌సోషల్ ఎలిమెంట్సు రాకుండా చూడడంలో ఆ రాజకీయ పార్టీలు అరికట్టలేకపోయాయని మాత్రం నేను చెప్పగలుగుతాను . సమస్యలు వచ్చినప్పుడు ఉధ్యమకారులు చేస్తున్నటువంటి ప్రదర్శన, బహిరంగ సభ, ఊరేగింపులు వీటిని టాకిలి చేయడంలో, వీటిని అరికట్టడంలో , అడ్డుకోవడంలో పోలీసు వారు ఎంతో సంయమనంతో వ్యవహరించవలసిన అవసరం వుందని ఇంతకు ముందు కూడా చెప్పాము . ఇది ఇ మొదటి సారి కాదు – ఇంతకుముందు విద్యార్థులు, ఎబివిపి స్టూడెంట్సు ర్యాలిలు తీసినపుడు , అంగన్‌వాడీ టీచర్సు ర్యాలి తీసినప్పుడు మాల మహానాడు ఉధ్యమం చేసునపుడు , మాదిగ దండోరా చేసినపుడు, అనేకసార్లు పోలీసులు ఇదేరకమైన లాఠీఛార్జి , భాష్పవాయువు, ఫైరింగు చేశారు . వీటిని ఇంతకు ముందు కూడా మేము ఖండించాము . కాబట్టి పోలీసులయొక్క చర్యలు చూస్తే, వారు ఎంతో సంయమనం తో వ్యవహరించవలసిన అవసరం వుంది అందుకని ఇటువంటి కార్యక్రమాలు అరికట్టడంలో, అడ్డుకోవడంలో వారికి అవసరం అయితే, అ ంటె, పోలీసులకు ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .ఇంతకు ముందు సభ్యులు మాట్లాడుతూ చెప్పారు . ఫైరింగు కంటె ముందు రబ్బరు బులెట్స్ వాడాలని చాలా సార్లు డిస్కషన్స్‌కు వచ్చింది . ఈనాడు వాటిని వాడారో లేదో తెలియదు . ఒక సందర్భంలో వాడారని, వాడితే చనిపోయారని చెప్పారు రెండవ వైపు నుంచి . కాబట్టి, దాని విషయంలో అందరం కూడా అలోచించవలసిన అవసరం వుంది . ఈ ఘర్షణలుకు దారి తీయకురా, ఈరకమైన పరిస్థితులు రాకుండా అందరం బాధ్యత వహించవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ముఖ్యంగా, ఒక సమస్య నుండి, ఇంకో సమస్యకు పోకూడదు . ఇష్యూను

జాగ్రత్తగా టాకిల్ చేయకపోతే, మేన్ ఇష్యూ ప్రక్కకు పోయే అవకాశం వుంది – శాంతిభద్రతలకు సమస్యగా తయారవుతుంది . నిన్న ఫైరింగు జరిగింది .ఈరోజు మళ్లి బంద్‌కు పిలుపునిచ్చాము . ఒక బంద్ జరిగిన తరువాత మళ్లీ ఊరేగింపులు తీసుకురావడంతో , ఆందోళనలు చేస్తామని, దాని ద్వారా మళ్లీ అక్కడ హింస రేగే ప్రాబ్లమ్ వుంది . కాబట్టి , మేన్ ఇష్యూ ప్రక్కకు పోయే పరిస్థితి వుంది . శాంతిభద్రతల ఇష్యూగా మారుతుంది . అది ఈ ఉధ్యమం చేసే వారికి నష్టమని చెప్పి నేను భావిస్తున్నాను . ఒకసారి ఏమనిపిస్తుందంటె, ఇది అంతాకూడా రాజకీయనాయకులు, రాజకీయపార్టీలు కావాలని ఒక పద్ధతి ప్రకారం ఒక వైపు తీసుకెళ్తున్నారని, ఒకవైపు అనిపిస్తు న్నది . ఇంకోవైపు ప్రభుత్వంలో వున్నవారు, ఉధ్యమాన్ని ప్రక్కదారి పట్టించడానికి దీని శాంతిభద్రతలవైపు తీసుకెళ్లడానికి ఇంకో వైపు తీసుకెళ్తున్నారు అని నా అనుమానం . ఇది వారి , వారి మనస్సులో వుంటె, రెండు కూడా కరెక్టు కాదని , వాస్తవమైంది కాదని, ఆరకంగా ఆలోచన మంచిది కాదని నేను భావిస్తున్నాను . ఈ సమస్య ఏది అయితే వుందో, ఒక ప్రక్కకు పోయింది . కాబట్టి, ఈ ఇష్యూను ప్రక్కదారి పట్టించకుండా , బేసిక్‌గా చూడాలి . లేనిచో మళ్లీ శాంతిభద్రతలు, ఇటువంటి ఇష్యూస్ అరైజ్ అవుతాయి . మేము మపార్టీ తరపున ఈ ప్రభుత్వానికి , ప్రతిపక్షానికి మనవిచేస్తున్నాము . ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య వున్న స్టేల్‌మేట్‌ను తొలగించడానికి, సొల్యూషన్ తీసుకురావడానికి, నార్మలైజేషన్ తీసుకురావాలని అక్కడ వుండే, ఎంఎల్ఏలను, ఎవరు అయితే హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారో, వారి దగ్గరికి పోవడం జరిగింది . ప్రజల టెన్షన్‌ను తగ్గించాలనే అభిప్రాయంతో, మా రాష్ట్ర అధ్యక్షులు

ఇచ్చినటువంటి ఆదేశాల మేరకు, ఇద్దరి మధ్య రాజీమార్గం తీసుకురావాలని, దాని వల్ల సమస్య సాల్వు అవుతుందనే దృష్టితో మేము మాపార్టీ తరపున ప్రయత్నం చేశాము . దానిని దృష్టిలో పెట్టుకుని, ముందు ఉద్యమం చేస్తున్నవారి దగ్గరికి వెళ్లి మాట్లాడాము . మీరు ఈరకంగా ఎన్ని రోజులు చేస్తారు – ఈ రకమైన స్టేట్‌మేట్ పోవాలి అని మానాయకులు, మా ఎంఎల్‌ఏలు కాంగ్రెసు వారితో , కమ్యూనిస్టు వారితో మాట్లాడారు . మేము అయితే, 'రోల్ బ్యాక్ ' , సస్పెండు అంటున్నాము . ఇది కాకుండా ఏరకంగా కిందికి పోతామని చెప్పినప్పుడు, సజెషన్స్ మీరే ఇవ్వండని అన్నారు . ఆల్టర్‌నేటివ్ చెప్పండన్నారు . ఎవరికి వారు దిగినట్లు అనిపించక రకరకాలుగా ముందుకు పోవాలని అనుకున్నారు . వారితో డిస్కషన్ చేసినపుడు – ఏది అయితే సబ్ కమిటి వేశారో, అది ఇచ్చిన నిర్ణయం –రిపోర్టు ను కూడా వారు తు .చ . తప్పకుండా, పాటించాలని లేదు అంటున్నారు – ప్రభుత్వం కనుక దానిని తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇస్తే, బాగుంటుందని, ఒక సజెషన్ వచ్చింది .

ఛైర్మన్ :– హౌసు కమిటి గురించా .....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అవును, హౌసు కమిటి గురించి అన్నారు . పే చేసే బిల్సు, వాటి విషయంలో స్టాప్ చేయాలని, ఇచ్చిన రిపోర్టును రెట్రాస్పెక్టివ్‌గా అమలు చేయడానికి ఒప్పుకున్నట్లయితే, ఆరకంగా ప్రాబ్లమ్ సాల్వు అవుతుందని, ఈ విధంగా చర్చల్లో వచ్చిందని , వీటిని తీసుకెళ్లి ప్రభుత్వం ముందు పెట్టాము . ప్రభుత్వం దగ్గర వారి దగ్గర సానుకూలంగా వచ్చింది . ఆ తరువాత ఏమైందో తెలియదు కాని, బిజెపి మధ్యలో ఎందుకు? డైరెక్టుగా పిలువాలని, ఇష్యూ మీ ఏక్సెప్టు అయితే, చేస్తామిని, రెండు పార్టీలు పట్టింపులకు పోయి, ఆ యొక్క రాజీ మర్గాన్ని ఒప్పుకోకుండా వుంటె, వదిలిపెట్టడడం వల్ల ఈరోజు ఈరకమైన పరిస్థితి వచ్చింది .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు:– మీరు అసత్యాలు చెప్పడం మంచిది కాదు . ఇక్కడ కొంచెం ఫేర్‌గా వుంటారని అనుకుంటున్నాను .....

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి:– నేను చెప్పింది అసత్యాలు అయితే సవరించుకుంటాను ...

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు :– హైదరాబాదు నగరంలో ఏమి జరిగిందో శ్రీ ధర్మారావుగారు చెప్పాలి . అసత్యాలు చెప్పడం వాస్తవం కాదు .
ఉ.11.10

ఇది ఒక అలవాటు అయిపోయింది. ఏదైనా తెలుగు దేశం పార్టీ వారిని సపోర్టు చేస్తే మిత్రపక్షంగా సపోర్టు చేసారని అనుకుంటారని మీరు అటూ, ఇటూ మాట్లాడుతూ వస్తున్నారు. అదే జరుగుతోంది. కాబట్టి వాస్తవాలు కూడా చెప్పే పరిస్థితిలో లేకుండా పోతున్నారు. ఆరోజు మీరు లేరు. హరిబాబు గారు చాలా స్పష్టంగా అన్నారు. మీరు పోయిన దానికి మిమ్మల్నే తిట్టి పంపించే పరిస్థితికి వచ్చారు. మీ మధ్యవర్తిత్వం అవసరం లేదు, మీరు మధ్యలో అవసరం లేదు. మేము నేరుగా మాట్లాడుకుంటామని చెప్పే పరిస్థితికి వస్తే – అక్కడ నుంచి వరదలు వచ్చాయి. స్టేట్‌మెంట్ వచ్చింది.

శ్రీ డి. నాగేందర్:– పాయింటాఫ్ క్లారిఫికేషన్ సర్ . –– నేను తలచుకుంటే మీ అందరికీ పట్టీలు కట్టిస్తాను

(అంతరాయం)

(పాలకపక్ష సభ్యుల నుంచి మాకు వారు పట్టీలు కట్టించడం ఏమిటి సార్? వారేమి మాట్లాడుతున్నారు? )

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్ః- ముఖ్యమంత్రిగారు చెప్పింది కరక్టు కాదు. మేము క్యాంపులో ఉన్న సందర్భంలో బి.జె.పి వారు --

చైర్మన్:- నాగేందర్ గారూ, నేను తలచుకుంటేఏమైనా చేస్తాను అన్నారు. ప్లీజ్ విత్‌డ్రా చేసుకోండి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ డి. నాగేందర్:- నేను పొరపాటు మాట్లాడితే విత్‌డ్రా చేసుకుంటాను సార్.

(టి,డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

చైర్మన్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఏదైతే చెప్పారో అది కరక్టు కాదు. ఎందుకంటే సభను తప్పుదోవను పట్టించే విధంగా మాట్లాడారు. హరిబాబు గారిని తిట్టి పంపించారు అనడం, ఆ విధంగా వారు మాట్లాడడం. .

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, తమరు గౌరవ సభ్యులు నాగేందర్ గారికి అవకాశం ఇచ్చారు. నాగేందర్ గారు మాట్లాడడానికి ప్రారంభిస్తూనే నేను తలచుకుంటే మీ అందరికీ కూడా పట్టీలు కట్టిస్తాను అని మాట్లాడారు. అదే విధంగా అక్కడ కూర్చుని వెనుక ఉన్న సభ్యులనందరినీ కూడా మీరు బయటకు రండి మీ అంతు చూస్తాను అంటున్నారు. పెద్దలు రాజశేఖర రెడ్డి గారు మేము గాంధీ వారసులం, మేము గాంధేయవాదులం, గాంధేయ పద్ధతిలోనే మేము ఉద్యమాలను చేస్తున్నాము అని అనేక రకమైన నీతులు చాలా చక్కగా చెప్పారు. వారి సభ్యులు మాట్లాడుతున్న తీరు, ప్రవర్తిస్తున్న తీరు, మమ్ములను బెదిరిస్తున్న తీరు – అధ్యక్షా, మీరు మా రక్షణకు రావలసినదిగా కోరుతున్నాను. వారు అన్నారా, లేదా? వారినే చెప్పమనండి. వారి నిజ స్వరూపం, వారి ప్రవర్తన, వారి గుండాయిజం, వారి రౌడీయిజం ఈ రకంగా బయటకు వస్తున్నది. దయచేసి మీరు మాకు రక్షణకల్పించాలి.సభ్యునిసభకుక్షమాపణచెప్పవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

చైర్మన్:- నాగేందర్ గారూ, మిరు నేను తలచుకుంటే ఏమైనా చేయగలను అన్నారు.
శ్రీ డి. నాగేందర్:- నాకు మైకు ఇస్తే నేను జవాబు చెబుతాను.
పాలకపక్ష సభ్యులుః- మాకు అందరికీ పట్టీలు కట్టిస్తాను అన్నారు సార్.

(అంతరాయం)
చైర్మన్:- నాగేందర్ గారూ, మిరు నేను తలచుకుంటే ఏమైనా చేయగలను అన్నారు.
శ్రీ డి. నాగేందర్:- నాకు మైకు ఇస్తే నేను జవాబు చెబుతాను.

పాలకపక్ష సభ్యులుః- మాకు అందరికీ పట్టీలు కట్టిస్తాను అన్నారు సార్.

చైర్మన్:- నాగేందర్ గారూ, మీరు నేను తలచుకుంటే ఏమైనా చేయగలను అన్నారు.
శ్రీ డి. నాగేందర్:- నాకు మైకు ఇస్తే నేను జవాబు చెబుతాను.
పాలకపక్ష సభ్యులుః- మాకు అందరికీ పట్టీలు కట్టిస్తాను అన్నారు సార్.

శ్రీ డి. నాగేందర్:- నాకు మైకు ఇస్తే నేను జవాబు చెబుతాను.
పాలకపక్ష సభ్యులుః- మాకు అందరికీ పట్టీలు కట్టిస్తాను అన్నారు సార్.

పాలకపక్ష సభ్యులుః- మాకు అందరికీ పట్టీలు కట్టిస్తాను అన్నారు సార్.

(అంతరాయం)

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రి శ్రీహరి గారు నాగేందర్ గారు ఏదో అన్నారు అన్న విషయం చెప్పారు. ఆయన అన్నారో, లేదో ఆయనను చెప్పనివ్వండి. ఆయనను చెప్పనివ్వకుండా మేము గొడవలు చేస్తాము అంటే ఇది ఏమి పద్ధతి? మంత్రి గారు మాట్లాడుతూ నాగేందర్ ఈ విధంగా అన్నారు అని అన్నారు కదా? వారు ఆ విధంగా అన్నారో లేదో నాగేందర్ నే జవాబు చెప్పనివ్వండి. మీరేమో అనని మాటలను అన్నట్లుగా చెబుతున్నారు. మళ్లీ మీరే మాట్లాడతారు. ఇది చాలా అన్యాయం.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:- సార్ మేము గౌరవ సభ్యుల యొక్క విజ్ఞతకే వదిలిపెడుతున్నాము. ఆయన పరి పక్వతకే వదిలిపెడుతున్నాము. ఆత్మసాక్షిగా వారిని చెప్పమనండి. ఆయన అన్నారా, లేదా?

శ్రీ డి. నాగేందర్:- నేను అన్నటువంటి మాటను నేను పొరపాటుగా మాట్లాడాను. విత్‌డ్రా చేసుకుంటున్నాను.

చైర్మన్:- ఇట్సాల్ రైట్.

శ్రీ డి. నాగేందర్:- నేను అనడానికి కారణం ఏమిటో కూడా తెలుసుకోవాలి కదా?

CHAIRMAN: No, I don't want to know about it.

శ్రీ డి. నాగేందర్:- వెనుక నుంచి సభ్యులు ఇంకా పట్టీలు కట్టించాలా అన్నారు. దానికి నేను సమాధానం చెప్పాను. సర్ – మంత్రి గారు చాలా చక్కగా చెప్పారు. హేట్సాఫ్ టు హిమ్. ఒక బాధ్యత గల మంత్రిగా వారు పోడియం పైకి కొట్టడానికి వచ్చారు. అది వారి విజ్ఞతకు వదిలి వేస్తున్నారు? బాధ్యత గల .....

CHAIRMAN: That is not the point for discussion now.

శ్రీ డి. నాగేందర్:- బాధ్యత గల మంత్రి గారు మిమ్ములను మా రెస్క్యూకి రానాలని చెప్పారు.

(అంతరాయం)

సర్ వినండి సర్.. మీరు కూడా మా రెస్క్యూకి రావలసిన అవసరం ఎంతైన ఉంది. మంత్రి గారు పోడియం పైకి వచ్చారు సర్ కొట్టడానికి - ఇంతకు ముందు . కావాలంటే వీడియో కేసెట్స్ ఉన్నాయి. చూడండి.

(అంతరాయం)

చైర్మన్:- ఇంద్రసేనా రెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ డి. నాగేందర్:- నా క్లారిఫికేషన్ కానివ్వండి సార్..

చైర్మన్:- నో క్లారిఫికేషన్. ఇప్పటికే 10 నిముషాలు లూజ్ చేసుకున్నాము.

శ్రీ డి. నాగేందర్:- ముఖ్యమంత్రి గారు చెప్పిన దానికి నేను క్లారిఫికేషన్ ఇవ్వాలి. ఇవ్వనివ్వండి సార్..

శ్రీ పి. అశోక గజపతి రాజు:- పాయింటాఫ్ ఆర్డర్ సర్.

చైర్మన్:- మీ పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటి?

శ్రీ డి. నాగేందర్:- నన్ను కంప్లీట్ చెయ్యనివ్వండి.

(అంతరాయం)

CHAIRMAN: He is on a point of order.

( INTERRUPTIONS FROM OPPOSITION MEMBERS )

Whenever a point of order is raised then the Member concerned should be given an opportunity.

DR.P.SHANKAR RAO: What is his point of order? Let him quote the rule.

చైర్మన్:- పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో చెబితే కాని తెలియదు. వారిని చెప్పనివ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, మీరేమో గౌరవ మంత్రి శ్రీహరి గారికి ఆయన మాట్లాడింది పూర్తి చేయడానికి అవకాశం ఇస్తున్నారు. అదే అవకాశం మాకు ఎందుకు ఇవ్వరు? వారికో చట్టం, మాకో చట్టమూనా? వారికి మైకు ఇస్తారు. మాకు మైకు ఇవ్వరా? కావాలంటే నాగేందర్ గారు మాట్లాడిన తరువాత మైక్ కట్ చేయమనండి. వారు చెప్పినప్పుడు మైకు

ఇస్తారు. ఎప్పుడంటే అప్పుడు మాకు మైక్ కట్ చేస్తారు. ఈ హౌస్‌లో పెద్ద ప్రాబ్లమ్ ఒకటి ఉంది అధ్యక్షా. అది మీరు గమనించాలి. మంత్రులు ఎప్పుడు లేచినా, మీరు చెప్పక ముందే మైకులు వారికి వస్తున్నాయి. మా సభ్యులు మాట్లాడక ముందే మైకులు కట్ అవుతున్నాయి. మాకు ఒక న్యాయం. వారికి ఒక న్యాయమూనా? ఇది తగునా? ప్లీజ్ వారు చెప్పేది పూర్తి కానివ్వండి. పూర్తి అయిన తరువాత వారిని చెప్పమనండి. పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పమనండి. మాకు అభ్యంతరం లేదు. మీరు శ్రీహరి గారికి ఒకసారి పర్మిషన్ ఇచ్చారు. చెప్పిన తరువాత రెండవ సారి కూడా పర్మిషన్ ఇచ్చారు. అందులో సగం అయినా మాకు అవకాశం ఇవ్వండి. వారికి ఒక న్యాయం, మాకు ఒక న్యాయం ఉండకూడదు.

చైర్మన్:- అటువైపు కూడా ఇస్తాను. నాగేందర్ గారికి ఇస్తాను. హి ఈజ్ ఆన్ పాయింటాఫ్ ఆర్డర్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మొదలే పాయింటాఫ్ ఆర్డర్ ఏమి ఉంటుంది?

చైర్మన్:- మీరెలా చెబుతారు పాయింటాఫ్ ఆర్డర్ లేదూ అని?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- మినిస్టరు గారు మాట్లాడినప్పుడు పాయింటాఫ్ ఆర్డర్ రాదు.

CHAIRMAN: You are making unnecessary allegation.

డా.వై.ఎస్. రాజశఖర రెడ్డి:- ఇది చాలా అన్యాయం. ఈ హౌస్‌లో మా హక్కులను ప్రొటెక్ట్ చేయడం లేదు. మా గొంతులు నొక్కేస్తున్నారు. వారికి ఒక న్యాయం, మాకు ఒక న్యాయం ఉండడం సబబా? ధర్మమా? ధర్మ సమ్మతమా? దయచేసి చెప్పండి. నాగేందర్ విత్‌డ్రా చేసుకున్న తరువాత పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటి? అది చాలా తప్పు. దయచేసి వారికి ఇచ్చిన అవకాశంలో సగం అయినా మాకు ఇవ్వండి. వారికి ఒక న్యాయం, మాకు ఒక న్యాయం, ఇది ఎక్కడా ఉండదు.

ఉ.11.20

చైర్మన్:- మీరు పాయింటాఫ్ ఆర్డర్ కూడా ఎలౌ చేయకపోతే ఎలా? నేను పాయింటాఫ్ ఆర్డర్ ఎలౌ చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఏమి పాయింటాఫ్ ఆర్డర్ అండి? వారు లేచారు. మీరు ఎలౌ చేశారు. మేము మాట్లాడితే పాయింటాఫ్ ఆర్డర్ అంటారు. శ్రీహరి గారు మాట్లాడినప్పుడు పాయింటాఫ్ ఆర్డర్ ఎందుకు చెప్పరు?

చైర్మన్:- మీరు ఎప్పుడు అడిగినా మీకు అవకాశం ఇచ్చాను. నాగేందర్ గారు క్లారిఫికేన్ అన్నారు. ఇచ్చాను. నాగేందర్ గారు పాయింటాఫ్ ఆర్డర్ అడగలేదు. You are making unnecessary allegation. I am allowing the point of order. {addressing Sri P.Ashok Gajapathi Raju} What is your point of order?

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am on a point of order. Sir, the point of order is always raised for the interpretation of the rules and business of the House. This is under rule...

( INTERRUPTIONS )

SRI N.NARASIMHAIAH: Let him quote the rule.

CHAIRMAN: The Members will definitely get opportunity whenever they raise a point of order.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఈ హౌస్‌లో చాలా అన్యాయం జరుగుతున్నది. మీకు తెలిసో, తెలియకో జరుగుతున్నది. మీరు తెలిసి చేస్తున్నారు అనడం లేదు. ఈ హౌస్‌లో మైకుల విషయంలో చాలా అన్యాయం జరుగుతున్నది. మంత్రులు లేవక ముందే వారికి మైకులు ఇస్తారు. మేము లేచి పాయింటాఫ్ ఆర్డర్ చెప్పడానికి కూడా మాకు ఏ మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. We are registering strong protest. Please take note of it. సరే మినిస్టరు గారు మాట్లాడిన తరువాత నాగేందర్ గారికి అవకాశం ఇవ్వండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I want to quote Rule 302 read with Rule 281. Kindly read the intention of the Rule 281. The Hon'ble Member made an allegation against the Hon'ble Minister that he had walked into the well of the House and the Hon'ble Min ister is not given an opportunity to explain himself. Even allegation can be made, provided a notice is given to you and through you to the Member concerned. Here, the Member under Rule 281 is not only put to disadvantage but the Leader of the Opposition is casting reflections on the Chair. And casting reflections on the Chair is violation of Rule 148. It is not that he did not know it. The idea is not to throw this House into pandemonium but the idea is to seek clarification. This is my point of order, this is my request to the Chair, and this is my request to the Leader of the Opposition and to all the Members.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, చూడండి ఎంత హాలోగా ఉందో ఆర్గ్యుమెంట్. ఇప్పుడు నాగేందర్ గారు మాట్లాడుతూ శ్రీహరి గారు త్రెటనింగ్‌గా పోడియం వద్దకు వచ్చారు. ఒక మంత్రిగా ఉండి ఇలా చేయడం తగునా అని మాట్లాడుతుంటే ఆయన మాట్లాడిన తరువాత కడియం శ్రీహరి గారు నాగేందర్ గారు నా పేరు తెచ్చారు, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండీ అని రూల్ 281 కోట్ చేస్తూ ఆయన అడిగితే ఇవ్వండి. ఆయన అడగకుండానే, నాగేందర్ పూర్తి చేయకుండానే వారు పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేయడం ఎంత న్యాయం? ఈజ్ ఇట్ ఎ పాయింటాఫ్ ఆర్డర్ సర్? ఇది మీకు న్యాయంగా ఉందా? ఆయనను పూర్తి చేయనివ్వండి. మా గొంతులు నొక్కే ప్రయత్నం మీరైనా ఆపండి.

CHAIRMAN: Please don't complain. I am giving you as many opportunities as you sought.

What the Hon'ble Minister sought is definitely a point of order.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఆయన చెప్పేది పూర్తికానివ్వండి. శ్రీహరి గారి గురించి వారు ఏదైతే చెబుతున్నారో దానిని పూర్తి కానివ్వండి.

CHAIRMAN: Now, Mr.Nagender will get opportunity to speak.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- గౌరవ సభ్యులు నాగేందర్ చెప్పిన విషయం పూర్తి చేసిన తరువాత శ్రీహరి గారు తాను ఆ విధంగా పోడియం దగ్గరకు నేను రాలేదు, నేను అసలే త్రెటెనింగ్ చేయలేదు, నేను వెల్ లోకి రాలేదు అని చెప్పమనండి. కావాలంటే వారికి అవకాశం ఇవ్వండి. కెమెరాస్ చూశాయా, లేదా, మనం అందరం చూశామా లేదా, దేశానికి తెలుసు. ప్రజలకు తెలుసు. కానీ నాగేందర్ గారు చెబుతున్న విషయం పూర్తి కానివ్వండి. ఆయన గారు అడగకుండానే అవకాశం ఇచ్చారు. గౌరవనీయులు, మహరాజులు మన అశోక్‌గజపతి రాజు గారు చెప్పడం చాలా అన్యాయం.

ఛైర్మన్:– ఇటీజ్ నాట్ ది సబ్జెక్ట్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:– ఆయన గారు చెప్పడం పూర్తి అయిన తరువాత మా పార్టీ తరఫున ఈ మధ్యవర్తిత్వం విషయంలో చెప్పాలి. ఇంద్రసేనా రెడ్డి గారు మాట్లాడిన తరువాత నేను మాట్లాడతాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, I have a submission to you.

శ్రీ డి. నాగేందర్:– క్లారిఫికేషన్ సార్.

ఛైర్మన్:– నాగేందర్ గారూ వాటీజ్ యువర్ పాయింటాఫ్ క్లారిఫికేషన్?

శ్రీ డి. నాగేందర్:– స్పీకర్ సర్. ఈ అధికారాన్ని సభలో ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో బయట కూడా అదే విధంగా దుర్వినియోగం చేస్తున్నారు. దే ఆర్ మిస్‌యూజింగ్ దైర్ పవర్. అధికార దుర్వినియోగం అని దీనినే అంటారు.

(అంతరాయం)

నేను చెప్పేది ఒక్కటే సార్. ముఖ్యమంత్రి గారు చేసిన వ్యాఖ్యలపైన నేను మిమ్ములను క్లారిఫికేషన్ అడగడానికి లేచాను. బి.జె.పి సభ్యులు మా వద్దకు రావడం జరిగింది. మాతో మాట్లాడారు. మీ ఆరోగ్యం క్షీణించి పోతున్నదీ, మీరు ఆలోచించండి అని మా లీడర్ గారితో మాట్లాడి వెళ్లారు. మేము అప్పుడే చెప్పాము. మాకు ఏమీ కండిషన్స్ లేవు అని చెప్పాము. మా నాయకుడు చాలా లిబరల్‌గా మాట్లాడి పంపించారు. మళ్లీ వాళ్లు వచ్చారు. ముఖ్యమంత్రి గారు చాలా ఇదిగా ఉన్నారు. మేము చాలా ప్రయత్నం చేశాము. కానీ ఆయన మనసు కఠినంగా ఉందని చెప్పారు. అయితే ముఖ్యమంత్రి గారు చెప్పేది ఏమంటే మా దగ్గరకు వచ్చిన వారిని తిట్టి పంపించే పరిస్థితికి కాంగ్రెస్ వారు వచ్చారు అన్నారు. ఆ సభ్యులు ఇక్కడే ఉన్నారు. వారితో మేము ఏమి మాట్లాడామో చెప్పమనండి. మేము వారితో ఏ మాత్రం మిస్ బిహేవ్ చేసినా, తప్పుగా మాట్లాడాము అని చెప్పినా వారిని చెప్పమనండి. మేము ఏ పనిష్మెంట్ ఇచ్చినా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. ముఖ్యమంత్రి గారు అంత పెద్ద స్థాయిలో ఉండి ఈ సభను, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడ వద్దని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– నేను పాయింటాఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తే దాని పైన రాజశేఖర రెడ్డి గారు అంత వ్యంగ్యంగా మాట్లాడారు. సబబా, తగునా అన్నారు. ఐ have even quoted the rules i.e., Rule 302 read with Rule 281.

SRI N.NARASIMHAIAH: It applies to all.

SRI P.ASHOK GAJAPATHI RAJU: It applies to all, especially to you, sir. The point of order raised should concern about the business of the House at the moment. It has to be raised at the moment but can not be referred to what happened a couple of hours back. It relates to the rules, it relates to the Constitution, it relates to the practices.
First of all....

(INTERRUPTIONS)

I was born in free India in the year 1951 with full citizens' rights. Such words coming from the Leader of the Opposition is a disgrace.

డా. ఎస్. విజయరామా రావు:– ఇది భారత దేశం చేసుకున్న పాపం.

శ్రీ పి, అశోకగజపతి రాజు:– ఏమిటీ ఈ వ్యంగ్యం అండి.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:– మహరాజులు అంటే మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. అశోక్ అంటాను. ఫైన్?

శ్రీ పి. అశోక గజపతి రాజు:– ఫైన్.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:– ఇంకొకటి కుడా ఈ మధ్యవర్తిత్వం గురించి ఇంతకు ముందు డిస్కషన్‌కి వచ్చింది. మేమైతే మా దగ్గరకు వచ్చిన వారిని చాలా సుహృద్భావమైన వాతావరణంలో పంపించాము. జెన్యుయన్‌గా వారు కన్సెంట్ ఎక్స్‌ప్రెస్ చేశారు. ఈ విధమైన పరిస్థితిలో ప్రజాస్వామ్యం ముందుకు పోకూడదు అన్నారు. వారి సభ్యులు అందరూ కూడా దాదాపు అదేవిధమైన కన్సెంట్ ఎక్స్‌ప్రెస్ చేశారు.

ఉ. 11–30

వారి పార్టీ అధ్యక్షులు చిలకంగారు అక్కడి నుంచే ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ రోజు ఉదయం పేపర్లో కూడా వచ్చింది. వారిలో ఏ ఒక్కరిని కూడా తప్పుగా మాట్లాడలేదు. వాళ్లు రెండవసారి వచ్చినప్పుడు కూడా ఒక్కటే చెప్పారు. 'As a goodwill gesture we are coming to you.' We said, 'Most welcome.' వాళ్లు చెప్పినది ఏమిటంటే గవర్నమెంటు ఒక మీటింగు పాయింట్‌ను ఏర్పాటు చేస్తుంది. మీరు మాట్లాడుకోండి. మమ్ములను వుండమంటే వుంటాము, లేదంటే లేదు. మీరైతే మాట్లాడుకుని సమస్యను సాల్వ్ చేసుకునే ప్రయత్నం చేయమని అన్నారు. వారు పిలిస్తే పోవడానికి మాకెలాంటి అభ్యంతరం లేదని చెప్పాము. మేము రావాలనుకుంటే ప్రభుత్వం తరపునుంచి మాకు ఇన్విటేషన్ ఎక్స్‌టెండ్ కావాలి.ప్రభుత్వం నుంచి ఇన్విటేషన్ ఎక్స్‌టెండ్ చేయించండి. తప్పనిసరిగా ప్రభుత్వం దగ్గరకు పోతాము. మాట్లడుతాము. మాకు ఎలాంటి బేషజాలు, ప్రిస్టేజీలు లేవు. అందులో ఇంత గొప్ప, పెద్ద సమస్య. చాల రోజుల నుంచి అడుగుతూ వున్నాము. చర్చకు అవకాశం ఇవ్వండి. మాట్లాడండి. ఏదో ఒక విధంగా సొల్యూషనుకు రావాలి . అలా గాకుండా మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అనే విధంగా మాట్లాడుతున్నాము తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా చెబుతున్నాము. పిలవండి, మాట్లాడండి. మాకు ఏ విధమైన బేషజాలు, ప్రిస్టేజీలు లేవు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రాజశేఖరరెడ్డిగారు గాంధేయవాదాన్ని గురించి చెబుతున్నారు. నిజమైన గాంధేయవారసులని, అహింసా విధానం తప్ప ఇంకో విధానం లేదని పదే, పదే చెబుతున్నారు. నేను ఈ రోజు రాష్ట్రంలో జరిగిన బందు విషయాలు మరొకసారి చెప్పి ఏ విధంగా హింసను ప్రోత్సహిస్తున్నారు, ఏ విధంగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారనేది ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేయాలని అనుకుంటున్నాను. విజయవాడ సిటీలో ఒక ఆర్.టి.సి బస్సును డ్యామేజ్ చేశారు. అదేవిధంగా, గుంటూరు జిల్లాలోని రేపల్లె రైల్వేస్టేషనులో ఒక అర్ధగంటపాటు రైలును ఆపారు. ఉప్పల్‌లో ఒక ఆర్.టిసి బస్సును, అమరచింతలలో ఒక ఆర్.టి. సి బస్సును, మహబూబాబాద్‌లో 2 ఆర్.టి.సి బస్సులను ,హైదరాబాదులో 2 ఆర్.టి.సి. బస్సులను డ్యామేజ్ చేశారు. అదేమాదిరిగా అనంతపురంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ నూర్ అహమ్మద్ మరియు జిల్లా జాయింట్ సెక్రటరీ కాంగ్రెసు అభ్యర్థి, ఎర్రి స్వామిరెడ్డి , నారాయణరెడ్డిగారి స్వంత తమ్ముడు వంద మందితో వెళ్లి కమలా నగర్‌లోని అగ్రికల్చర్ రీసర్చ్ స్టేషనులోని ఆఫీసు ఫర్నిచర్, గ్లాస్ ప్యానల్స్‌ను, ఒక బస్సును, ఒక జీపును పూర్తిగా ధ్వంసం చేశారు. హైదరాబాదు సిటీలో బంద్ పిలుపు యిచ్చారు. వరదలు వున్న చోట బంద్‌లేదని చెప్పారుకానీ, వరదలు వున్న దగ్గర కూడా

హైదరాబాదులో 2 ఆర్.టి.సి బస్సులను డ్యామేజ్ చేశారు. నిన్న డ్యామేజ్ చేసిన 60 బస్సులు కాకుండా ఈరోజు 7 బస్సులను కూడా డ్యామేజ్ చేశారు. ఇదే వారు చెప్పిన నిజమైన గాంధేయవాది అయితే, అహింసా వాది అయితే, ఇదే వారుచేసిన యాజిటేషన్ అయితే ఇంకా ఎన్ని చేయవలయునో అన్నీ చేయండి. ఎన్ని బస్సులు తగులబెడతారో,ఎన్ని ప్రభుత్వ ఆస్తులను లూఠీ చేస్తారో, ఏమైనా హింసా విధానం చేస్తారో అవన్నీ చేయడానికి ముందుకు పోతున్నారు. ఈ రోజు వారికి సమస్య ముఖ్యం కాదు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంస చేసి, రాజకీయ హింస చేసి, నరమేధం చేసి, అరాచకాలు సృష్టించి, అరాచకం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది. నేను వారిని కోరేది ఇప్పటికైనా మించి పోలేదు. ఒక ప్రక్క వరదలు, ఇంకో ప్రక్క భయంకరమైన వాతావరణం వున్నది. ఇప్పటికి కూడా రిలీఫ్ మెజర్స్ ఇవ్వవలసిన అవసరం వున్నది. అది కూడా వారు ఆలోచన చేయాలి. ఈ రోజు ఉద్యమం చేసింది ప్రజలు కాదు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీలు చేశాయి. ఇది చాలదని తీవ్రవాదులను ఫీల్డ్‌లోకి తెచ్చారు.ఈ రోజు నాకు ఇంకో భయం పట్టుకున్నది. ఇంకా ఎన్ని బస్సులను తగులబెడతారో ఊహించలేము. ఇంకా ఎంత హింస చేస్తారో ఊహకందని పరిస్థితి వున్నది. దయచేసి గాంధేయం గురించి , అహింసావాదాన్ని గురించి మాట్లాడే వారు కనీసం ఇప్పటికైనా హింసను ఆపమని పదే, పదే విజ్ఞప్తి చేశాను. ప్రతిపక్షనాయకులైన రాజశేఖరరెడ్డిగారికి, వారి పార్టీకి మంచిది కాదు. దయచేసి ఆలోచించాలి. హింసను విడనాడాలని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే విధానానికి స్వస్తి చెప్పాలని మరొకసారి వారందరిని కోరుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, నిజంగా ముఖ్యమంత్రిగారికి అది ఆవేశమో, ఆవేదనో నాకు అర్థం కావడం లేదు.

(అధికార పక్షం నుంచి ఆవేదన అనే మాటలు)

నేను, మా పార్టీకి సంబంధించిన శాసన సభ్యులము ఎక్కడో ఒక చోట బస్సులను కాల్చి వేయమనో, అద్దాలు పగులగొట్టమనో చెప్పామని మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

వారు మాట్లాడిన మాటలు, వారి ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు మేము విన్నాము గదా. మరి మేము మాట్లాడిన మాటలుకూడా దయచేసి వినండి. హింసను రెచ్చగొడుతున్నామని అంటున్నారు.అసలు ఒక కాజ్ కోసమే పబ్లిక్ రెస్పాన్స్ ఇస్తున్నారనేది ముఖ్యమంత్రిగారికి అర్థం కావడం లేదని సవినయంగా మనవిచేస్తున్నాను. ఒక కాజ్ కోసం బంద్‌కు పిలుపు ఇచ్చాము. బందు వంటే ఉదయం 10 గంటలకే నాకు సమాచారం వచ్చింది. తిరుపతి, రాజమండ్రి మున్నగు చోట్ల కేవలం రోడ్ల మీద తిరుగుతున్న కాంగ్రెసు పార్టీ కార్యకర్తలను , వామపక్ష కార్యకర్తలను , ఆడ, మగ అనే విచక్షణ లేకుండా పోలీసులు లాఠీలతో చితకబాదుతున్నారు. ఇది న్యాయమా? ఇది ధర్మమా? ఎందుకు అలా చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో బందుకు పిలుపు ఇవ్వడం ఏమయినా తప్పా? ఒక ఇష్యూను ప్రజలందరి దృష్టికి తీసుకురావడానికి బందు పిలుపు ఇవ్వడం ఇది ప్రజాస్వామ్యంలో ఏమయినా క్రొత్తగా జరుగుతున్నదా? ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అయినట్లు మాట్లాడుతున్నారు. 53 సంవత్సరాల ప్రజాస్వామ్యంతో ఈ దేశం బ్రతుకుతూ వున్నది. ఇప్పటికైనా దయచేసి పోలీసులను ఉసి గొల్పవద్దు. పోలీసులు ఉద్యమకారులపైన అతి సామాన్యంగా కేవలం ప్రజాస్వామ్య పద్ధతులతో ఒకటి కాదు, రెండు కాదు, చేయవలసినన్ని చేస్తున్నారు. నేను ఇదే అసెంబ్లీలో ఇంతకు ముందే చెప్పాను. ఆర్మూర్ నియోజక వర్గంలో కేవలం ముఖ్యమంత్రిగారి దిష్టి బొమ్మను తగులబెట్టారనే ఒకే ఒక్క కారణంతో ఉద్యమకారులపైన విపరీతంగా లాఠీ ఛార్జీ చేశారు. వారు ఏ పార్టీకి సంబంధించిన వారు కాదు సుమా. కావాలంటే వెరిఫై చేయండి. వారు రైతులు. వారు చేసిన తప్పంతా ముఖ్యమంత్రిగారి దిష్టి బొమ్మను తగులబెట్టడమే.ప్రజాస్వామ్యంలో అధికారంలో వున్న వాళ్ల దిష్టి బొమ్మను తగులబెట్టడం క్రొత్త ఏమీ కాదు. గడచిన 53 సంవత్సరాలుగా ఈ దేశానికి స్వాతంత్రం

వచ్చిన తరువాత ఎంత మంది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రుల దిష్టి బొమ్మలను ఎన్ని చోట్ల తగులబెట్టారో ఒక్క క్షణం ఆలోచన చేయమని కోరుతున్నాను. అలాంటిది ఇక్కడ ఏమో పోలీసులు మా ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను తగులబెడుతారా అని ముఖ్యమంత్రిగారి మీద వున్న అమిత విశ్వాసంతొ విపరీతంగా లాఠీ ఛార్జి చేశారు. మామూలుగా రాజుకు ఎక్కువ విశ్వాసం వుంటుందట. కానీ ఇక్కడ ఏమో కొంత మంది పోలీసు అధికారులకు ముఖ్యమంత్రిగారి దిష్టిబొమ్మను తగులబెడితేనే విపరీతమైన కోపము వచ్చి లాఠీ ఛార్జి చేస్తారు. ఆ ప్రక్రియలో ఒక హరిజన రైతు సోదరుడి తల పగిలిపోతే నిజాం ఆసుపత్రిలో చేరితే అక్కడి సీనియర్ డాక్టర్లు ఎంతో కష్టపడి అతనిని బ్రతికించారు. మా పార్టీ వారము కూడా చేతనయిన సహాయం చేశాము.ఆర్మూర్ లోకల్ శాసన సభ్యుడు గోవర్ధన్‌గారు కూడా సహయం చేశారు.

ఉ.11.40

ఆ విధంగా చేసింది మీ పోలీసులు కాదా. అందరు పోలీసులను నేను అనడం లేదు. పోలీసులు విపరీతంగా బాదుడు కార్యక్రమం చేస్తున్నారు . నిన్న ఒక పత్రికలో హైదరాబాదు గురించి ఒక మినీ కార్టూన్ వచ్చింది. '' హైదరాబాదుడు '' అని వచ్చింది. సామాన్య ప్రజల పరిస్థితికి సంబంధించి '' హైదరాబాదుడు, తుఫాను బాదుడు '' అని వచ్చింది . దయచేసి గమనించండి. ముఖ్యమంత్రిగారికి స్వయంగా మనవి చేస్తున్నాను. మేము ఎక్కడా, ఏ ఒక్కచోట కూడా , కలలో కూడా , పొరబాటుగా కూడా ఇటువంటి పనులు చేయమని చెప్పము. ఆర్‌టిసి బస్సులు పగలగొట్టమని, తగులబెట్టమని, మరొకటి చేయండని చెప్పము. ఆరకంగా చెప్పే అలవాటు, సంస్కృతి మాకు లేవు. పోలీసులు చేస్తున్న విశృంఖలత్వానికి, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా పబ్లిక్ రియాక్షన్ వస్తే, దాన్ని కేవలం మా పైన వేసి, మేము లేదా మా పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులు బజార్లకు వెళ్లి బస్సులు పగులగొట్టండని చెప్పారనడం, ఇది చాలా అన్యాయమండీ. ఇటువంటివి ఎప్పుడూ ఎక్కడా జరుగకూడదు. మేము చేయని పనులు, మేము మాట్లాడని మాటలు మేము చేసినట్లు, మేము మాట్లాడినట్లు చెబుతున్నారు. ఇటువంటివి తమరు చైర్‌లో వుండగా ఎలా చేయకూడదు. మీరు న్యాయంగా హౌస్‌ను నడుపుతారనే నమ్మకం, విశ్వాసం మాకుంది. అటువంటివి ఎట్టి పరిస్థితుల్లోను ఎంకరేజ్ చేసే వుద్దేశం మాకు లేదు. మేము గాంధీ వారసులం . మేము గాంధీ అంత గొప్పవారమని మేము చెప్పడం లేదు. ఆయన చూపించిన పద్ధతుల్లో పోవడానికి మేము మా శాయశక్తులా ప్రయత్నం చేస్తాము. మా సిన్సియారిటీని దయచేసి ఏ ఒక్కరు తక్కువగా అంచనా వేయవద్దు. ఇప్పటికైనా దయచేసి పబ్లిక్ రెస్పాన్స్‌ను చూడండి. మీరు చేసిన పని అన్యాయంగా వుంది. మీరు పెంచిన విద్యుత్ ఛార్జెస్ ప్రజలు భరించలేకుండా వున్నారు. ఇప్పటికైనా రోల్ బ్యాక్ చేయండి , అన్ని సమస్యలు తీరిపోతాయని సవినయంగా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్ )

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈరోజు ఆందోళనకారులనే పేరు పెట్టుకొని ఎవరయితే పార్టీ కార్యకర్తలు వున్నారో వారిని నాయకులు ప్రోత్సహించి , వీళ్లు కావాలని బస్సులు తగులబెట్టడం చాలా బాధాకరం అధ్యక్షా. నేను ఎన్నోసార్లు చెప్పాను. నేను అనుకున్నాను, వారి దృష్టికి తెస్తే వారు అప్పీలు చేస్తారని, కానీ రెచ్చగొట్టే విధంగా చెబుతున్నారు. ఆందోళనకారులు చేసి తీరతారని మాట్లాడుతున్నారు. మేము అప్పీలు చేస్తామని, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయకుండా చేస్తామని ఒక్క మాట కూడా వారు మాట్లాడలేదంటే వారు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో ఆలోచించవలసిందిగా తమరిని కోరుతున్నాను. నిన్న అవుతే అధ్యక్షా, 16 బస్సులను హైదరాబాదు సిటీలో పూర్తిగా నాశనం చేసి - వీరు ఇన్‌డెఫినైట్ ఫాస్ట్ చేస్తూ వుండగానే - ఒక బస్సును పూర్తిగా కాల్చివేసిన సంఘటన జరిగింది. కనీసం వద్దని చెప్పలేదు . ఎంఎల్‌ఏలే నాయకత్వం వహించి బస్సులు తగులబెట్టించే పరిస్థితికి రావడం బాధాకరం .

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

అందుకని మీరు ఇప్పటికి ఇది నిలుపుచేయకపోతే మీరే అనుభవిస్తారు.

( ఇంటరప్షన్స్ )

నన్ను చెప్పనీయండి . నా వుద్దేశం , ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్థులను తగులబెట్టే అధికారం మీకు లేదు. నేను అందుకే చెబుతున్నాను .

(ఇంటరప్షన్స్ )

మీ లీడర్‌ను చెప్పమనండి . ఇంకామీరు రాజకీయ హింస చేయలేరు. అదేమాదిరిగా ........

(ఇంటరప్షన్స్)

వారు మాట్లాడినప్పుడు మేము మాట్లాడలేదు. నేను చెప్పిన తరువాత వారిని చెప్పమనండి . ఒక డిసియం వ్యాన్‌ను తగులబెట్టారు. పోలీసు జీప్‌ను తగులబెట్టారు. అదేమాదిరిగా అధ్యక్షా, ఒక కారును పూర్తిగా తగులబెట్టారు. అదే మాదిరిగా ఒక మోటర్ సైకిల్‌ను పూర్తిగా తగులబెట్టారు. సిద్దిపేటలో 14 బస్సులను ఒక జీపును తగులబెట్టారు. భీమవరంలో 11 బస్సులను బాగా డ్యామేజ్ చేసి, ఒక బస్సును తగులబెట్టారు. కాకినాడలో రెండు బస్సులను, అమలాపురంలో మూడు బస్సులను, కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేటలో రెండు బస్సులను, కొత్తూరులో ఒక బస్సును, కర్నూలులో రెండు బస్సులను, నెల్లూరులో నాలుగు బస్సులను, అనంతపురంలో రెండు బస్సులను, మహబూబ్‌నగర్‌లో ఒక బస్సును కడపలో ఆరు బస్సులను తగులబెట్టడం జరిగింది. అధ్యక్షా, ఈరోజు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారు. పులివెందులలో వారి బంధువులే బస్సులను డ్యామేజ్ చేసిన సంఘటన ఎవరూ మరచిపోలేరని తెలియజేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు )

పులివెందులలో ఎలా జరిగిందని అడుగుతున్నాను. వారు చాలా స్పష్టంగా స్టేట్‌మెంట్ యిచ్చారు. YSR asked Party workers to get prepared for direct action. డైరెక్ట్ యా క్షన్ అంటే బస్సులను తగులబెట్టడమా, ప్రభుత్వ ఆస్థులను తగులబెట్టడమా అని నేను ఎంతో ఆవేదనతో అడుగుతున్నాను. అదేమాదిరిగా ప్రతిపక్ష నాయకులు ఒక మాట చెప్పారు. ఎవరయితే చనిపోయారో, ఆయనను ప్రకాశం పంతులు గారితో పోల్చారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

చెప్పేది వినండి. అధ్యక్షా, ప్రకాశం పంతులుగారితో పోల్చిన వ్యక్తిని చూసినట్లయితే ఆయన ఒక రౌడీ షీటర్.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

రౌడీ షీటర్ నం . 97, సత్తెనపల్లి టౌన్ , వెలిగళ్ల బాలస్వామి అలియాస్ బాలశౌరి. యానాది కమ్యూనిటీ, 5 అడుగుల 11 అంగుళాలు వుంటాడు . బ్లాక్‌గా వుంటాడు. ఐబ్రోస్ థిక్‌గా వుంటాయి. ఈ డిస్క్రిప్షన్స్ అన్నింటితో ఇతనిపైన క్రైమ్ నంబర్ 80/97, అండర్ సెక్షన్ 147 .

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

పోలీసు కేసులు పెట్టే అలవాటు నాకు లేదు. నా పైన యింతవరకు పోలీసు కేసులు లేవు. ఎందుకంటే 24 గంటలు పోలీసు స్టేషన్ల చుట్టూ తిరగడం మీకు అలవాటు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

నేను చెప్పేది వినాలి. ఈ మాదిరిగా చేస్తే, మీ రౌడీయిజం సాగదు. బయటకు పోలేరు, మీ ఆటలు సాగవు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసను విడనాడుదాము. ఈ రకంగా రాజకీయం చేయలేరు. ఆంధ్రరాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే చర్చించవలసిన అవసరం వుంది. మీరు ఎన్ని చేసినా ఆపలేరు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

ఈ మూడు క్లాజుల మీద రౌడీ షీటర్‌గా పోలీసు స్టేషనులో నమోదయింది. ఇటువంటి రౌడీ షీటర్‌ను హైదరాబాదుకు తీసుకువచ్చి , ప్రభుత్వ ఆస్థులను పూర్తిగా ధ్వంసం చేసి, ఇటువంటి వ్యక్తులను ప్రకాశం పంతులుగారితో పోల్చే పరిస్థితి వస్తే .....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్)

ఇదేనా ప్రజాస్వామ్యం అధ్యక్షా. ఇదేనా ప్రజాస్వామ్య పద్ధతి? నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవైపు వరదలు వచ్చి ప్రజలు బాధపడుతున్నారు. ఈరోజు మధ్యాహ్ననికి, ఇప్పటికి కూడా పరిస్థితి తీవ్రంగా వుంది. గోదావరి నదికి భద్రాచలం దగ్గర 53 అడుగుల నీరు వచ్చినట్లుగా వార్నింగ్ యిచ్చాము. చాలా సమస్యలు వున్నాయి. అదిలాబాదులో కూడా సమస్యలు వున్నాయి. ఇంత హింస జరిగిన తరువాత ఇప్పటికైనా మీలో మార్పు వస్తుందని, అందరం కలిసి హింసను ఎలా విడనాడాలనేది ఆలోచిద్దామని అనుకుంటే, మీరు బస్సులను డ్యామేజ్ చేశారని చెబుతే " ఇంకా చేస్తారు. " అంటూ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారు. నేను కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ప్రజలు చేయడం లేదు. మీ వారు చేస్తున్నారు. బస్సులను కాల్చడం ఆపండి . ఇది ప్రజల ఆస్థి. బస్సులను కాల్చుతే రేపు బస్సు ఛార్జెస్ మరలా పెరుగుతాయి . ప్రజలకు మంచి చేయడం లేదు మీరు. ప్రజలకు చెడు చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఇంతకుముందు రికార్డులను పరిశీలించండి . ప్రతిపక్ష నాయకులు ఒప్పుకున్నారు . బాలస్వామి కాంగ్రెస్ కార్యకర్త అని . ఆయనను మరొక ప్రకాశం పంతులు అంటూ ప్రకాశం

పంతులుగారితో పోల్చారు. నేను ఆలోచిస్తున్నాను, మీరు కూడా ఆలోచించండి. దయచేసి ఇప్పటికైనా సరే ఆల్ ఫ్లోర్ లీడర్స్ ఆలోచించండి . ఈ రాష్ట్రాన్ని కాపాడండి . హింసను విడనాడండి . బస్‌లను డ్యామేజ్ చేయడం మానండి . మీరు ఏమీ చేయలేరు. ఇదేమాదిరిగా రౌడీయిజం చేస్తే ఈ ప్రభుత్వం వూరికే వుండదు. తప్పకుండా చర్యలు తీసుకొని తీరతాము.

(ఇంటరప్షన్స్ )

నేను ఒకటే చెబుతున్నాను . ప్రభుత్వ ఆస్థులను కాపాడడం ప్రభుత్వ ధర్మం . అది మరువకూడదు.

(ఇంటరప్షన్స్ )

ఉ.11.50

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రజా స్పందన వల్ల ఎక్కడో ఒకచోట కొన్ని బస్సులు పగిలిపోవడం, కొన్ని బస్సులు తగులబడడం, ప్రభుత్వానికి సంబంధించిన ఒక జీప్, ఒక మోటర్ సైకిల్ తగులబడడం జరిగితే, ఇదంతా మేము చేయించినట్లు ముఖ్యమంత్రిగారు మాట్లాడడం జరిగింది.

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, ఒకటి ముఖ్యమంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. 1984 సంవత్సరంలో - భాస్కరరావు గారి తప్పో, రామారావుగారి తప్పో, మరొకరి తప్పో నాకు తెలియదు - ఆరోజు 26 మంది ప్రాణాలు కోల్పోతే , కొన్ని వందల బస్సులు తగులబడితే అవన్నీ ఆరోజు అధికారంలో వున్న ముఖ్యమంత్రి రామారావు గారు చేయించారా, లేక ఆయనకు నంబర్ టు అయిన చంద్రబాబు నాయుడు గారు చేయించారా, ఒక్క మాట చెబితే మాకు అభ్యంతరం లేదు . అవన్నీ తప్పకుండా వారే చేయించారని చెప్పమనండి . ఆనాడు ముఖ్యమంత్రి రామారావు గారికి అధికారం పోతే ఆయన గారు '' రక్తం వరదలై పారుతుంది '' అని అన్నారు. ఆరోజు ఆయన ఎవరి రక్తం గురించి మాట్లాడారు? తన రక్తం గురించి మాట్లాడారా లేక పేదల రక్తం గురించి మాట్లాడారా? ఆరోజు ఒక చట్టం, ఆరోజు ఒక న్యాయం , ఈరోజు ఇంకొకరికి ఇంకొక న్యాయమా అని అడుగుతున్నాను.

( ఇంటరప్షన్స్ )

బాలాస్వామి గురించి మాట్లాడుతూ, రౌడీషీటర్ కనుక కాల్చి చంపినట్లుగా చెప్పారు. బాలా స్వామి '' నేను రౌడీ షీటర్‌ను '' అని ఛాతీ మీద ఛార్ట్ పెట్టుకొని ముందుకుపోతే రౌడీ షీటర్ కాబట్టి కాల్చి చంపాలని పోలీసులు కాల్చి చంపారా? అధ్యక్షా, రౌడీ షీటర్స్‌ను ఎంకరేజ్ చేసిన ఘనకీర్తి ఈ ముఖ్యమంత్రికి స్వయంగా లేదా అని అడుగుతున్నాను. ఒక ముఖ్యమంత్రిగావుండి శ్రీశైలం యాదవ్ లాంటి రౌడీ షీటర్‌ను, పూర్తిగా కరుడుగట్టిన రౌడీలను తీసుకొని 500 కార్లతో ఊరేగింపుగా వస్తే , వారికి పూలదండలు వేసి తమ పార్టీలోకి తీసుకోలేదా?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి షేమ్ షేమ్ )

ఒక్క క్షణం ఆలోచన చేయండని కోరుతున్నాను. ఒక్కరోజని చెప్పి మమ్మల్ని మూడు రోజులు సస్పెండ్ చేస్తారు. ఈ పరిస్థితి రావడానికి, మేము యిన్ని రోజులు నిరాహారదీక్ష చేయడానికి కారణం మూడు రోజుల సస్పెన్షన్ తప్ప మరొకటి కాదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

ఒక్క విషయం దయచేసి గమనించండి . మా గౌరవసభ్యులందరూ బస్సుల దగ్గర వుండి పగలగొట్టించారని వారన్నారు. అధ్యక్షా, అటువంటి శాసనసభ్యులు ఎవరయినా వుంటే వారి పేర్లు చెప్పండి . ప్రభుత్వం మీది, అధికారం మీది. చేతులు ముడుచుకొని కూర్చోవలసిన అవసరం మీకు లేదు . వారి మీద కేసులు పెట్టండి. చట్ట ప్రకారం కార్యక్రమాలు చేయండి . మీరు తప్పుడు కేసులు పెట్టడంలో నిష్ణాతులు . మీ ప్రభుత్వం తప్పుడు కేసులను చాలా గొప్పగా పెడుతుంది. నా మీద ఇప్పటికి 28 కేసులను పెట్టినా 28 కేసులలోను నేను నిర్దోషినని కోర్టు తీర్పు చెప్పినా పై కోర్టుకు అప్పీలుకు పోలేని సిగ్గు మాలిన పరిస్థితి మీది అని మనవి చేస్తున్నాను. తప్పుడు కేసులు కానట్లయితే, కోర్టులో రుజువు చేసుకోండి, దమ్ముంటే శిక్ష వేయించండి, మాకు అభ్యంతరం లేదు. ప్రజాస్వామ్యం అంటే ప్రజల ఆస్థి అంటే పూర్తిగా నమ్మకం వున్న వారము. ప్రభుత్వం మీదండీ . కేసులు పెట్టింది మీరు. అధ్యక్షా, దయచేసి ఒక విషయం కోరుతున్నాను. నేను ఎప్పుడు మాట్లాడినా, ఇంతకుముందు మాట్లాడినా, రేపు మాట్లాడబోయినా, ఏ ఒక్కరిని రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడము. ఆ రకంగా మాట్లాడవలసిన అవసరం మాకు లేదు. అనంతపురంలో నారాయణరెడ్డి తమ్ముడు ఎక్కడో బస్సు అద్దాలు పగలగొట్టాడని అంటున్నారు. చిత్తూరులో మొన్న జరిగిన మునిసిపల్ ఎలక్షన్స్‌లో స్వయంగా ముఖ్యమంత్రి తమ్ముడు , మాజీ శాసనసభ్యుడు అయిన నారా రామమూర్తి నాయుడు గారండీ, వారు పోలీసులను కొడితే , యస్ఐని కొడితే , ముఖ్యమంత్రి తమ్ముడు కాబట్టి కనీసం అరెస్టు చేసే ధైర్యం లేక హౌస్ అరెస్టు చేసిన ఘనత మీదే.

( అధికార పక్షం నుండి ఇంటరప్షన్స్ )

మీ రాష్ట్ర ప్రభుత్వంలో మీ హయాంలో ఈ రకంగా జరిగింది. ఈ విషయం మర్చిపోతున్నారు ముఖ్యమంత్రిగారు. న్యాయం అనేది మీకొకటి, మాకొకటి వుండకూడదు. గురివిందగింజ నీతి దయచేసి చెప్పకండి . మేము మరలా చెబుతున్నాము. మేము ఏ ఒక్కరినీ రెచ్చ గొట్టము. రెచ్చగొట్టే అలవాటు మాకు లేదు. మేము ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన ప్రతిపక్షంగా అన్ని రకాలుగాను మంచే జరగాలని అనుకుంటున్నాము .

( అధికార పక్షం నుండి ఇంటరప్షన్స్ )

పబ్లిక్ రెస్పాన్స్‌ను, పబ్లిక్ రియాక్షన్‌ను గమనించండి. ఎంఎల్ఏ క్వార్టర్స్‌లో మేము నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు , మా శిబిరానికి అదే పనిగా పోలీసులను పంపి టియర్ గ్యాస్ షెల్స్ బ్రేక్ చేయిస్తే, మాకు కళ్ల వెంట నీరు వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకోవలసిన అవసరం వస్తే, అదేనా ప్రజాస్వామ్యం? ప్రజాస్వామ్యానికి అర్థం , నిర్వచనం అదా దయచేసి చెప్పండని అడుగుతున్నాను. నేను ప్రతిసారీ ఓర్పుతో వ్యవహరించవలసిందిగా మా కార్యకర్తలను, ప్రజలను కోరడం జరిగింది. ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడదాము. మనం ఎవరం రెచ్చిపోవద్దు . ప్రభుత్వానికి సంబంధించిన పోలీసులు లాఠీ ఛార్జ్ చేసినా, మరొకటి చేసినా, కాల్చి చంపినా ప్రజాస్వామ్యయుతంగానే పోరాడదాము. గాంధేయవాదంతోనే పోరాడదాము. సత్యం, అహింస అనే రెండింటిని ఆయుధాలుగా చేసుకొని ఎన్ని రకాల యిబ్బందులున్నా, ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి ఎన్ని రకాలుగా రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దు . ఈ నిరంకుశ ప్రభుత్వానికి చెప్పు క్రింద పురుగుల్లాగా కొంతమంది పోలీసులు పని చేసినా రెచ్చి పోవద్దు. సంయమనం పాటించండి.

అన్ని రకాలుగా గాంధేయవాదంతో పోరాడదాము. ఈరోజు కాకపోయినా రేపయినా గెలుపు మనదే. ఇంకా గట్టిగా పోరాడదాము అని చెబుతున్నాము.

మ. 12.00

ఇంకా గట్టిగా పోరాడతామని చెప్పినంత మాత్రాన మేము ప్రభుత్వ ఆస్తులను, ధ్వంసం చేస్తామని ఏ ఒక్క చోటా చెప్పలేదని చెప్పాము. రాష్ట్రంలో మేము చేస్తున్న ఈ సహాయ నిరాకరణ కార్యక్రమం ఇంకా ముందుకు పోవాలి. రాష్ట్రంలో ఒక్కసారిగా పెంచిన కరెంటు ఛార్జీలకు సంబంధించిన బిల్లును ఎవరూ కట్టకూడదు. అన్యాయంగా రాష్ట్ర ప్రజల పైన వేసిన ఈ భారం ఏ రాష్ట్రంలోనూ లేదు. అన్యాయమైన ఈ భారం భరించాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలకు లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి వల్ల, చేత కానితనం వల్ల, లంచగొండితనం వల్ల, అసమర్థత వల్ల పెంచిన ఈ ఛార్జీలను మనం కట్టాల్సిన పని లేదని రాష్ట్ర ప్రజలకు ఖచ్చితమైన పిలుపు ఇచ్చాము. అసెంబ్లీలో పోరాడతాము. బైట పోరాడతాము. ఎన్ని రకాల కష్టాలు వచ్చినా లక్ష్య పెట్టం .

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ః– అధ్యక్షా, నేను రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేశాను. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతోందో, ఏ విధంగా ప్రభుత్వ ఆస్తులు నాశనమవుతున్నాయో అనేది, ప్రతిపక్షాలకు, ప్రతిపక్ష పార్టీలకు చెప్పడం, అందరి సహకారం తీసుకుని, ఆస్తులు పోకుండా చూసుకోవడం అనేది నా బాధ్యతగా భావించి చెప్పాను. మీరు విన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడైతే గంటల తరబడి ఉపన్యాసం యిస్తూ ఇది జరుగుతుంది, జరిగితీరుతుంది అని ఆయన చెబుతున్నారు. నేను ఒక్కటే మాట్లాడుతున్నాను. ఇవన్నీ మీ చేతులలో ఉన్నాయి. ప్రజలకు మీ గురించి తెలుసు. ఇదే మాదిరిగా బస్సులను డ్యామేజి చేస్తే, ,ప్రభుత్వ ఆస్తులను నాశనం చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరు. ముఖ్యమంత్రిగా అడగటం నా బాధ్యత. మీకు కూడా కాపాడ వలసిన బాధ్యత ఉంది. మీరు కాపాడకపోతే, ఇదే విధంగా హింసను ప్రోత్సహిస్తే మంచిది కాదు. అందుకనే చర్చ అడిగి తే మేము ఒప్పుకున్నాము. ఎందుకంటే ప్రజలకు తెలియాలి ఏమి జరుగుతోందో. అవసరమైతే రెండు మూడు రోజులు చర్చ చేద్దాం . ఈ రోజు మీడియా అనుకున్నంత ఇదిగా ఉండదు. ఇక్కడ జరిగింది ప్రతీదీ అన్ని గ్రామాలలో చర్చిస్తున్నారు.

( అంతరాయం )

ప్రతి గ్రామంలోనూ ప్రతి వ్యక్తీ చర్చిస్తున్నాడు. మీరు అవలంభించే తీరు కరెక్టు అనుకుంటే, ప్రజలు చూస్తున్నారు. నేను చెప్పవలసిన అవసరం ఉంది. పదే పదే హెచ్చరించవలసిన అవసరం ఉంది . నా బాధ్యతగా చెబుతున్నాను. అది గుర్తుంచుకోవాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరుతున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడమని, ప్రజల ఆస్తులను ధ్వంసం చేయవద్దని, దాని వల్ల నష్టపోయేది ప్రజలేనని, అది ప్రజల డబ్బే నని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

( కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు తమ సీట్లలో లేచి నిలుచున్నారు. అందరూ ఒకే సారి మాట్లాడటానికి ప్రయత్నించారు.)

(అంతరాయం)

MR. CHAIRMAN: Kindly resume your seats.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి ః– అధ్యక్షా, మేము చెప్పని మాటలను చెప్పినట్లుగా మా నోళ్లల్లో పెట్టడానికి చేస్తున్న ప్రయత్నాన్ని తీవ్రంగా గర్హిస్తున్నాను. దయచేసి రికార్డులు చూడండి. ఏ ఒక్కచోటైనా దీనిని ఎంకరేజ్ చేస్తున్నట్లు, ఒక్క మాట కూడా అనలేదని

మనవి చేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలోనూ దౌర్జన్య కాండలు ఎక్కడా కూడా జరగకూడదని ఖచ్చితంగా మాట్లాడుతున్నాం . మేము అనని మాటలు మా నోటిలో పెట్టాలని చేసే ప్రయత్నం దయచేసి ఉపసంహరించు కోవాలని కోరుతున్నాను. మీరు హౌసును ఎడ్జర్న్ చేయండి. నేను ఏమి మాట్లాడేనో అన్న విషయాన్ని రికార్డులు పరిశీలించండి. టేప్పు పరిశీలించండి. అధ్యక్షా, మీడియా ద్వారా రాష్ట్ర ప్రజలు అందరూ గమనిస్తున్నారు. 8 కోట్ల ఆంధ్రులు చూస్తున్నారు. నేను ఏమయినా అంటే, పబ్లిక్ మీడియా గేజ్ చేయండి. పబ్లిక్ రియాక్షను ఆలోచన చేయండి. Your government should be sensitive.

(Madam Speaker in the Chair)

నేను తప్పుగా ఏ ఒక్క చోటనైనా ఎప్పుడైనా ...

(మైక్ కట్ అయింది.)

(Interruptions from the Oppositions Members)

MADAM SPEAKER: Please resume your seats.

(At this juncture, the Members of the Congress Party rushed to the podium and raised slogans 'Please give mike" 'Please give mike")

I have given ample time to your Leader. Please, I request all of you to go to your respective seats.

మ . 12 .10

(కాంగ్రెస్ గౌరవసభ్యులు పోడియం వద్దకు వచ్చి తమ నిరసన తెలుపసాగారు )

మేడమ్ స్పీకర్: మీరు వెళ్లి కూర్చోండి . నేను వారికి అవకాశం ఇచ్చాను . ఇతరసభ్యులు కూడా మాట్లాడాలి .

(ముఖ్యమంత్రి ధోరణి, నశించాలి స్పీకర్ పక్షపాత ధోరణి, నశించాలి, మైక్ ఇవ్వాలి అని కాంగ్రెస్ గౌరవసభ్యులు నినాదాలు చేయసాగారు )

నేను వారికి చాలా సమయం ఇవ్వడం జరిగింది . కూర్చోండి రాజశేఖర రెడ్డి గారూ, మీకు చాలా సమయం ఇచ్చాను . మీరంతా మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి . నేను వారికి చాలా అవకాశం ఇచ్చాను వారు చెప్పాల్సింది చెప్పారు . చర్చ కొనసాగాలి . మీరంతా దయచేసి మీ స్థానాలలో కూర్చోండి .

(అంతరాయం )

మీరు వెళ్లి కూర్చోండి వేరే వారు మాట్లాడక్కరలేదా ? చర్చ కొనసాగనక్కర లేదా ? దయచేసి కూర్చోండి వారికి చాలా సమయం ఇవ్వడం జరిగిందండీ . కూర్చోండి .

( అంతరాయం )

కన్క్లూడ్ చేయండి రాజశేఖర రెడ్డిగారూ,

( కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు తమస్థానాలకు వెళ్లి కూర్చున్నారు )

డా . వై ఎస్ .రాజశేఖర రెడ్డి : మేడమ్ స్పీకర్, ఇది కొంచెం మీరు గమనించాల్సింది ఏమిటంటే, అదెందుకో గానీ, నేను ఇంతకుముందు కూడా మీకు మనవి చేశాను . మీరు గడచిన 9,10 మాసాల నుండి స్పీకర్గా అయిన తరువాత ఏ ఒక్క రోజయినా, ముఖ్యమంత్రిగారు కానీ, ఎవరయినా మంత్రులు గానీ మాట్లాడుతుంటే, వారి మైక్‌లు కట్ అయే పరిస్థితి వుందా ? అదేమిటో గానీ మేము మాట్లాడుతుంటే మా మాటలు పూర్తి చేయకుండానే మా మైక్‌లు కట్ కావలసిన అవసరం ఎందుకు వచ్చింది ?

మేడమ్ స్పీకర్: పూర్తి చేయండి .

డా . వై ఎస్ . రాజశేఖర రెడ్డి : పూర్తి చేస్తాను . చట్టం గానీ, సంప్రదాయం గానీ వారికి మాకు కూడా ఒకే పద్ధతిలో వుండే విధంగా గమనించాలి .

మేము చెప్పని మాటలు చెప్పామని చేసే ప్రయత్నం ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు మా మాటలు ఎక్కడయినా గానీ ప్రజలను రెచ్చగొట్టమని గానీ లేకపోతే ప్రజలను బస్సులు తగులబెట్టమని గానీ చెప్పడంలేదు . చెప్పామని చెబుతున్నారు . మేము చెప్పామని చెబుతున్నారు కాబట్టి we are appealing not to get provocated. పోలీసులు ఎంత ప్రొవొకేట్ చేసినాగానీ, we are appealing not to get provocated. నేను ఆ విధంగా చెప్పానో లేదో దయచేసి రికార్డులు పరిశీలించండి For heaven's sake, please adjourn the House. హౌస్ ఎడ్జర్న్ చేయండి రికార్డులు చూద్దాము వాళ్లను వుండమని చెప్పండి మేము కూడా ఉంటాము మేము ఏమి చెప్పామనే విషయం ప్రజలు గమనించ నివ్వండి . ఇది ప్రజల ప్రాణాలకు సంబంధించిన సమస్య . వాళ్లు ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్న విషయం గమనించాల్సిన అవసరం ప్రజాస్వామ్యం పద్ధతిద్వారా ఎన్నికయిన ప్రతి ప్రభుత్వం మీద వుంది . ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వమయితే, భారతీయ జనతా పార్టీ వారు కూడా నిర్ద్వందంగా చెబుతున్నారు, పెంచిన ధరలు చాలా అన్యాయంగా ఉన్నాయని అంటున్నారు ప్రజలు ఒకేసారి ఇంత ,దరలు తట్టుకొనే పరిస్థితి లేదని చెబుతున్నాము. అందుకే సహాయ నిరాకరణ ద్వారా మందుకు పొమ్మని చెబుతున్నాము . పెంచిన విద్యుత్‌చార్జీలను బేస్ చేసుకొని వచ్చే బిల్లులను కట్టవద్దని చెబుతున్నాము ఇదే మేము చేసే ఉద్యమం . ఇదే విధంగా ముందుకు పోతున్నాము అంతేగానీ బస్సులు తగులబెట్టడం, ఇంకొకటి చేయడం గానీ మా ఉద్దేశ్యం కానే కాదు . దయచేసి మేము అనని మాటలు అన్నామనే ప్రయత్నం చేసే ముఖ్యమంత్రిగారి మాటలను తీవ్రంగా గర్హిస్తున్నాను . వారికి సంప్రదాయాల పట్ల నమ్మకం ఉంటే విత్‌డ్రా చేసుకోమనండి . లేకుంటే కనీసం మా ప్రొటెస్ట్‌ను రిజిస్టర్ కానివ్వండి .

శ్రీ వై . రామకృష్ణుడు : అధ్యక్షా, ఛైర్‌ను నేను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, నిన్న జరిగిన సంఘటన చాలా బాధాకరమయిన విషయం . దీనిమీద డిస్కషన్ జరుగుతోంది ఈ డిస్కషన్ జరిగేప్పుడు ఎవరు ఎంతసేపు మాట్లాడాలి అనేదాని మీద టైం ఫిక్స్ చేయకపోతే, అందరూ మాట్లాడాలి, బిజెపి మాట్లడుతుంది, ఎం ఐఎం మాట్లాడుతుంది, సిపిఎం మాట్లాడుతుంది మా తరఫున మాట్లాడాలి, వారి తరఫున మాట్లాడాల్సిన వారు కూడా చాలామంది ఉన్నారు ఇప్పటికి సమయం 12 .20 అయింది . ప్రతిపక్ష నాయకులు ఒక్కరే రెండున్నర గంటల నుండి పట్టుకొని ఇంకా నేను సబ్మిట్ చేస్తాను

అనడం, సమయం ఇవ్వకపోతే, వారిపార్టీ సభ్యులంతా వెల్‌లోకి వచ్చి సమయం ఇస్తేనే హౌస్ నడుస్తుంది అని చెప్పడం మంచిది కాదు . గౌరవసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను విషయం ఎన్ని రోజులయినా డిస్కస్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు గానీ ఈ విధంగా టైం కావాలని నిముష నిముషానికి పోడియం వద్దకు రావడం మంచి సంప్రదాయం కాదని మనవిచేస్తున్నాను .

డా . వై ఎస్ . రాజశేఖర రెడ్డి : మేడమ్ స్పీకర్, ఆయన నా పేరు చెప్పినపుడు నేను జవాబు చెప్పుకొనే పరిస్థితి లేదంటే ఎంత సత్యదూరమయిన పరిస్థితి ఆయన నా పేరు చెప్పవచ్చు . పద్ధతులు అందరికీ ఒకేవిధంగా ఉండాలి .

మేడమ్ స్పీకర్: మిగిలిన వారు ఎవరూ మాట్లాడక్కరలేదు అనే పద్ధతి మంచిది కాదు ఇంకా మిగిలిన సభ్యులు ఉన్నారుకదండి, ఏమిటండీ ? ఆయన ఏమి చెప్పారు ? మాట్లాడారు అని చెప్పారు అంతే కదా కూర్చోండి . కూర్చోండి రాజశేఖర రెడ్డిగారూ, దయచేసి కోపరేట్ చేయండి .

డా వై ఎస్ . రాజశేఖర రెడ్డి : ఆయన నా పేరు చెప్పారు మేము జవాబు చెప్పడానికి కూడా ఈ హౌస్‌లో అవకాశం ఉండకూడదా ?

మేడమ్ స్పీకర్: కూర్చోండి, ఆయన ఏమన్నారు ? టైం ఫిక్స్ చేయాలని చెప్పారు మీ స్పీచ్ ఐపోయిందా ? మిగిలిన సభ్యులు మాట్లాడాలి.

శ్రీ డి శ్రీనివాస్ (నిజామాబాద్) : క్లారిఫికేషన్ ఇవ్వండి మేడం, ఆయన రెండున్నర గంటలు మాట్లాడారు అంటున్నారు
.

మేడమ్ స్పీకర్: ఇంతవరకు ఒక్కరు కూడా మాట్లాడలేదు ఇంద్రసేనా రెడ్డిగారు మాట్లాడడం పూర్తిచేయలేదు .
మ.12.20

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ హౌజ్‌లో 'లాస్ట్ సే' ప్రభుత్వానికే వుండాలని చట్టం ఏమైనా వుందా? మేము ఏదైనా మాట్లాడితే మామీద ఎన్ని సత్య దూరాలు చెప్పినా, అవి రికార్డులలోకి పోవాలి, మాకు క్లారిఫికేషన్‌కు అవకాశం వుండదు. మేము రెండున్నర గంటలు మాట్లాడామని ఆయన అన్నారు. మీరు దయచేసి చూడండి. మేము మాట్లాడింది గంట, గంటంపావు కంటె ఎక్కువ వుండడానికి అవకాశం లేనే లేదు. మధ్యలో ముఖ్యమంత్రి గారు లేచి ఇంటరప్షన్స్. అన్నిటికీ టైమ్స్ వుంటాయి, మీరు చూడండి. సత్య దూరమైన విషయాలు వారి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే, అవే రికార్డులలోకి పోవాలి, అవే 'ఫైనల్ సే' గా వుండాలని చెప్పడం మంచిది కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, I have to clarify the issue. ఉదయం 8.30 గంటలకు హౌజ్ బెగిన్ అయింది. ఇప్పుడు దాదాపు 12.30 కావస్తోంది. అంటే ఇప్పటికి 4 గంటల నుంచి సమావేశం నడుస్తోంది.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ 4 గంటలలో మాట్లాడింది రాజశేఖర రెడ్డిగారు, అదే విధంగా కొంతసేపు మాట్లాడింది ఇంద్రసేనా రెడ్డిగారు. మిగతా కొద్దిసేపు క్లారిఫికేషన్స్ ఇచ్చింది ముఖ్యమంత్రి గారు. ఇందులో మేము ఎవరమూ మాట్లాడ లేదు. మిగతా పార్టీల వారు చూస్తున్నారు. ఈ 4 గంటలలో ఎవరెక్కువ టైమ్ తీసుకున్నారు? ప్రతి డిబేట్‌కు టైమ్ లిమిట్ పెట్టాలి. ఆ విధంగా టైమ్ లిమిట్ పెట్టి అందరి హక్కులను మీరు కాపాడాలి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు లేవడం, కూర్చోవడమే అవుతోంది. రాజశేఖర రెడ్డిగారు, వారియొక్క మిగతా సభ్యులు నిరాహారదీక్షలో కూర్చున్నపుడు మధ్యవర్తిగా అక్కడకు వెళ్లి, ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో వుండే మొత్తం ప్రజానీకం మనసులలో వుండే టెన్షన్‌ను రిలీవ్ చేయాలనే ఉద్దేశ్యంతో మా పార్టీ తరపున రాజీ ప్రయత్నాలు చేసాము. అయితే దీంట్లో ఎవరినీ నొప్పించాలని కాని, ఎవరినీ ఇబ్బంది పెట్టాలని కాని, పొలిటికల్ గెయిన్ తీసుకోవాలని కాని ఏమీ చేయలేదు. కాంగ్రెస్ వారి దగ్గరకు మేము వెళ్లినపుడు ముఖ్యమంత్రిగారు చీవాట్లు పెట్టి పంపించారు అనే పదం వాడారు. నేను చెప్పిన రాజీ చర్చల సందర్భంలో నేను లేను, మా లక్ష్మణ్ గారు, హరిబాబు గారు వున్నారు. పొరపాటు వుంటే, లేదా దీంట్లో ఏమైనా అవాస్తవాలు వుంటే సరిచేయవచ్చు. తరువాత మా సభ్యులు కూడా వాస్తవాలు మాట్లాడతారు, ఏమీ ఇబ్బంది లేదు.

ఏది ఏమైనా, మంచి కోరి రాజీ కొరకు వెళ్లాము. సఫలీకృతమవుతుంది, దానిని ఇంకా కంటిన్యూ చేయాలనే ఉద్దేశ్యానికి వచ్చినపుడు, ఈ మధ్యలో వరదలు వచ్చాయి. పట్టింపులు మానుకుని ముందుకు వెళ్లాలనే ఆలోచనలో వున్నాము. ఈ లోపల వరదలు వచ్చిన తరువాత నిన్నటి ఉద్యమం ఈ స్థాయి వరకు తీసుకొచ్చింది. నిన్నటి ఉద్యమంలో జరిగిన సంఘటనలను చూసినట్లయితే, రాళ్ల వర్షం కురిసింది, పోలీసులను కొట్టారు. వెహికిల్స్‌ను తగులబెట్టారు. ఇవన్నీ టి.వి.లలో చూసాము. పోలీసు వారు నిలబడి వున్న వారిని కొట్టారు. ఒకే పోలీసు కంటిన్యువస్‌గా ఫైర్ చేస్తున్నట్లుగా టి.వి.లలో చూసాము.

ఈ సందర్భంగా నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. తీసుకొచ్చిన వారిని కంట్రోల్ చేయలేనప్పుడు ఈ రకమైన పరిస్థితులు వస్తాయి. అందుకనే మనం ఎప్పుడైనా ఉద్యమాలు చేసినపుడు, ఊరేగింపులు చేసినపుడు జాగ్రత్తగా వుండాలి యాంటీ సోషల్ ఎలిమెంట్స్ రాకుండా. మేము అంతకు ముందు చర్చలలో చెప్పాము, ఆల్ పార్టీ మీటింగ్‌లలో కూడా చెప్పాము. అయితే అప్పుడే కనుక మేము మాట్లాడినపుడు సానుకూలంగా స్పందించి వుంటే, ఇంత దూరం వచ్చి వుండేది కాదు. ఈ ఉద్యమం ఇప్పుడు ఎవరి చేతిలోనూ లేకుండా పోయిన పరిస్థితి స్పష్టంగా కనిపించింది. కాబట్టి ఇప్పటికైనా సరే, ఈ విషయాన్ని మనం సామరస్యంతో, సానుకూలంగా మాట్లాడుకునే పద్ధతిలోకి తీసుకు రావాలి. ఇంతకంటె ముఖ్యమైన విషయం , ఈ రోజు రాష్ట్రం మొత్తం వరదలతో కొట్టుమిట్టాడుతోంది. అనేక గ్రామాలు ఈ వరదలలో చిక్కుకుని పోయాయి.

కాబట్టి మనం, మన అటెన్షన్ అంతా కూడా అటు వైపు మళ్లించి, వాటిని టాకిల్ చేయడం కోసం ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. మా పార్టీ తరపు నుంచి మేము మొదటనుంచి చెబుతున్నాము. పెరిగిన విద్యుత్ ఛార్జీలు అధికంగా వున్నాయని చెప్పాము. స్లాబ్‌లను 6 స్లాబ్‌లుగా చేయాలని చెప్పాము. బయటా చెప్పాము, హౌజ్‌లోనూ చెప్పాము. రాజీ సమయంలో కూడా చెప్పాము కాని వినలేదు. వింటారా లేదా అనేది వారికే ఒదిలేస్తాము. దీని మంచి చెడుల విషయంలో ప్రజలే నిర్ణయం చేస్తారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఏది ఏమైనా సరే, మనం ఈ విషయాల మీద నుంచి మన దృష్టిని మిగతా విషయాల మీదకు మళ్లించి, ఇప్పటితో ఈ జరిగిన చర్చను ఆపి ఇప్పుడు జరగవలసిన వరద బాధితుల గురించి చర్చను మొదలు పెట్టి, వారికి చేయవలసిన సహాయ కార్యక్రమాల గురించి అందరం నిమగ్నం అవవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, today when the discussion started it generated a lot of heat. Even before the Leader of the Opposition could start his speech, the Hon'ble Chief Minister has exonerated the high handed behaviour of the police personnel. The Chief Minister has given a clean chit to the Police Department and he also justified the police firing. I can categorically say that even before the discussion could take place, if the Leader of the House gives such a reply, we know very well as to what reply we are going to get from the Government. This discussion is of no use. The Hon'ble Chief Minister could have waited at least till the whole discussion is completed.

మ. 12.30

Sir, being the Chief Minister of the State, he should have been waited patiently till the end of the debate. He should have been waited till he hears the views of the Leader of the Opposition and other leaders of the opposition parties. He should have also waited to hear the views of our colleague Sri D. Nagender, who has been beaten by the police black and blue. Then the Hon’ble Chief Minister might have given his reply. But, surprisingly, before hand, the Hon’ble Chief Minister had exonerated and justified everything that has taken place yesterday.

CHAIRMAN : He has not done like that.

SRI ASADUDDIN OWAISI : Sir, in this august House, we have seen the Chief Minister praising himself by reading out editorials from various newspapers, national as well as international. Editorials from newspapers like Wall Street Journal, News Read Times, Far Eastern Economic Review etc., were read out. Fine Sir, we have no dispute on that count. Here, I would also like to read a newspaper clipping. (Showing the news paper in his hand) Sir, this is a letter written by a person to a newspaper. I would like to read....

( Interruptions from Treasury Benches)

CHAIRMAN : No, you can not.

SRI ASADUDDIN OWAISI : Sir, when you were in the Chair, you allowed the Hon’ble Chief Minister to read from a newspaper.

CHAIRMAN : That is different.

SRI ASADUDDIN OWAISI : Sir, please do not stop me from reading the letter. Sir, we can not do anything if the Chair allows selective ruling. I, therefore, request the Chair to give a uniform ruling. Sir, how can there be a selective ruling in the House ? Sir, please allow me to read this letter. It is an important thing.

CHAIRMAN : Mr. Owaisi, please hear me.

SRI ASADUDDIN OWAISI : Mr. Chairman Sir, my request to you is, when you were in the Chair, you have allowed the Hon'ble Chief Minister to read an editorial from a newspaper. You have not objected to that. So, kindly allowe me to read the letter.

CHAIRMAN : Why can' t you listen to me first ? If you can listen to me then you can understand the reason behind my decision.

When the Hon'ble Chief Minister has read out from an editorial, that editorial was available to everybody. Anybody can go and read it. Did you do that ? So, if you want to read a letter, kindly place the copies of the same on the Table of the House. Without doing that, you cannot read a paper clipping.

SRI ASADUDDIN OWAISI : Sir, if that is the case, you should have provided the copies of the editorial read by the Hon'ble Chief Minister. Why was it not done ? Those copies were not given to us. So, Sir, I humbly request you to allow me to read the letter. I do not want to cast aspersions on the Chair. But this kind of selective allowing is not good.

Sir, here, I can give all the details. I can quote the name of the newspaper along with its date also. I have brought it from the library of this august Assembly. So, this can be obtained from there. What I mean to say is, this is a record which can be obtained. So, please allow me to read it.

CHAIRMAN : Please, quote the name of the newspaper.

SRI ASADUDDIN OWAISI : Mr. Chairman Sir, the clipping is from D.C. (Deccan Chronicle) .

( Interruptions from Treasury Benches)

SRI Y. RAMAKRISHNUDU : Sir, we want that thing. We have no objection for his reading from a newspaper. But we want to know the source of the letter. The Member has to tell the

source of the letter. He has to tell the things such as, who wrote the letter and in which newspaper it has been published. But without referring to the source, he is reading that letter. It is not correct.

SRI ASADUDDIN OWAISI : Sir, this letter has been written by one Mr. T. Kalyan of Hyderabad and was printed on 15th of August, 2000, i.e., on our Independence Day, in Deccan Chronicle newspaper.

( Interruptions from Treasury Benches)

Sir, the problem is, media is independent. Mr. Panel Speaker Sir, the letter says

" that the Hon'ble Chief Minister Sri N. Chandrababu Naidu, makes small children labour in the hot sun in the name of Janmabhoomi and on the other hand speaks about eradication of child labour."

( Repeated interruptions from Treasury Benches)

Sir, what is this.? What is wrong with it?. I am only presenting my case. Sir, the rest of the letter speaks like this...

" He talks about eliminating poverty and at the same time increases the prices of essential commodities. He talks about carrying on with the Deepam Programme but his actual intention is to give Chikati ( darkness) as indicated by the recent hike in the electricity tariff. He talks about clean and green but the Government Officials go about felling trees indiscriminately. He talks about women's empowerment and talks about 33% reservation but the women who participate and protest against him and his policies are beaten up ruthlessly."

Sir, this is the letter and this is the people's voice.

( Interruptions from Treasury Benches)

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రములో ఉన్న ఎనిమిద కోట్ల ప్రజానీకంలో ఏదో ఒక్కతను ఆ విధంగా లెటర్ వ్రాశారు. ఎన్నో పాజిటీవ్ లెటర్స్ ప్రభుత్వానికి ఫర్‌గా రావడం జరిగింది. ఎకనమిక్ టైమ్స్, హిందూ పేపర్లలో పవర్ ట్యారిఫ్‌పై ఏ విధంగా యాజిటేషన్ చేస్తున్నారో రెండు ఎడిటోరియల్స్ వచ్చాయి. కానీ, ఏదో ఒకరు వ్రాసిన లెటర్‌ని పెట్టుకొని ఏదో ఒకటి చదువుతానని అనుకోవడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను.

SRI ASADUDDIN OWAISI : Mr. Chairman Sir, for the last three or four months the power tariff agitation is going on. The Opposition Parties before hand have announced their programme. Before hand, they have informed the Government through media that on which dates they are going to

conduct the meetings. So, for the past three months this agitation is going on. We have also started in this House a debate on the power tariff hike. We, the opposition think that it is an inconclusive debate. We did not get the relevant answers from the Government. It does not mean that we wanted to get satisfied ourselves but we thought that in the interest of the people of Andhra Pradesh , the Government would reduce the increased power hike. In that process, a proposal was also made by the BJP Party, which was also not accepted by the Government.

SRI K. VIDYADHARA RAO : Sir, I have a point to make.

SRI ASADUDDIN OWAISI : Sir, my friend Sri Vidyadhara Rao wanted to say something. Please give him mike. I am confident that I can answer to his point.

SRI K. VIDYADHARA RAO : Sir, when my friend Sri Asaduddin Owaisi makes a statement, he should realise that in a democratic set up people would elect a political party basing on its principles and ideology . People have elected us to administer and develop the State and take care of their welfare for the next five years, but not to sit here and sign at places wherever my friend and opposition wants. He should realise that fact.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :- గౌ. మంత్రి గారు ప్రజలు వారిని ఎన్నుకొన్నారు 5 సంవత్సరాలు అదే పిచ్చిపని చేయడానికని అంటున్నారు. మీరు చేసే ఆ పిచ్చిపని, ఆ తప్పుడు పనులు ఎక్స్‌పోజ్ చేసి ప్రభుత్వం చేయకుండా చేయాలని మేము చేస్తున్నాము. Therefore, he should realise as to why the people have given them the mandate.

శ్రీ వై.రామకృష్ణుడు :- నోట్ చేసుకోవాల్సిన విషయం ఒకటి ఉంది. విద్యాధరరావు గారు మాట్లాడుతూ మావి పిచ్చి పనులు అని అనలేదు. కానీ, గోవర్ధనరెడ్డి గారు మాట్లాడుతూ మావి మాత్రం తప్పుడు పనులు అని అనడం జరిగింది. బహుశా, వారు రికార్డుల నుండి ఆ మాటలను విత్‌డ్రా చేసుకొంటారో లేక అట్టేపెట్టుకొంటారో వారి ఇష్టం . అది వారికే వదిలిపెడుతున్నాను.

SRI ASADUDDIN OWAISI : Sir, yes, this Government got the mandate. I am not denying that. I once again reiterate that your ( Telugu Desam Party) coming to power is a statistical wonder.

( Interruptions from Treasury Benches )

Yes, it is a statistical wonder. But now, people are suffering in their heart of hearts. I mean to say that even the people who made the statistical wonder possible are cursing you now.

Sir, as I had mentioned that for the past three months, the power agitation was going on. As we know, in this august House also a discussion took place. Bigili Bandh was announced. Timing was

also given.  It was 7 to 8.00 . In the meanwhile, the Hyderabad city had received 21 centimetres of rainfall. Many areas were inundated. There is no denying of all those things.

For Bigili Bandh the timing was given as 7 to 8 and the people of Andhra Pradesh were requested to kindly participate in the bandh.  In view of that, the Hon'ble Chief Minister had called for a meeting with all the opposition parties and surprisingly, the time given for that meeting was also 7-00 PM to 8-00 PM.  Sir, I had attended that meeting and registered my protest, because, obviously, the meeting was conducted in a bad taste.  Sir, when the Government knows that the opposition had called for Bigili Bandh in between to 7-00 PM to 8 –00 PM , they might have called for the meeting in between 5-00 PM to 6-00 PM or 6-00 PM to 7-00 PM.  But the Government have failed to do so. Sir, the point which I am trying make over here is, the Government has not been magnanimous on that occasion.

CHAIRMAN : Do you mean to say that the Government has to support your Bigili Bandh ?

SRI ASADUDDIN OWAISI : Sir, I am not asking the Government to support me, the reason being that the people are supporting us.

(Thumping of desks from the Opposition benches)

DR. N. JANARDHANA REDDY : Sir, please allow me. I want to say something to the Hon'ble Member.

SRI ASADUDDIN OWAISI : Sir, my friend Sri Janardhana Reddy wants to say soming.

మ.12-40

Mr. Chairman Sir, therefore, I registered my protest in that meeting. I would like to pay my sincere thanks to Hon'ble Minister Sri Sitharam, who has been kind enough to stay for two days along with Sri Syed Sajjad in supervising the relief operations in Karvan area.  The people of Karvan are very thankful to him.

Sir, the sad part of the story is, when the opposition started opposing the policies of the Government, motives were attributed to them. Sir, when a person sit down and says that he is willing to give his life for a cause, he will not certainly go back. I want to know from the Government what is the supreme sacrifice that a human being can make? What is it that he considers precious to him?

One can say It is nothing but his own life. If a person decides to give his life and says that his going to die for a cause, are you going to attribute motives to him. Sir, that is very wrong.

Sir, motives were attributed to the opposition Members when they were not in the House. Is this the way that a ruling party should function? Sir, the Hon'ble Chief Minister often says that the people are watching. Yes, I too say that the people are watching and they are watching whatever you say about the Members who are not in the House. Sir, how can one attribute motives to perons who sat to give away their lives. I leave it to their judgement. People know what life is and how precious it is. So, they will decide at appropriate time as to how to make the Government to know such thing.

Speaker Sir, what had happened yesterday. I can say that yesterday is a black day in our democracy. Never in the history of Andhra Pradesh........

(Repeated interruptions from Treasury Benches)

I can repeatedly say that never, never, never.... in the history of Andhra Pradesh that the police force has been used by the Government to suppress and repress ruthlessly its own people. Sir, I want to know from the Hon'ble Chief Minister and the Hon'ble Home Minister, Sri Devender Goud, even though he does not hold the portfolio of law and order as to what made this Government to resort to such brutal exercise. Let them first talk about the actual events that took place.

Sir, when there is any trouble in old city, the blame would be thrown on MIM and ISI and when there is trouble outside the blame will be on Naxalites. What is this Sir . It sounds wonderful. Sir, in this connection, I would request the Government and the Police Department to change their script writer, the reason being that there is always going to be repetition in their statements. Sir, if we observe, on the third paragraph, the statement says that " the agitators attacked and dragged one armed reserve constable and snatched his rifle" .

Sir, these are the same words which were used against me when I was attacked by the police. The same argument was offered here. I do not know as to how the Government would justify these things.

Sir, the Hon'ble Chief Minister had just now read out the history of the person who died in yesterday's firing. I totally agree with your history sheet. But do you mean to say that a person who is rowdy should be killed. Do you mean to say that there is no court of law for him.

( Interruptions from Treasury Benches)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః– స్పీకరుగారూ, ఒక చిన్న క్లారిఫికేషనండీ. చనిపోయిన వ్యక్తిని ప్రకాశం పంతులు లాంటి ఉత్తములైన వ్యక్తితో పోల్చారు. అది ధర్మంకాదు. కావాలంటే వాళ్ల సభ్యులను కనుక్కుని డిస్రై చేయమని చెప్పండి. ప్రకాశం పంతులు వంటి వారితో పోల్చారు. అతని హిస్టరీ ఎలాంటిది? అక్కడికి వచ్చిన వ్యక్తులు ఎలాంటి వారు? ఆ చనిపోయిన వ్యక్తి ఎలాంటి వారు? అన్న విషయాలను చెప్పాను తప్ప మరొకటికాదు.

డా. ఎం.వి.మైసురా రెడ్డిః– ఇప్పుడు పోలీసు ఫైరింగులో ఒక వ్యక్తి రొమ్ము విరుచుకుని నిలుచుని, నా రొమ్ములో కాల్చండి అన్నాడు. ఆ వ్యక్తి ఎవరు అన్నది, టి.వి.లలో వచ్చింది, పత్రికలలో వచ్చింది, అన్నింటిలో వచ్చింది. నేను చూశానని చెప్పడంలేదు. అటువంటి వ్యక్తిని పోలీసులు కాల్చారు. స్వాతంత్ర్య సమరంలో ప్రకాశం పంతులు తెల్లదొరలకు కూడా అలా రొమ్ము చూపించడం జరిగింది. అయితే వాళ్లు అలా కాల్చలేదు. కానీ ఇప్పుడు ప్రజాస్వామ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లో, ఈ రాష్ట్రంలో , మన పోలీసులు యిలా కాల్చడం జరిగింది అని చెప్పాను తప్ప, ఆ వ్యక్తి ప్రకాశం పంతులు అని చెప్పలేదు. నేను సూటిగా ముఖ్యమంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. వారు ఇంతవరకు అతను రౌడీషీటరనీ, హిస్టరీ షీటరనీ , అతని మీద కేసులు నమోదు చేశారనీ అంటున్నారు. అంటే ఒకసారి అలా నమోదు అయితే, అతను నేరస్థుడా? పోలీసులు ఎంతమంది మీద రౌడీషీటర్లనీ, మరోటనీ కేసులు నమోదు చేయడంలేదు. అంటే అలా కేసులు నమోదు చేస్తే, కేవలం ఆరోపణలు చేస్తే, అతడు అపరాధి అవుతాడా? అపరాధి అని అతని మీద బోర్డు రాసి వుంటే, పోలీసులు అతనిని కాల్చారా? ఇది ఖచ్చితంగా, నూటికి నూరుపాళ్లూ హత్యేనని నేను తెలియజేస్తున్నాను.

మ.12.50

**SRI ASADUDDIN OWAISI**: These interruptions are not good. If they interrupt me also I will keep on continuing.

**CHAIRMAN:** Let me tell you that it is a very good parliamentary practice that whenever the Leader of the House or Leader of the Opposition or any other senior leader raises to seek opportunity then the Speaker normally yields to their requests. If the Speaker does not yield then we cannot do any thing. This does not apply to a point of order.

**SRI ASADUDDIN OWAISI**: Thank you. You kindly tell the same to the treasury benches. It seems that the point of order is the rule or domain for them and not for us or for the Leader of the Opposition.

The rowdy-sheeter is killed but why did you kill him? The newspapers quoted that this person was innocently standing and policemen aimed and killed him. Yesterday, I had been to the mortuary of Osmania General Hospital. I request the Hon'ble Members who are now interrupting me in support of the Government to come along with me to examine his body. I will show a gentleman there who was hit on his forehead. Is this the way police should function? Even after two and half hours blood was coming out of his head. Can this Government justify this incident? Shall we go to the deceased family members and give our condolences stating that he was a rowdy-sheeter, hence he was killed. Is this

the message that this Government going to give to the people.? Then what is the difference between you and a rowdy-sheeter? Where is the rule of law? Can this Government say that no rowdy-sheeter or a history-sheeter has right to live?


**(INTERRUPTIONS)**

I am not yielding. You kindly control them. Please let me complete.

**SRI G.BUTCHIAH CHOWDHARY (Rajahmandry) :** I am on point of order. నేను ఉదయం నుంచి పాయింటు ఆఫ్ ఆర్డరు అడుగుతున్నాను. అధికార పక్షానికి సంబంధించి మా వాదన చెప్పేదానికి అవకాశాలు రావడం లేదు. దయచేసి పరిశీ లించండి. అసెంబ్లీ ముట్టడి అంటే ఏమిటి? లక్షలాది మంది లేక వేలాదిమందిని అసెంబ్లీలోకి తీసుకురావడం న్యాయం అవుతుందా? దానిని నిరోధించడం తప్పు అవుతుందా? చెప్పండి. ఏమి చేద్దామని అనుకొన్నారు? వేలాదిమందిని అసెంబ్లీలోకి తెచ్చి ఇక్కడ ఉన్న శాసన సభ్యులను తన్నించాలని అనుకొన్నారా? మీ ఉదేశ్యం ఏమిటి? ఏ ఉద్దేశ్యంతో తెచ్చారు?

**(అంతరాయం)**

**SRI ASADUDDIN OWAISI:** Sir, for this sort of disturbances a poet has very well said



(INTERRUPTIONS FROM DR.N.JANARDHAN REDDY)

What is this? He is a Minister. Where are the parliamentary practices going?

The reply furnished by the Government says that the left parties included CPI, CPI{M}, CPI {ML}, New Democracy, CPI {ML} {Unity intiative}, CPI {ML Janashakthi}, MCPI, CPI {ML Liberation}, SUCI and ML Committee. I would like to know from the Government as to how many of these left parties were banned since the Government is saying that a connection with the extremists is there. These parties have come to the main stream because they realised that only through democracy, only through participating in a democractic process they can achieve their policies, aims and objectives.

(INTERRUPTIONS FROM DR.N.JANARDHAN REDDY)

**CHAIRMAN:** {addressing Dr.N.Janardhan Reddy} You are wasting the time of the House.

**SRI ASADUDDIN OWAISI:** They cannot solve any thing now. Infact, by disturbing they are giving me more thoughts.

Not even a single left party was banned , then how can the Government allege that these parties have connections with the extremists? The Hon'ble Members are talking about the video cassette. I have also seen it. A majority of them consisted of Telugu sena people. Can you deny that fact?

(INTERRUPTIONS )

It is a fact. Our agitation was peaceful. Sir, the Government should not get agitated because they have denied the formation of Telugusena. They have denied it. But these people were also there.

(INTERRUPTIONS )

Why are they getting so excited? Their blood pressure levels are raising. Please control them.

Yesterday, I met Mr.Sudhakar Reddy, Ex-M.P. of Nalgonda at Nampally police station and sought the actual details. He told me that they were peacefully sitting and expressing their demands. According to him the police initially lathicharged the group of women activists belonging to CPI {M} which was the main provocation point. I am not denying that stones were not pelted on the police. Yes, we have seen it on the television sets. But prior to that the police standing at the Basheerbagh Cross Roads resorted to lathicharge on the helpless women.

( INTERRUPTIONS )

Let me explain. They will get opportunity later.

మ.1.00

//INTERRUPTIONS//

What is this? Please control them. They are getting excited. They cannot answer the criticism I am telling the facts here.

//INTERRUPTIONS//

I can promise you that when your leader stands up to speak, the same thing can happen here. You are trying to test your voice levels. Can't we do that? But I do not want to stoop down to that level.

After the women protesters were beaten up, Mr.Sudhakar Reddy had gone to the police officials and sought the reasons for resorting to lathicharge. However, instead of giving reasons for lathicharge, the police informed that they were going to arrest him. But he was not informed about the reasons. I would like to inform you that there was a valid permission for this procession.

It was mentioned in the statement that " a mob from Indira Park instead of going to B.J.R. Statue, moved towards Assembly. " It is true that the people who have assembled at Indira Park were going through Basheerbagh fly-over to reach B.J.R. Statue. Why did the police personnel stop them in the mid-way? Mr.Raghavulu then questioned the police personnel as to why they were stopped in the mid-way inspite of possessing valid permission given by the Government. Don't they honour the permission given by the Government of Andhra Pradesh? This was the second provocation.

Thirdly, Mr.Sudhakar Reddy was arrested alongwith Sri Gummadi Narasaiah, M.L.A. I request you to call him to your chamber. Let all the Members, irrespective of the parties see the back of Sri Gummadi Narasaiah where you will find hundred and fifty lashes of lathis. I myself had seen the injuries caused to him in the Nampally police station.

( INTERRUPTIONS FROM TREASURY BENCHES )

Even though Sri Gummadi Narasaiah joined the mainstream by giving up his gun-battle, he was beaten up ruthlessly. With this type of treatment this Government is sending a wrong signal to those who want to join the mainstream. This could have been done in a nice way. There were many opportunities and avenues to solve the problem but the Government stuck to their egos and do not want to succumb to the opinion of the opposition parties. Though, he is the Chief Minister of Andhra Pradesh and they are the Ministers of Andhra Pradesh representing a political party, we too are also the representatives of the people. The Government should have invited the opposition parties for a dialogue. Yesterday, the Leader of the Opposition and the left parties have given a call for "Chalo Assembly". If there is any sign of positiveness with the Government they would have responded in a positive way. The opposition parties from their demand of 'roll back' have come down to 'suspension of tariff hike for five weeks'. This is the nagnanimity of the opposition parties.

Yesterday, I have visited the Apollo Hospital along with Ex-Member of Parliament Mr. K.Bapi Raju where we have seen the Ex Mayor of Vijayawada with multiple fractures on his right hand. He told me that he was beaten up with iron rods and not with sticks. Yesterday, when I had been to Osmania General Hospital I have seen many young people who were crying with pain because of multiple

fractures on their bodies. The police people were also injured, I am not denying that fact. I hope that the activists of Telugusena would have done this.

( INTERRUPTIONS )

Yes, it might be. If anybody is to be blamed, it is the top brass of the police department but not the lower cadre constables. They must understand that power is not eternal. Today, it may be yours and tomorrow it may be ours. Don't make enemies forever. Let them do their job and retire happily. If they are going to shoulder the political responsibility of the ruling party then it will leave a wrong imprint in the hearts and minds of the people.

I would like to inform to the Government that this electricity agitation is only one of the manifestations...

( INTERRUPTIONS )

Kindly note down the names of those Members who are interrupting me. All of us will endorse that they should be given a good cabinet post. I am sure, the Leader of the Opposition will second me.

(LAUGHTER )

All of them are showing lot of honesty. I am not doubting their integrity.

I request the Government of the day to look into the intensity of the agitation. Kindly understand the reasons as to why these people are agitating inspite of repeated lathicharges. Let the Government know the reason behind the intensity of the agitation. Inspite of eight bodies lying on the road, these people went on protest because they were frustrated. I request the Government to look into the seriousness of the agitation.

Further, I request that Government should announce and pay an exgratia of Rs.5-00 lakhs to those who were killed in the police firing. There is a High Court judgment given in the year 1996 which clearly says that whenever police firing takes place, a case under Section 302 of I.P.C. should be registered against the concerned police officers.

మ.1.10

Order a judicial enquiry by a Sitting Judge of the High Court. We are tired of Panduranga Rao's Commission. We don't want that. We want a sitting judge of the High Court. Let him examine. If the

Sitting Judge of the High Court says that there has been violence perpetrated by the extremists or by various Parties, they should be hanged or they should be punished.

Lastly if their political thirst can be quenched, they can use bullets as many as they want on me or on our Party members and not on innocent people. Sir, we have decided to die. When a person decides to die, nothing comes in his way.

I thank you.

శ్రీ ఎన్.నర్సింహయ్య:- అధ్యక్షా, ఆంధ్రదేశంలో వున్నటువంటి పరిస్థితిని చూస్తే, అఖిలాంధ్ర ప్రజలు ఘోషిస్తూ, రోదిస్తు న్నటువంటి రోజు ఇది. మనకు ఎంతో చరిత్ర వుంది, ఆ చరిత్రను మరిచి ఏదోలా ప్రవర్తిస్తామంటే కుదరదు, ప్రజలు మనల్ని గమనిస్తున్నారు. ప్రజలు, ప్రజలకోసం అని చెప్పుకునే ఈ ప్రభుత్వానికి మీద్వారా మనవి చేసేదేమంటే, నిన్న జరిగినటువంటి కాల్పులు, ఏవిధంగా ప్రజలను డైరెక్టుగా కాల్చారో, ఎందుకు కాల్చారో ఒకసారి ''తేజ'' టి.వి. ఛానల్ ఇస్తు న్నటువంటి పూర్తి వివరాలను పరిశీలిస్తే తెలుస్తుంది. అయ్యా, 1962లో బ్రహ్మానందరెడ్డిగారి కాలంలో శిస్తులు పెంచినటువంటి సమయంలో పెద్ద ఎజిటేషన్ వచ్చింది, ఒకసారి చరిత్ర పుటలు తిరగేయండి, విషయాలు తెలుస్తాయి. ఆరోజు ఏమైనా గొడవ జరిగిందా? 1978లో శాసనసభ ముందు శాసనసభ్యులందరూ బైఠాయించారు, అప్పుడున్న ముఖ్యమంత్రిగారు నవ్వుతూ వాళ్ల ప్రక్కన కూర్చున్నారు, ఆయన ప్రజల మీద భారం వేయలేదు, ఒకసారి చరిత్ర పుటలు తిరగేయండి, తెలుస్తుంది. కీర్తి శేషులు, గౌరవనీయులు శ్రీ ఎన్.టి.రామారావుగారు ట్యాంక్‌బండ్ మీద కూర్చున్నపుడు ఎంతోమంది అక్కడికి వచ్చారు, ఆ ప్రజలందరినీ కొట్టారా? కాల్చి చంపారా? మనకు చాలా చరిత్ర వుంది.

అధ్యక్షా, నేను మీద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే, ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద విశ్వాసం వుందని టి.వి.ఛానల్స్‌లో చెబుతున్నారు. మేము గత 90 రోజుల నుంచి విద్యుత్ ఛార్జీలపై ఆందోళన చేస్తున్నాం, అదేవిధంగా 11 రోజుల నుంచి చేస్తున్న నిరాహార దీక్ష వల్ల నేను ఆరు కేజీల బరువు తగ్గాను, ఎవరికోసం ఈవిధంగా తగ్గాను? ప్రజల కోసమని మనవి చేస్తున్నాను. కాని మీరు ఏమి చేస్తున్నారు? ఇదేనా ప్రజాస్వామ్యం? అని అడుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ప్రజలంతా చూస్తున్నారు, సోదరులారా, దయచేసి కాస్త ఓపిగ్గా వినండి, ప్రభుత్వాన్ని నడిపేది మీరు . అయ్యా, మీరేమి చెబుతున్నారంటే, ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నాలు చేసుకోండి, అసెంబ్లీకి రావద్దు, ధర్నాలు చేసుకోమని అనుమతి ఇచ్చారు. 11 రోజుల నుంచి ఎం .ఎల్.ఏ .లు చావు బ్రతుకుల మధ్య వుంటే ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు, పైగా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించారు. ఇదంతా ప్రజలు చూస్తున్నారని మనవి చేస్తున్నాను. కరువు వచ్చిందని సెలవిచ్చారు, కరువు వల్ల చనిపోతున్నారని చెప్పి గౌరవ ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లడం జరిగింది. అయితే అప్పటికే అక్కడ సి.పి.ఐ(ఎం) వాళ్లు దాదాపు రెండు వందల గంజి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవడం జరిగింది. ప్రభుత్వం వారు ఏమి చేయలేదని, తప్పు చేశారని అంటూ అక్కడి ప్రజలు ప్రభుత్వ నేతల వెంట పడ్డారు. గతంలో ఎన్నో పోరాటాలు జరిగాయి, అప్పుడు పోలీసులు లేరా? అప్పుడు ప్రభుత్వం లేదా? ఈవిధంగా చేయలేదని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అని అంటున్నారు, ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామని అంటున్నారు, ప్రజాస్వామ్యం కోసమే మేము ఉన్నాం, మేమంటేనే ప్రజాస్వామ్యం, మేమంటేనే శాంతి అని అంటున్నారు, అసలు వీరికి ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్య విలువలు తెలుసా? వ్యాపారం కోసం మన దేశానికి వచ్చి, ఈస్ట్

ఇండియా కంపెనీని పెట్టి 200 సంవత్సరాలు మన దేశాన్ని పరిపాలించారు తెల్లవాళ్లు. 90 సంవత్సరాలు మన వాళ్లు స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారు, ఆరోజు అందరూ రాలేదు, కొంతమంది మాత్రమే ఉద్యమంలో పాల్గొన్నారు. మన చరిత్రలో ఏమి ఉందో ఒకసారి తెలుసుకోండి. కరువు వల్ల ప్రజలు నష్ట పోయారు, వరదల వల్ల నష్టపోయారు, కిరోసిన్ ధర పెంచడం వల్ల ఇబ్బంది పడ్డారు, బియ్యం ధరల భారాన్ని మోయలేకపోతున్నారు, వరదల వల్ల ఏమీ లేకుండా పోయింది, కనీసం ఈ పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించడని కోరుతున్నాము. ఏ మీడియా అయితే మిమ్ములను అధికారంలోకి తీసుకొచ్చిందో ఆ మీడియా ఏమి చెబుతున్నదో ఒకసారి గమనించండి . మేము చేస్తు న్న ఆందోళనలో ఉగ్రవాదులుగాని, మిలిటెంట్లు గాని ఉన్నట్లు చెప్పలేదు. కాని ప్రభుత్వం ఎక్కడి నుంచి మైక్రోస్కోప్ పెట్టి చూసిందో అర్థం కావడం లేదు.

నేను 11 రోజులు అక్కడ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరాహార దీక్ష చేస్తున్నపుడు ముస్లిం మైనారిటీ పెద్దలు వచ్చి ప్రార్థనలు చేశారు, క్రిస్టియన్ మైనారిటి పెద్దలు వచ్చి ప్రార్థనలు చేశారు, ఆఖరికి మన హిందూ పూజారులు శిబిరం వద్దకు వచ్చి పరామర్శించారు. ప్రజలకోసం గళం విప్పే గద్దర్ అక్కడ వచ్చి కూర్చుని, మమ్ములను పరామర్శిస్తే, ఉగ్రవాదులున్నారు, మిలిటెంట్లు ఉన్నారని అంటున్నారు. మీరు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శిస్తే అది మానవత్వం, మేము దీక్షలో వున్నపుడు సానుభూతిపరులు వచ్చి పరామర్శిస్తే అది రాక్షసత్వం, ఉగ్రవాదం అంటున్నారు, ఇది ఎంతవరకు సమంజసం? ప్రభుత్వ వైఖరి ''ఆడలేక మద్దెల ఓడు'' అన్నట్లుగా వుంది. మీరు దోపిడి విధానాలు అవలంబిస్తున్నారు, సామ్రాజ్యవాదులకు, ప్రపంచబ్యాంకుకు ఊడిగం చేయడం కోసం ఈరోజు మీరు ప్రజల రక్తం రుచి మరిగారు. మీరు కావాలని దురుద్దేశ్యంతో చేసిన ఈపని శ్యాంపుల్ మాత్రమే, ఆంధ్రదేశాన్ని నాశనం చేస్తున్నారు. మీ వైఫల్యాలను తీవ్రవాదం మీద నెట్టకండి . అసలు ఏమి జరిగిందో, ప్రజల మీద ఏవిధంగా లాఠీ ఛార్జ్ చేశారో ఒకసారి గమనిస్తే,

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

రన్నింగ్ కామెంట్రీ చేయడం గౌరవ సభ్యులకు అలవాటై పోయింది. ఆరోజు అన్ని దారులు మూశారు, జగ్జీవన్‌రామ్ విగ్రహం వున్న స్థలానికి పోవడానికి ఒకేఒక దారి వుంది. ఆ వెళ్లే దారిలో ఆందోళనకారుల మీద అశ్వాలతో కదం తొక్కించారు, వాటర్ కేనన్లను ఉపయోగించారు మన పోలీసులు. జలియన్‌వాలాబాగ్ దురంతాన్ని మరిపించే విధంగా ప్రవర్తించారు పోలీసులు. ఈరోజు రౌడీ షీటర్స్ విషయం చెబుతున్నారు, ఎవరు రౌడీ షీటర్స్‌గా నమోదు అయ్యారో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కాగిత వెంకట్రావు:- బాలస్వామి అనే వ్యక్తి ఒక కేసులో ఫస్ట్ ముద్దాయి, అతను రౌడీ షీటర్‌గా లిస్ట్‌లో వున్నాడు, అటువంటి వ్యక్తుల గురించి గౌరవ సభ్యులు అబద్ధం చెప్పడం అంతకన్నా దురదృష్టకరం ఏమైనా వుందా? సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

శ్రీ ఎన్.నర్సింహయ్య:- సభ్యులు చాలా ఇబ్బంది పడుతున్నట్లుంది. ఎవరు రౌడీ షీటర్స్, ఎవరు కాదన్నది శాసనసభ ఎన్నికల ముందు ''లోక్‌సత్తా'' విశ్లేషణ చేసి చెప్పడం జరిగింది. ప్రభుత్వం వారు ఒకసారి ఆ రికార్డును బయటకు తీస్తే ఎవరు రౌడీ షీటరో తెలుస్తుంది. ప్రభుత్వం ప్రజల మీద ధరల భారం వేస్తే దాన్ని మోయడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు.
మ. 1.20

అధ్యక్షా, తమరి ద్వారా మనవి చేసేది ఒకటే ఒకటి. నిన్న క్యాంపు ముగిసింది. సోదరులు కాంగ్రెసు సభ్యులు వెళ్లారు. నేను లేవలేని స్థితిలో ఉంటే డాక్టర్లు వచ్చి టెస్ట్ చేస్తున్నారు. ప్రజలు బస్సు దగ్ధం చేశారు . అది వాస్తవం . పోలీసుల పాశవికత చూస్తే, అక్కడ కార్లు ఉన్నాయి, వారు, ఏ కిస్‌కా హై? రాజశేఖర్ రెడ్డి కా కార్ హై మార్ రే అంటున్నారు. మీరు పోలీసులా? ఇంత దుర్మార్గమైన రౌడీ కిరాతకులా అని అంటున్నాను.

కొరటాల సత్యనారాయణగారు 80 సంవత్సరాల వృద్ధుడు. ఓంకార్‌గారు కూడా 80 సంవత్సరాల వృద్ధుడు . వారు కూర్చుని ఉంటే, పోలీసు ఫాశిస్టులు స్వైర విహారం చేశారు. అదేనా పోలీసు సంస్కృతి? మిమ్మల్ని చంపినప్పుడే మైత్రీ సంఘాలు గుర్తుకు వస్తాయా? పౌరులను నాశనం చేస్తారా? వారికి లేవా పౌర హక్కులు? నిన్నటివి పౌర హక్కులు కావా? నా ఆఫీసు మీద దాడి చేశారు. అధ్యక్షా నిన్న జాయింట్ ఎసిపి గారి నాయకత్వంలో లెజిస్లేచర్ పార్టీ ఆఫీసు మీద దాడి చేశారు. అక్కడ మల్లు స్వరాజ్యంగారిని,రాఘవరెడ్డిగారిని, మా ఆఫీసును కూడా ధ్వంసం చేశారు. ఎథిక్స్ అని చెబుతున్నారు, రాజ్యాంగం అని చెబుతున్నారు. అన్ని హక్కులు పోడియం వరకే కాదు. ఇది ప్రజల హక్కుల కోసం కాదా? ఈ పరిస్థితి ఒకసారి గమనిస్తే, ఎంత దయనీయంగా ఉందో. మీడియా గురించి చెబుతారు. సిటీకేబుల్‌వారు కడపకు సంబంధించిన ఎస్‌పిగారు , వారికి సంబందించిన దుర్మార్గాలను ప్రచారం చేస్తుంటే, ఆయన వెళ్లి సీజ్ చేయించినట్లు హిందూ పేపర్‌లో వచ్చింది. ఒకసారి చూడండి. రోజూ జపం చేస్తున్నారు. ఇదెంత కిరాతకం? ఇవేనా ప్రజాస్వామ్య హక్కులు? మీరు సభ పెట్టిస్తామని చెప్పారు. సభకు వచ్చే వారిని, ఎవరిని, ఏ రకంగా ఎక్కడెక్కడ, ఏ రూపంలో ఆపారో మీకు తెలుసు. ఎన్నెన్నో గొప్పలు చెబుతున్నారు. మేము ప్రజలను ఆదుకుంటామని అంటున్నారు. ధరలను తగ్గించండి. ఆ కీర్తి మాకు వద్దు, మీరే తీసుకోండి. ఎనిమిది వందల మండలాలలో కరువు వచ్చి నాశనమైన పరిస్థితి ఉంది.అదే రకంగా వరదలు వచ్చి నిస్సహాయులయ్యారు. నిన్న సనత్‌నగర్, బాలానగర్ వాళ్లు, రెండు వందల చిన్న చిన్న కంపెనీల వాళ్లు వచ్చారు . వారి దగ్గరకు ఎవరూ రాలేదని, సహాయం అందలేదని చెప్పారు. మాకు చేతకాని పరిస్థితిలో ఉన్నాము. వారంతా ఆర్థికంగా క్రుంగి, క్రుశించి పోతున్నారు. ఈ విద్యుత్ బరువు వేస్తే మోయలేరు . అందుకని టోటల్ రోల్‌బ్యాక్ చేసి ఘనత వహించాలని కోరుతున్నాను. ఆ విధంగా ప్రజలకు సేవ చేయాలని అడుగుతున్నాను. అధికారం కోసం అడగటం లేదు. కాంగ్రెసు వారు అక్కడికి రావడానికి ఈ రోజు అవకాశం లేదు. మీ రాజకీయ భవిష్యత్తు కోసం చెబుతున్నాము. దయచేసి తమరి ద్వారా తెలుగుదేశం సోదరులను కోరేది ఒకటే. రాష్ట్రం విధ్వంసం పాలైంది అంటున్నారు. ఒకసారి రాష్ట్ర చరిత్ర చూస్తే, ఎక్కడైనా ఈ యాజిటేషన్సు రాకుండా ఎక్కడైనా ఉందా? అనేకమంది లాఠీల, తూటాల దెబ్బలకు బలయ్యారు. ముఖ్యమంత్రిగారు పి.సి.లను పరామర్శించారని పేపర్‌లో చూశాము. ప్రజల గురించి చెబుతారు, వారిని చూడకూడదా? ఇదేనా ప్రజల గురించి చెప్పేది? వరదలు, కరువు అంటున్నారు. నిన్న పాశవికంగా చంపారు. ప్రపంచ బ్యాంకు కోసం, సామ్రాజ్య వాదులు పరోక్షంగా పెడుతున్న షరతుల కోసం, ఈ ఆంధ్ర దేశాన్ని తాకట్టు పెట్టకండి. మీరు చరిత్ర హీనులు కాకండి. హిట్లర్ తన గొప్పతనం కోసం, ఆ రోజు ప్రపంచం మొత్తం జయించాలని చూశాడు. మాస్కో అయిపోయింది. మొత్తం జేబులోకి వస్తుందని అన్నాడు. ఏమి జరిగింది? అయిదు నిమిషాలలో స్యూసైడ్ చేసుకున్నాడు హిట్లర్. అందుకని మనమంత గొప్ప వాళ్లం కాదు. ఈ ప్రపంచ బ్యాంకు షరతుల కోసం, సామ్రాజ్య వాద షరతుల కోసం ప్రజలను నాశనం చేయకండి.. మమ్మూలను రక్తసిక్తం చేయకండి. ప్రజా దీవెనగా ఓల్డ్ ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్సులో చేస్తున్న సందర్భంగా అనేకమంది మేధావులు, కవులు, గాయకులు రకరకాల వారు వచ్చి, మేము మోయలేమని, మీ వెనుక మేమున్నామని చెప్పారు. మా ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాము. ప్రభుత్వానికి, మాకు మధ్య బిజెపి సోదరులు మధ్యవర్తిత్వం చేశారు. అది చాలా సంతోషం . తోటి శాసనసభ్యులు కొంతమంది రోజూ వచ్చి పరామర్శించారు. మీరు కూడా ఆలోచన చేయాలి. మీకు పట్టింది ప్రపంచబ్యాంకు కాదు, ప్రపంచబ్యాంకు భూతం, సామ్రాజ్య వాద భూతం పట్టింది. ప్రజలు, ప్రజలు అంటున్నారు. మిమ్ములను ప్రజలు క్షమించరు. మీరు హిట్లర్ కంటే, నాజీల కంటే హీనం అవుతున్నారు. నిన్నటిది ఒక శ్యాంపిల్‌గా మాత్రమే చూపించారు. ఆంధ్రదేశాన్ని రక్తసిక్తం చేస్తున్నారు. రాజ్య హింసకు కారణం ముఖ్యమంత్రి బాధ్యత వహించవలసి ఉంటుంది. ముఖ్యమంత్రికి ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెబుతారు. ఎన్నికల ముందు ప్రజలను దేవుళ్లు, మిమ్ములను అందలం ఎక్కిస్తామన్నారు.

దేవుళ్లలాగా చూసింది ఇదా? అందలానికి తీసుకుపోవడం ఇదా? సంవత్సరం తిరగక ముందే లాఠీలు, తూటాలు, గుర్రాలతో నీవు చేస్తున్న పని ఇదేనా? ఇకనైనా ఆలోచించుకోండి. మీరు చరిత్ర పుటలలో కూడా మిగలరు. కొంతమంది ఉగ్రవాదులు వచ్చారని, మిలిటెంట్లు వచ్చారని అంటున్నారు. తుపాకులు, ఆయుధాలు సప్లై చేస్తూ ఉంటే తెలుగుదేశం వారు బయటపడ్డట్టుగా పత్రికలలో వచ్చింది. కావాలంటే చూపిస్తాను. లేదంటే మీరు ఏ శిక్ష వేసినా భరిస్తాను. ఎవరు ఎక్కడ ఎందుకు సహకరిస్తున్నారో మీకు తెలుసు. అయినా సరే ప్రజలను విడనాడకండి.. 180 మంది సోదరులు మీ నియోజక వర్గాలకు వెళ్లి అడగండి. మేము ప్రజా బ్యానర్ పెట్టాము. నారావారి పల్లెలో నూటికి 95 మంది, కుప్పంలో నూటికి 95 మంది రోల్ బ్యాక్ చేయండని, మేము మోయడానికి సిద్ధంగా లేమని అన్నారు. ఈనాడు జరుగుతున్న , ఈ దుర్మార్గమైన, పాశవిక చర్యలను ప్రభుత్వం కావాలని చెప్పి ప్రజలను రెచ్చగొడుతుంది. లాఠీ, తూటాలకు గురైన వారికి ఎక్స్‌గ్రేషియా గురించి పట్టదా? వారి వైద్యం గురించి పట్టదా? ముఖ్యమంత్రిగారు ప్రజల గురించి చూడకుండా, నా పోలీసులు అంటున్నారు. మీ పోలీసుల పైత్యం, వారి గూండాగిరి నిన్న మేము చూశాము. 53 సంవత్సరాల ప్రజాస్వామ్య చరిత్రలో వారు ఇక్కడకు వచ్చారు. రేపు అదే పరిస్థితి వస్తుంది మీకు. కొంతమంది ఇక్కడకు రావడానికి కూడా అర్హత లేకుండా పోయారు. మాట్లాడితే మీరు ఇద్దరే అంటున్నారు. ఇద్దరి కోసమే ఢిల్లీవెళ్లి మద్దతు ఇచ్చి సర్కారు పెట్టారు. కనీసం ఒకసారి ఆలోచన చేయండి. ప్రజలు తీవ్రమైన ఆందోళన లో ఉన్నారు. అందుకని నిన్న చనిపోయిన వారికి ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమంటున్నాము. అదే రకంగా హైకోర్టు సిటింగ్ జడ్జి చేత విచారణ చేయించండి. వాస్తవాలు తెలపండి. నిన్న తేజ ఛానల్ వారు ఎవరు, ఎలా కాల్చారు? ప్రత్యక్షంగా కాల్చారా? ప్రక్కగా కాల్చారా? నేరుగా కాల్చారా? అని చూపించారు. న్యాయకోవిదులు, న్యాయ వాదులు అనేక రకాల వారు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. సిగ్గుతో తలవంచుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం టోటల్ రోల్ బ్యాక్ చేయాలి. అప్పటి వరకు మాప్రాణాలు పోయినా సరే.

మ. 1.30.

ఆంధ్ర మహాసభ నుండి ఇప్పటిదాకా ఈ ఎర్రజెండా రక్తాన్ని చిందిస్తూనే వుంది .ఈ ఆంధ్రదేశాన్ని సామ్రాజ్యవాదతొత్తులకు, ప్రపంచబ్యాంకు అమ్ముడు పోనీయదు . మా ప్రాణాలను లెక్కచేయము . తెలంగాణా సాయిధ పోరాటం ఎలా జరిగింది . అలా ప్రజలను రక్షించడం జరుగుతుంది . ఆ మహాసభ లేకుంటె, మనం బ్రిటిషువారిని పారద్రోలేవారము కాదు . ఒకసారి గమనించండి? వారు ఎలా పోయారో చూడండి? హిట్లర్‌లాగా చేయకూడదని మనవి చేస్తున్నాను

డా . వై ఎస్ . రాజశేఖరరెడ్డి :- మేము మాట్లాడాలన్నా, మీరు మమ్మల్ని మాట్లాడుమన్నా మాకు మైకులు రావు . అక్కడివారు లేవగానే మైకులు వస్తాయి . ఇది ఎక్కడి న్యాయం? ıజ్ఞాుట్ప జ్పుర్ఫి ఝ్ఫుటఫిడౌఘ ఊు మా ప్రాణాలు డస్సి ఉన్నాయి . ఉదయం గం . 8. 3౦ ని. నుంచి గం. 1 . 30 ని. వరకుకూర్చున్నాము . రేపు ఉ.8.30 గంటలకు మళ్లీ తీసుకోవాలని కోరుచున్నాను .

శ్రీ జె .సి. దివాకర్ రెడ్డి:- రేపు మ. గం . 1.30 నిల వరకు పెట్టండి అని బిఎసిలో అన్నారు.

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి :- ఎడ్జరన్ చేయండి అధ్యక్షా, మా ప్రాణాలు బాగా లేవు – చాలా అధ్వాన్నంగా వుంది 5 గంటలు వరుసగా కూర్చున్నాము . బిఎసిలో చాలా క్లియర్‌గా చెప్పారు . మీరు లేరు కాని చాలా క్లియర్‌గా చెప్పారు . 1 .30 గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లోను హౌసు ఎడ్జరన్ కావాలని తీర్మానం చేయడం జరిగింది . Please have mercy on us. మళ్లి రేపు కూర్చుందాము .

( అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి:- మా అభిప్రాయం చెప్పిన తరువాత వారిని చెప్పనీయండి? ...

శ్రీ వై. రామకృష్ణుడు :- ఒక సబ్జెక్టు మీద డిస్కషన్ అవుతోంది . ఆ సందర్భంలో అన్ని పార్టీల వారు అభిప్రాయాలు చెప్పవలసి వుంది . శ్రీ రాజశేఖరరెడ్డిగారు మా ట్లాడారు ఎంతో సేపు . మిగతాపార్టీల వారు కూడా మాట్లాడారు . రూలింగు పార్టీ తరపున ఒకరు మాట్లాడిన తరువాత ఎడ్జరన్ చేయవచ్చు - మాకు అభ్యంతరం లేదు . అన్ని పార్టీల వారు కూడా మాట్లాడారు . మేము మాట్లాడాము - ఎడ్జరన్ చేసుకుని పోదామంటె మంచిది కాదు .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి:- ఈరోజు క్వశ్చన్ అవర్ లేకుండా ఎడ్జరన్ చేసుకున్నాము . రేపు అంటె, క్వశ్చన్ అవర్ వుంటుందా లేదా అని మీరు డిసైడ్ చేయాలి . అందుకని నా సజెషన్ ఏమిటంటె, మ . గం . 1 .30 కి క్లోజ్ చేసి, ఈవినింగు కూర్చుని ......

(అంతరాయం )

ఈరోజు వారు మాట్లాడిన తరువాత జవాబు చెప్పాల్సి వుంటుంది వారు మాట్లడిన తరువాత గవర్నమెంటు సైడ్ నుంచి రిప్లయి ఇస్తారు . రిప్లయి పోస్టుపోన్ చేయకుండా, ఈరోజు సాయంత్రం కూర్చుని పూర్తి చేస్తామని నా అభిప్రాయం . మా పార్టీతరపున చెపుతున్నాను . అవసరం అయితే ఎక్కువ సేపు కూర్చుందాము . రిప్లయి కూడా ఈరోజు పూర్తి చేస్తాము . మిగతా బిజినెస్ ఇప్పటికే పెండింగు వుంది .రేపటి నుండి రెగ్యులర్గా కండక్టు చేసుకోవచ్చు కదా? ఆ రకంగా ఈవినింగు కూర్చోవడానికి అంగీకరిస్తున్నారా?

డా . వై ఎస్.. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా ........

శ్రీ వై . రామకృష్ణుడు:- డిస్కషన్ రేపుకూడా కంటిన్యూ చేయవచ్చు . ముఖ్యమంత్రిగారు ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్ విజిట్ చేయడానికి వెళ్లారు . రిప్లయి రేపు ఇస్తారు - హోంమినిస్టరుగారు వుంటారు . ఈరోజు అన్ని పార్టీల వారు మాట్లాడారు - మాపార్టీ తంపున ఒకరు మాట్లాడిన తరువాత ఎడ్జరన్ చేద్దాము .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి :- నొ...నొ..... తెలుగుదేశం తరఫున మాట్లాడలేదు అనడం సత్యదూరం . ముఖ్యమంత్రిగారు చాలా సేపు మాట్లాడారు . మొత్తం లెక్క చూస్తే, కనీసం గంటసేపు ముఖ్యమంత్రిగారు మాట్లాడారు . ఏవిధమైన ఇబ్బంధి లేదు . స్టేటుమెంటు ఇచ్చారు . మేము చాలా అలసిపోయాము . దయచేసి, మాపై కొంచెం దయ వుంచి, ఇంకోరోజు పెట్టాలని కోరుచున్నాను .

శ్రీ జె సి . దివాకర్రెడ్డి :- బిఎసికి శాంక్టిటి ఏమి లేదా?....

శ్రీ కె . హరీశ్వర్ రెడ్డి(పరిగి):- అధ్యక్షా, ఈనాడు ఎట్టకేలకు నాకు అవకాశం ఇచ్చినందుకు చాలా కృతజ్ఞతలు తెలుపుతున్నాను . వారిని సూటిగా అడుగుచున్నాను . 180 మందిమి వున్నాం . 2- 3 వున్న పార్టీకి మీరు అవకాశం ఇస్తున్నారు . మాకు అవకాశం ఇవ్వడం లేదా . మీరు మాకు న్యాయం చేయాలి .

(అంతరాయం )

తెలుగుదేశం పార్టీకి సంబంధించి 180 సభ్యులున్నారు. రేషియో ప్రకారం – టైమ్ ప్రకారం ఫిక్సు చేసి, వారికి ఇచ్చి, మాకు ఇవ్వాలని కోరుచున్నాను. మేము కుడా శాసనసభ్యులము – మాకు కూడా అవకాశం కల్పించాలి. మేము కూడా ప్రజలచే ఎన్నుకోబడినాము –– ప్రజాస్వామ్య పద్ధతిలో మేము అధికార పార్టీలో ఉన్నందుకు అన్యయం జరుగవద్దు. మీరు మాకు న్యాయం చేయాలి. రాష్ట్రం మొత్తం వరద వల్ల బాధ పడుతున్నది. హైదరాబాదులో ఏవిధంగా వుంది –– ఇతర తెలంగాణా జిల్లాలలో మరియు ఈస్టు, కోస్తా జిల్లాలలో పరిస్థితిని సభ గమునించాలి. దానిని విడిచిపెట్టి, కరెంటు ఛార్జీలు పెంచినిదాని మీద 7 రోజులు చర్చ జరిగింది. 7 రోజులు జరిగిన తరువాత ఈనాడు ముఖ్యమంత్రిగారు దానికి సమాధానం చెప్పారు. ప్రజలతో మూల్యం చెల్లించాలని చెప్పుతున్నారు. మూల్యం అనుభవించడానికి రెడిగా వున్నాం. ప్రభుత్వాన్ని నడిపే బాధ్యత మాకు వుంది. ఈనాడు ప్రజలకు 24 గంటలు ఇచ్చే అవసరం వుంది. పెంచిన దాని మీద మా చేతిలో ఏమీ లేదని ఎన్నోసార్లు చెప్పడం జరిగిందా. ఆంధ్ర రాష్ట్రంలో వర్షాలు బాగా పడుతున్నాయి. హైదరాబాదులో కూడా ఎన్నో ఇబ్బంధులున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని, వ్యవహరించాలి. ఈనాడు కాంగ్రెసు నాయకులు చేసినిది నిన్న చూశారు – ఏవిధమైన హింస క్రియేట్ చేశారో ఒకసారి గమునించాలి.

మ. 1.40

30,40 సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ, 100 సంవత్సరాల చరిత్ర ఉందని, ఉద్యమాలు బాగా అలవాటని అనే కాంగ్రెస్ పార్టీ వారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని మాకు అందరికీ తెలుసు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం తెచ్చింది. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ. నీలం సంజీవరెడ్డి గారి కాంగ్రెస్ పార్టీ ఆ నాడు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేసింది. కానీ కాంగ్రెస్–ఐ కాదు. ఆత్మ ప్రబోధంతో నీలం సంజీవరెడ్డిగారికి వ్యతిరేకంగా ఓటు చేసి, వారిని ఓడించింది ఇందిరా కాంగ్రెస్. అటువంటి వీరు కాంగ్రెస్ నాయకులమని చెబుతున్నారు. ఏదో ఉద్దరించామని అనడం తప్పు. ఇది ఇందిరా కాంగ్రెస్.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి (మడకసిర): అధ్యక్షా, ఒక్క నిమిషం. హరీశ్వర రెడ్డిగారు మా పార్టీ గురించి చెబుతూ గతంలో చేసిన వాటి గురించి చెబుతున్నారు. మాకు అభ్యంతరం లేదు. వారు అంటున్నారు, కాంగ్రెస్–ఐ అని. కానీ ఇది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్. కాంగ్రెస్–ఐ అని వారు అన్నారు. మా పార్టీ పేరు కూడా తెలియని అమాయకత్వంతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ గురించి తెలుసుకోవాలంటే మరొక 100 సంవత్సరాలు చరిత్ర చదివినా వారు అర్థం చేసుకోలేరు.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

శ్రీ పై. రామకృష్ణుడు: రఘువీరా రెడ్డిగారు చెప్పారు. అయితే ఆ రోజున స్వాతంత్ర్యం కోసం జరిగిన మూవ్‌మెంట్ మహాత్మాగాంధీ గారు లీడ్ తీసుకుని, ముందుకు తీసుకు పోయి, స్వాతంత్ర్యం తెచ్చారు. ఆ తరువాత వారన్నారు, కాంగ్రెస్ పార్టీలో అప్పుడే లుకలుకలు, అధికార దాహం మొదలవుతున్నట్లు కనిపిస్తున్నది, నేను ప్రారంభించిన మూవ్‌మెంట్ సక్సెస్

అయింది, దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది, కనుక దానిని డిస్మ్యాంటిల్ చేద్దాము అని చెప్పారు. ఆ రోజున గల కాంగ్రెస్ పోయింది. ఇప్పుడు వచ్చింది క్రొత్త కాంగ్రెస్.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు నా పేరు తీశారు. నాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ః నో, కూర్చోండి. హరీశ్వరరెడ్డిగారిని మాట్లాడనివ్వండి.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి ః వారు మాట్లాడుతుంటే మేము ఓపికగా విన్నాము. మాకు అవకాశం వచ్చినప్పుడు వారు మేము చెప్పేది వినాలి.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

ఛైర్మన్ః నో, ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మంత్రిగారు నా పేరు తీశారు. నాకు అవకాశం ఇవ్వాలి.

ఛైర్మన్ః దయచేసి కూర్చోండి . హరీశ్వరరెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ కె. హరీశ్వర రెడ్డిః అధ్యక్షా, వారిని కూర్చోమనండి. ఇది బాగా లేదు. వారి నాయకుడు బయటకు వెళ్లిపోయారు. ఉదయం 8.30 గంటల నుండి ఇప్పటి వరకూ వారు చెప్పింది రెండు, మూడు గంటలు మేము ఓపికతో విన్నాము. మాకు అవకాశం వచ్చినప్పుడు మేము చెప్పేది కూడా వినాలి. మా వాణి కూడా ప్రజలకు చెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్నామని అన్నారు. నిన్న ఏం జరిగిందో అందరం టీ.విలో చూశాము. వీడియో క్యాసెట్స్‌లో పోలీసు ఎట్లా బిహేవ్ చేశారు, ఏ విధంగా సి.పి.ఐఃఎంః వారు, కాంగ్రెస్ వారు ప్రవర్తించారు అనేది చూశాము. కమ్యూనిస్టుల జెండాలే ఎక్కువగా ఉన్నాయి. కాంగ్రెస్ వారికి తక్కువే ఉన్నాయి. ఒక యుద్ధ వాతావరణం ఉంది. రాళ్లు విసిరారు. తీవ్రవాదులను, గూండాలను తెచ్చి, బషీర్‌బాగ్‌లో పెట్టారు. బషీర్‌బాగ్‌లో రాళ్లు దొరకవు. కానీ లారీల కొద్దీ రాళ్లు వేశారు. హింసా కార్యక్రమాలు చేసిన విషయం మీకు తెలిసిందే. మాకు సంబంధం లేదు, పోలీసులే చేశారు అనడం బాగాలేదు. మీ ద్వారా వారిని కోరుతున్నాను. గాంధీ పేరుతో ఆ నాడు స్వాతంత్ర్యం తెచ్చారు. కానీ ఆ నాడు వారంతా అహింసాయుతంగా తెచ్చారు. ఈ నాడు వీరు హింసాపూరితంగా చేస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎట్లా అప్రతిష్టపాలు చెయ్యాలని చూస్తున్నారు. రాజశేఖరరెడ్డిగారిని అడుగుతున్నాను. వారు చేస్తున్నది వాస్తవమే. అక్కడ ఎం .ఎల్.ఏ క్వార్టర్స్‌లో నిరాహార దీక్షను ఏర్పాటు చేశారు. దాని వల్ల మా కుటుంబాలు ఇబ్బంది పడినాయి. రాకపోకలకు కూడా ఇబ్బంది కలిగింది. రాత్రి పగలు మమ్మల్ని ఇబ్బంది పెట్టారు. ఇక మీదట భవిష్యత్తులో ఈ రకంగా పర్మిషన్స్ ఇవ్వరాదని మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఒక్క నిమిషం అధ్యక్షా. ఎం .ఎల్.ఏ క్వార్టర్స్‌లో మేము నిరాహార దీక్షలు చెయ్యడం వల్ల అక్కడున్న సహచర శాసన సభ్యుల కుటుంబాలకు ఏ రకమైన ఇబ్బంది కలిగినా దానికి మేము క్షంతవ్యులం . క్షమను కోరుతున్నాను. మేము చేసిన నిరాహార దీక్షల వల్ల ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చినా, వారిలో చాలా మంది, తెలుగుదేశం పార్టీకి చెందిన వారు కూడా ' మా ఇళ్లకు రండి, మా బాత్‌రూమ్స్‌ను వాడుకోండి, మాకు ఏ విధంగా ఇబ్బంది లేదు' అని చెప్పారు.

తెలుగుదేశం పార్టీ సభ్యులు, బుచ్చయ్య చౌదరిగారితో సహా చెప్పారు. వారిందరికీ ప్రత్యేకంగా నేను కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అందులో మాకు ఏవిధంగానూ భేషజం లేదు. హరీశ్వర రెడ్డిగారు చెప్పిన దానికి, వారి భార్యాపిల్లలకు, వారి కుటుంబాలకు ఇబ్బంది జరిగినందుకు మళ్లీ మరొకసారి క్షమను కోరుకుంటున్నాను. చేసింది మా కోసం కాదు, 8 కోట్ల ప్రజల కోసం అని అందరూ గుర్తుంచుకోవాలని మాత్రం కోరుతున్నాను.

శ్రీ కె. హరీశ్వర రెడ్డిః నేను మనవి చేస్తున్నాను. మానవతా హృదయంతో పిలిచాము. రాత్రి, పగ లు డప్పులు కొట్టుకుంటూ, పాటలు పాడుకుంటూ అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటూ పోవడానికి కూడా వీలు లేకుండా ఇబ్బంది కలిగించారు. ఇటువంటి కార్యక్రమాలకు భవిష్యత్తులో అనుమతించరాదని కోరుతున్నాను. ఏ పార్టీవారికయినా సరే.

శ్రీమతి కొండా సురేఖ( శ్యాంపేట)ః ఇది ప్రజాస్వామ్యమండీ.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

శ్రీ కె. హరీశ్వర రెడ్డిః రాత్రి పగలు కూడా ఇబ్బంది అయింది.

(అంతరాయం)

ఛైర్మన్ః ప్లీజ్ కూర్చోండి. హరీశ్వర రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ కె. హరీశ్వర రెడ్డిః నిరసన తెలుపడంలో వారికి హక్కు ఉంది. అయితే వారు మాట్లాడినప్పుడు మేము విన్నాము. మేము చెప్పేది కూడా కొంత ఓపికతో వినాలి. వారు చెప్పింది మూడు గంటలు విన్నాము. 'మాది అయిపోయింది, మేము వినక్కరలేదు' అనే విధంగా వారు ఉండడం మంచిది కాదు. వారి కంటే కూడా మేము ప్రజలకు జవాబుదారీ . మా వాణి కూడా ప్రజలకు వినిపించాలి. రాష్ట్రప్రభుత్వం చేసేది, అధికారంలో గల పార్టీ సభ్యులుగా మమ్మల్ని అడుగుతారు.
మ. 1.50

కనుక మీరు మా మాట కుడా వినాలి. కనుక ఐదు నిముషాలు ఓపిక పట్టండి. ఈ సభ 15 రోజుల నుంచి చూస్తున్నాము. ఏ విధంగా ఇంటరెస్ట్‌గా జరుగుతున్నదీ, ఏ విధంగా 7 రోజుల నుంచీ విద్యుత్ మీద నడిచిందీ, మళ్లీ ఈనాడు రాష్ట్రం మొత్తం మీద వరదలతో బాధ పడుతుంటే వారు హింసకు పాల్పడ్డారు. ఎన్నో సార్లు వద్దూ, పోస్ట్‌పోన్ చేసుకోండి అని రిక్వెస్టు చేశాము. రాష్ట్రంలో చాలా జటిలమైన సమస్య ఉంది ఎంతోమంది అనాథలు అయ్యారు. ఈ రాష్ట్రంలో రైతాంగానికి నష్టం జరుగుతున్నది. ఇళ్లు కూలిపోయాయి. ఎంతో ప్రమాద స్థితిలో ఉందని చెప్పినా కూడా ఈ నాడు హింస క్రియేట్ చేశారు. వారు చేశారు అనడం లేదు. అందులో ఏ విధంగా ఎక్స్‌ట్రీమిస్టులు వచ్చి పాల్పడ్డారో చూడండి. వారు చెప్పారని నేను అనడం లేదు. కాని దానిని చెప్పిన తరువాత వారు అర్థం చేసుకుని పోస్ట్‌పోన్ చేసుకుని ఉంటే బాగుండేది. సభా ముఖంగా కూడా ఈ ప్రభుత్వం రిక్వెస్టు చేసింది. 28 వ తేదీన జరిపే కార్యక్రమాన్ని పోస్ట్‌పోన్ చేసుకోమన్నారు. కాని ఈనాడు రాష్ట్రం మొత్తం మీద తీసుకు వచ్చారు. పోలీసుల మీద కానీ ఇతర ఇళ్ల మీద కానీ కార్యకర్తల మీద కానీ దౌర్జన్యం జరిపారు. మా కార్లు కూడా పగుల గొట్టారు. ఎవరు పగుల కొట్టారు అంటే పోలీసు పగుల కొట్టారు అన్నారు. కానీ ఎవరు పగుల కొట్టారో మాకు తెలియదు. మేము క్వార్టర్సులో లేము. కానీ మా కారు అద్దాలు పగిలి పోయాయి. పోలీసు మీద చెబుతున్నారు. పోలీసులు కాంగ్రెస్ వారి మీద, వారు కమ్యూనిస్టుల వారి మీద, కమ్యూనిస్టులు ఎక్స్‌ట్రీమిస్టుల మీద, ఈ విధంగా ఒకరి మీద ఒకరు చెబుతున్నారు. మేము

క్వార్టర్సులో లేము కాబట్టి మాకు తెలియదు. కారు అద్దాలు పగుల గొట్టారు. ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం? ఈ నాడు హింస అంటే మీరు చెబుతున్నారు. మీరు అంటున్నారు – గాంధేయవాదులం అని. నేను ఒప్పుకుంటాను. కాంగ్రెస్ అంటేనే గాంధేయ వాదం అని. నిజమే. కానీ ఈనాడు కాదు. ఈనాడు వీరు చేసే అరాచకాలు ఒకసారి వారే అర్థం చేసుకోవాలి. ఈనాడు రాజశేఖర రెడ్డి గారు చెబుతున్నారు. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నాము అంటున్నారు. నేను వారిని అడుగుతున్నాను. ఏ ముఖ్యమంత్రిని నీవు నిద్రపోనిచ్చావు? ఏ ముఖ్యమంత్రినినీవు సంవత్సరం కాలంపాటు ఉండనిచ్చావు. కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధి కోరావా? నీకు ఎప్పుడూ ముఖ్యమంత్రి కావాలీ అనే తపన తప్ప ఈ రాష్ట్రం యొక్కఅభివృద్ధి కోరావా? మీ పార్టీలో ఉన్నా ఏముఖ్యమంత్రినీ ఉండనివ్వలేదు. అపోజిషన్ పార్టీ కంటే ఎక్కువగా చెప్పులు వేయడం, వయొలెన్స్ క్రియేట్ చేయడం, బస్‌లు కాల్చేయడం కానీ చేయలేదా?

ఈనాడు అధికారం మాకు ఇచ్చారు. మా తప్పులు మీరు ప్రజల ముందు చెప్పండి. మమ్ములను వోటింగ్‌లో ఓడించండి. మొన్న ఎన్నికలలో గెలిచాము అనుకున్నారు. మేము అధికారంలో ఉండి కూడా మేము కామోష్ ఉన్నాము. ప్రజలు మా వెంట ఉన్నారు. మమ్ములను గెలిపిస్తారు అనే ఆలోచనతో ఉన్నాము. మేము ఏ మాత్రం వయొలెన్స్ చేయలేదు. రిజల్ట్స్ వచ్చే లోపల మంత్రి పదవులు పంచుకున్నారు. ముఖ్యమంత్రులు అయిపోయారు. మీకు ప్రజలు వోట్లు వేస్తే మేము కూడా శిరసావహిస్తాము. ప్రజల తీర్పును శిరసావహిస్తాము. ప్రజాస్వామ్యం గురించి ఈ రోజు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఉన్న నాడు మీ ముఖ్యమంత్రుల మీదే ఏ విధంగా మీరు ఏ విధంగా హింస క్రియేట్ చేశారో మననం చేసుకోవాలి.

(అంతరాయం)

ఇంకా 4, 5 సంవత్సరాలు మాకు అధికారం ఉంది. మీకు ఆ ఓపిక లేకపోతే ఎట్లా? మేము చేసిన తప్పులను ప్రజలకు చెప్పండి. ప్రజల దగ్గరకు పొండి. రేపు ఎన్నికలు వస్తే మీరు గెలవండి. మేము శిరసావహిస్తాము. ఈ రోజు ఇంత హింసకు పాల్పడడం ఏమిటి? ఒక అపోజిషన్ పార్టీ లీడర్‌గా ఉండి మాట్లాడే మాటలా ఇవి? ఇది ఏమి అనుకుంటున్నారు? బజారులో కార్యకర్తలో, రౌడీలో మాట్లాడినట్లు పోలీసుల అంతు చూస్తాము అంటున్నారు. సి. ఎమ్. కావలసిన వాడివి. ఈ విధంగా మాట్లాడడం ఏ విధంగా సమంజసం? ''బాబూ కోటి రూపాయలు ఇస్తే ప్రాణం తీసుకుంటావా''? ఇదేమిటి అధ్యక్షా? ఒక ముఖ్యమంత్రిని కోటి రూపాయలు ఇస్తే ప్రాణం ఇస్తావా అని అడగడం ఇది ఎంతవరకు సమంజసం? ఏ విధంగా ప్రజలను ప్రొవోక్ చేస్తున్నారో అని సభా ముఖంగా అడుగుతున్నాను.

ఈనాడు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరశన తెలియజేయాలి కానీ ''అసెంబ్లీకి దూసుకు వెళతాం – అసెంబ్లీని స్థంభింప చేస్తాం'' అనడం ఏమిటి? నిన్న జరిగిన సంఘటనలో పోలీసుల మీదికి ఎవరు వచ్చారు? ఒకసారి వారిని క్యాసెట్ చూడమనండి. అధ్యక్షా, మీరు ఈ అసెంబ్లీ అయిపోయాక శాసన సభ్యులకు మూడు రోజుల పాటు ట్రైనింగ్ ఇవ్వండి. మేము మూడు సార్లు గెలిచి వచ్చినా ఏమీ మాట్లాడడం లేదు. వారు ప్రతిసారీ లేచిపోతున్నారు. కొత్త శాసన సభ్యులు చాలా జోష్‌లో ఉన్నారు. లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడుతున్నప్పుడు అందరూ కూర్చోవాలి. అలాగే లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడినా అధికార పార్టీలో వారు ఎవరూ కూడా మాట్లాడకుండా కూర్చోవాలి. అలా ఈ అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఉండాలి. రోజూ చూస్తున్నాము. ఏ విధంగా మీరు చేస్తున్నారో. ఒక చిన్న సమస్య మీద రోజుల కొద్దీ అసెంబ్లీని నడుపుతున్నారు. మా హక్కులను హరిస్తున్నారు. అధికార పార్టీలో వారు మాట్లాడే దానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. స్పష్టంగా మీరు దాని పైన చర్య తీసుకుని మా హక్కులను కాపాడాలని తమరిని కోరుతున్నాను. ''అసెంబ్లీ వైపుకు దూసుకు వెళతాం – ఛలో అసెంబ్లీ '' – ఛలో అసెంబ్లీ చరిత్రలో ఎప్పుడైనా అసెంబ్లీకి మూవ్‌మెంట్ వచ్చినది ఉందా? ఛలో అసెంబ్లీ అంటే ఎక్కడైనా ఒక చోట మీటింగ్ పెట్టుకుని, డెలిగేషన్ వచ్చి ముఖ్యమంత్రి

గారికో, కన్సరన్డ్ మంత్రి గారికో, స్పీకర్ గారికో ఒక మెమోరాండం ఇచ్చుకోవాలి. గత 50 సంవత్సరాల నుంచీ ఈ సంప్రదాయం ఉంది. ఈనాడు దూసుకు వచ్చి పోలీసులను రాళ్లతో కొట్టి ఏ విధంగా వయొలెన్స్ చేశారో క్యాసెట్ చూస్తే తెలుస్తుంది.

ముఖ్యంగా నిన్న జరిగిన సంఘటన తలవంచుకునే విధంగా ఉంది. శాసన సభ్యులు అందరూ కూడా ఈనాడు ప్రజలకు జవాబు దారీ కాదా? ప్రజాస్వామ్య పద్ధతిలో నిరశన ఇంకో విధానంలో తెలియజేయాలి కానీ ఈ విధంగా కాదు. కానీ ఈ నాడు వారు ఏ విధంగా హింస చేస్తున్నారో అన్న విషయం సభ దృష్టికి తెస్తున్నాను. వీరయ్య గారు మా పార్టీలోకి వచ్చి గెలిస్తే వారి ఇంటి మీద దాడి చేశారు. ఎక్స్ట్రీమిస్టులు రాలేదని సిపిఐ వారు చెబుతున్నారు. నిన్న చనిపోయిన రౌడీ షీటర్లో ఒకరు సి.పి.ఎమ్ (ఎల్) ఉన్నారు. రాత్రి టి. వి లో చూశాము. యుద్ధం చేసినంతగా పోలీసుల మీద దాడులు ఉన్నాయి. లారీలలో రాళ్లు తీసుకు వచ్చి కొడుతున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరశన తెలిపే తీరు ఇదా? ఇదే విధంగా మీరు ట్రైనింగు ఇస్తున్నారా? అధికారం ప్రజల దగ్గర నుంచి తీసుకోండి. దౌర్జన్యంగా తీసుకోవాలంటే అది జరగదు. ప్రజాస్వామ్య పద్ధతిలో మమ్ములను ఎన్నుకున్నారు. మీరు వోటింగ్ అడగండి. మీ నిరశన తెలపండి. మా ఫెయిల్యూర్స్ ప్రజల దగ్గరకు తీసుకు వెళ్లి మీరు గెలవండి. కానీ ఈ విధంగా మేము చెప్పిందే జరగాలీ, కరెంటు తగ్గించాలీ అంటే తగ్గించాలీ అనేది తప్పుడు మాట. ఈ రాష్ట్రం మొత్తం మీద కరెంటు మంచిగా ఉంది. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ నాడు రాష్ట్రంలో ఒక్క ఎకరా భూమి కూడా ఎండి పోకుండా గత 5 సంవత్సరాల నుంచీ కరెంటు ఇవ్వడం జరుగుతున్నది. ఒకసారి ఆలోచన చేయాలి. ఒక విషయం గ్రహించాలి. ఈ రాష్ట్రంలో ఉత్పత్తులు పెరుగుతున్నాయి. కనుక రేటు పెంచవలసిన అవసరం ఉంది. కానీ మేము కూడా చెబుతున్నాము. రేట్లు పెంచినంత మాత్రాన మేమూ సంతోషంగా లేము. మాకు కూడా బాధలు ఉన్నాయి. ప్రభుత్వంలో ఉన్నప్పుడు సరయిన పరిపాలన జరగాలి. సరయిన కరెంటు ఇవ్వాలి. ఆ ఉద్దేశ్యంతోనే కొంచెం రేటు పెరిగింది. దానినికూడా రెగ్యులేషన్ కమిటీకి వచ్చే జనవరికి పంపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిరశన తెలపడంలో అనేక మార్గాలు ఉన్నాయి. ఆ మార్గాలు విడిచి పెట్టి ఈ విధంగా దౌర్జన్యంగా మేము చెప్పిందే జరగాలి అనే మాట వాస్తవం కాదు. ఈనాడు మీరు ఒకసారి ఆలోచన చేయాలి. కరెంటు విషయంలో ఇతర రాష్ట్రాలలో ఎలా ఉందీ చెప్పారు. దాని మీద 7 రోజులు చర్చ జరిగింది. ఈనాడు ప్రధానమైన అంశాల మీద డిబేట్ జరగడం లేదు. రాష్ట్రంలో వరదలు వచ్చాయి. వరదలను ఏ విధంగా తట్టుకుని చేయాలో ఆలోచన చేయాలి. నిరాశ్రయులైన జనాన్ని ఏ విధంగా కాపాడాలో మనం అందరం ఒక్కసారి ఆలోచన చేయాలి. అవన్నీ విడిచి పెట్టి ఈ రోజు హింసకు పాల్పడి కండ బలంతో, గుండాల బలంతో మేము చెప్పిందే జరపాలి, లేకపోతే జరగనివ్వం అని లేకపోతే బస్‌లు అంటిస్తామని, మిమ్ములను నిలదీస్తామని అనడం వాస్తవం కాదు. అపోజిషన్ లీడర్గా మీరు ఇంతకన్నా చక్కగా ప్రతిబింబించే విధంగా ప్రజలకు తెలియ చెప్పండి. ప్రతి సబ్జెక్టు డిబేట్ చేయండి. ఈ రోజు మీ అందరికీ తెలుసు. 20 సంవత్సరాల క్రింద ఆనాడు స్వతంత్రం దొరికిన కాంగ్రెస్ నాయకులు ఇదే సభలో మాట్లాడుతుంటే తెల్లారి మేము పేపర్లలో చదువుకుని సంతోషపడేవారం. అధికార పార్టీలో ఉండి కూడా తప్పు చేస్తే నిలదీసి మాట్లాడేవారు. ఆనాడు కాంగ్రెస్ నాయకులు డిబేట్ చేస్తే మేము పేపర్లలో చదువుకుని సంతోషపడేవాళ్లము. ప్రజల కోసం పోరాడుతున్నారు అనుకునేది. కానీ ఈ నాడు ప్రజల కొరకు కాదు. అధికారం కొరకు పోట్లాడుతున్నారు. ఈ నాడు అధికారంలో నుంచి దించాలని అనుకుంటున్నారు. ఆ విధంగా అధికారంలోకి రావాలని చేస్తున్నారు తప్ప ప్రజల కొరకు మాట్లాడడం లేదు. ఏదైనా దౌర్జన్యంతో సాధించాలి అనుకుంటే అది జరగదు. జరిగే పని కాదు. వారు కూడా కొన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేశారు? కాంగ్రెస్ పరిపాలనలో ఏమి అభివృద్ధి సాధించారు? ఈ నాడు మనం అందరమూ కూడా ఆలోచించాలి. ఈ రాష్ట్రాభి వృద్ధికి పాటు పడాలి ఈ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం వరదలు వస్తున్నాయి. కరువు వస్తున్నది. ఏ విధంగా ఈనాడు ప్రభుత్వం ఆదుకుంటున్నదో ఒకసారి ఆలోచన చేయాలి. ఇవన్ని వదిలి పెట్టి అప్రజాస్వామికంగా అందరూ కూడా వయొలెన్స్ చేసి అంతా కూడా మీరే చూస్తున్నారు. మళ్లీ మీ పోలీసే చేస్తున్నారు అంటున్నారు. మీరు క్యాసెట్స్ చూడండి. పోలీసు ఎంతో నిబ్బరంగా ఉన్నారు. లాస్ట్ వరకు చూశారు. వాళ్ల మీద రాళ్లు వేసి కొడుతుంటే వారికి దెబ్బలు తగిలిన తరువాత వారు అటాక్ చేయడం జరిగింది. వారి నిరశన తెలపడానికి స్పీచ్‌లు ఇవ్వమనండి. మాట్లాడమనండి. ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పమనండి. అవన్నీ వదిలి

పెట్టి మేము అసెంబ్లీ వైపుకు దూసుకు పోతాము, లారీలు అంట పెడతాము, పోలీసులను కొట్టి అసెంబ్లీలోకి పోతాము అంటే ఇది ఎక్కడా జరగదు. ఎన్నడైనా ఉద్యమ కారులు శాసన సభలోకి వచ్చారా? ఆ చరిత్ర అంతా మీరు ఒకసారి తెలుసుకోవాలి.

మ. 2-00

కమ్యూనిస్టు సోదరులు వున్నారు. ప్రజలు వాళ్లను 'ఛీ' అన్నారు. వాళ్ల ఉనికిని కాపాడుకోవడం కోసం వయలెన్స్ చేస్తున్నారు. అది మంచి పద్ధతి కాదు. వాళ్లు కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరశన తెలపాలి. ప్రజలకు చెప్పాలి. మేము ఏమయినా తప్పుడు విధానాలు చేస్తే ప్రజల దగ్గరకు తీసుకువెళ్లండి. కానీ వయలెన్స్ సృష్టించి, తప్పుడు పనులు చేసి ప్రభుత్వం మీదికి తోయడమనేది మంచి పద్ధతి కాదు. రాష్ట్రంలోని చాలా సమస్యలు ఈ సభ ముందు వున్నాయి. ఆ సమస్యలను ప్రతిబింబింప చేయండి. మొన్నటి వరకు రాష్ట్రంలో కరువు పరిస్థితి వుండినది. ఇప్పుడు వరదలు వచ్చాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే వున్నది. వీటన్నిటిని అధిగమించాలి. కాబట్టి వీటన్నిటి గురించి మంచి సూచనలు ఇవ్వండి. పరిపాలన మంచిగా చేయనియ్యండి. మా తప్పులను ప్రజల దగ్గరకు తీసుకువెళ్లి వారి మెప్పు పొందండి కానీ దౌర్జన్యం అనేది మంచిది కాదు. రాజశేఖరరెడ్డిగారు కాంగ్రెస్ లీడరు. ఆయన ఎప్పటికి ముఖ్యమంత్రి కారు. వారు ప్రతిపక్షంలోనే వుంటారు, మేము అధికార పక్షంలో వుంటాము. సబ్జక్ట్ మీద మాట్లాడే హక్కు వున్నది. మాట్లాడండి. ఈ విధంగా వయలెన్స్ సృష్టించడం అనేది మంచి పద్ధతి కాదు. మేము తప్పు చేస్తే చెప్పండి, కాదనము. కానీ దానిని వినియోగించుకుని దౌర్జన్యంగా మేము చెప్పినదే జరగాలి, మేము 'రోల్ బ్యాక్ అంటే రోల్ బ్యాక్ ' కావాలని అంటే ఇది ఎక్కడ జరుగుతుంది? ఆలోచించాలి. వరద పరిస్థితిని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు రాష్ట్రంలో వున్నాయి, ప్రజలను ఆదుకోవాలి కాబట్టి ఈ డిబేట్‌ను ఆపి నిన్న జరిగినది మరల పునరావృతంగాకుండా అన్ని పార్టీల వాళ్ల ఒకసారి ఆత్మవిమర్శ చేసుకుంటే బాగుంటుంది. ప్రతిపక్ష పార్టీలు నిరాహారదీక్ష చేస్తున్నారు. వారు ఎంతవరకు నిరాహారదీక్ష చేశారనేది మా అందరికి తెలుసు. రాజశేఖరరెడ్డిగారుచేసినది వాస్తవమే. మేము ఒప్పుకుంటాము. కమ్యూనిస్ట్ వాళ్లు చేశారు. కానీ మిగతా సోదరులు ఎంత వరకు నిరాహార దీక్ష చేశారో మేము ఎప్పటికప్పుడు చూస్తున్నాము. దానికి నేను ఏమీ అనడం లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మెంబర్లు చెప్పే విధానం చూస్తూ వుంటే ఇందాక రాజశేఖరరెడ్డిగారు ఏదో చెప్పారు. మా వాళ్లు వెళ్లి స్నానాలు , అవి చేశారని మెంబర్లు చెప్పేది చూస్తూ వుంటే బాత్‌రూములలో కూడా కెమరాలు ఏమయినా పెట్టారేమో అనే అనుమానం వస్తున్నది.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు బందు ప్రకటించారు. రాష్ట్రం వరద పరిస్థితులలో వున్నప్పుడు బందు ప్రకటించడం ఎంతవరకు సబబు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులందరు వరద నుంచి ప్రజలను కాపాడడానికి తోడ్పడవలసిన అవసరం వున్నది.ఇప్పటికైనా దీనికి స్వస్తి చెప్పాలని కాంగ్రెసు పార్టీ నాయకులను, సి.పి.ఎం. నాయకులను , శ్రీ అసదుద్దీన్ ఒవైసీగారిని కోరేది ఈ విమర్శలు, ప్రతి విమర్శలు మానుకోండి. బడ్జెట్ మీద చర్చచేయండి. అధ్యక్షా, తమరు అధికారపార్టీ సభ్యుల హక్కులను కాపాడాలని కోరుతున్నాను. 180 మంది వున్న పార్టీ కాబట్టి మాకుకూడా సమానమైన సమయం కేటాయించాలని కోరుతున్నాను. మేము కూడా ప్రజలకు జవాబుదారీ కాబట్టి మా హక్కులను హరించకుండా మాకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని మరీ, మరీ కోరుతున్నాను. జీరో బేస్డ్ బడ్జెట్ మీద మంచి సూచనలు ఇచ్చి రాష్ట్రం యొక్క అభివృద్ధికి అందరూ పాటుపడాలని కోరుతున్నాను. రాజశేఖర్‌రెడ్డిగారిని నేను వ్యక్తిగతంగా అనడం లేదు. ఉన్న సమస్యను చెబుతున్నాను. అన్యదా భావించకండని చెబుతూ, సమయం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

## శ్రీ గుమ్మడి నర్సయ్య అరెస్ట్ మరియు విడుదల గురించి

CHAIRMAN: I have an announcement to make.

I am to announce to the House that Sri Gummadi Narasaiah, M.L.A. was arrested on 28-8-2000 at Basheerbagh 'X' Road under Sections 147 and 148 of IPC in Crime No.426/2000.

Now, I request the concerned Ministers to move their respective Demands.

## 2000 – 2001 సం.నకు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SRI CH.AYYANNA PATRUDU: Sir, I beg to move :

> " That the Government be granted a sum not exceeding Rs.5,75,99,000/- under Demand No.XLV - Science, Technology and Environment."

SRI K.E.PRABHAKAR: Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs.258,34,20,000/- under Demand No.XXXVIII - Minor Irrigation."

SRI K.SUBBARAYUDU: Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs.3113,76,92,000/- under Demand No.XXXIX - Power Development."

SRI M.VENKATESWARA RAO: Sir, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs.2660,94,05,000/- under Demand No.XXXVII - Irrigation."

CHAIRMAN: Demands moved.

Cut Motion Nos.59 to 107 are deemed to have been moved.

CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 8.30 a.m.

(Then the House adjourned at 2.08 p.m. to meet again at 8.30 a.m. on Wednesday, i.e. on 30th August, 2000.)

********